# విశ్వకళ్యాణకారి అయ్యేటందుకు సర్వస్మృతులతో సంపన్నంగా అయ్యిసర్వులకు సహయోగం ఇవ్వండి .... 18-1-91

సదా విశ్వకళ్యాణకారి అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు సమర్థ తండ్రి తన స్మృతిస్వరూప పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. విశ్వంలోని దేశవిదేశ పిల్లలందరు స్మృతిదినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ స్మృతిదినోత్సవం పిల్లలకు తమ బ్రాహ్మణజీవితం అంటే సమర్థజీవితం యొక్క స్మృతిని ఇప్పిస్తుంది ఎందుకంటే బ్రహ్మాబాబా యొక్క జీవితకథతో పాటు పిల్లల యొక్క జీవితకథ కూడా ఉంది. నిరాకార తండ్రి సాకార బ్రహ్మ ద్వారా బ్రాహ్మణులను రచించారు. అప్పుడే బ్రాహ్మణుల ద్వారా అవినాశి యజ్ఞం రచించబడింది. బ్రహ్మాబాబా బ్రాహ్మణులైన మీతో పాటు స్థాపనకు నిమిత్తమయ్యారు, కనుక బ్రహ్మాబాబాతో పాటు ఆది బ్రాహ్మణులకు కూడా జీవితకథ ఉంది. యజ్ఞ స్థాపనలో ఆదిదేవ్ బ్రహ్మ మరియు ఆది బ్రాహ్మణులు ఇద్దరికీ గొప్పతనం ఉంది. అనాది తండ్రి, ఆది బ్రహ్మ ద్వారా ఆది బ్రాహ్మణులను రచించారు. మరియు ఆది బ్రాహ్మణులు అనేక మంది బ్రాహ్మణులను వృద్ధి చేసారు. స్థాపన యొక్క కథను, బ్రహ్మాబాబా యొక్క కథను ఈ స్మృతిరోజున వర్ణన చేస్తున్నారు. స్మృతిదినోత్సవం అంటున్నారు అంటే కేవలం బ్రహ్మాబాబానే జ్ఞాపకం చేసారా లేక బ్రహ్మాబాబా ద్వారా బాబా ఏవైతే స్మృతులు ఇచ్చారో ఆ స్మృతులు అన్నీ కూడా స్మృతిలోకి వచ్చాయా? ఆది నుండి ఇప్పటి వరకు ఏమేమి మరియు ఎన్ని స్మృతులు ఇప్పించారో జ్ఞాపకం ఉన్నాయా? అమృతవేళ నుండి మొదలుకుని రాత్రి వరకు ఉన్న సర్వ స్మృతులను ఎదురుగా తెచ్చుకోండి. ఒక రోజులో పూర్తి అయిపోతాయి. పెద్ద లిస్ట్ కదా! స్మృతి సప్తాహం జరుపుకున్నా కూడా ఇంకా ఎక్కువ విస్తారం ఉంటుంది ఎందుకంటే కేవలం రివైజ్ చేయటమే కాదు, అనుభవం చేసుకుంటున్నారు. అందువలనే స్మృతిస్వరూపం అని అంటారు. స్వరూపం అంటే ప్రతి స్మృతి యొక్క అనుభూతి. మీరు స్మృతిస్వరూపంగా అవుతున్నారు, భక్తులు కేవలం స్మరణ చేస్తున్నారు. ఏమేమి స్మృతులను అనుభవం చేసుకున్నారో వాటి విస్తారం చాలా పెద్దది. తండ్రి యొక్క పరిచయం చాలా పెద్దది కానీ మీరు క్లుప్తంగా 5 విషయాలలో పరిచయం ఇస్తారు కదా! అదేవిధంగా ఆది నుండి అంతిమం వరకు బాబా ఇచ్చిన స్మృతుల యొక్క విస్తారాన్ని కూడా 5 విషయాలలో సారరూపంలోకి తీసుకురండి. ఎన్ని పేర్లు ఉంటాయి! విస్తారంగా ఉంటాయి కదా! ఒకొక్క పేరుని స్మృతిలోకి తీసుకురండి మరియు స్వరూపమై అనుభవం చేసుకోండి, కేవలం రిపీట్ చేయటం కాదు. స్మృతిస్వరూపంగా అయ్యే ఆనందం అతీతమైనది మరియు ప్రియమైనది. బాబా పిల్లలైన మీకు మీరు నా కంటి రత్నాలు అనే స్మృతిని ఇప్పిస్తున్నారు. మీరు బాబా యొక్క కంటివెలుగు, వెలుగు యొక్క విశేషత ఏమిటి? వెలుగు యొక్క కర్తవ్యం ఏమిటి? కంటివెలుగుకి ఎంత శక్తి ఉంటుంది... ఇలాంటి అనుభూతులు చేసుకోండి అంటే స్మృతిస్వరూపంగా అవ్వండి. ఇదేవిధంగా ప్రతి పేరు యొక్క స్మృతిని అనుభవం చేసుకుంటూ ఉండండి. ఉదాహరణగా ఇది ఒకటి చెప్పాను. ఇలా శ్రేష్టస్వరూపం యొక్క స్మృతులు ఎన్ని ఉన్నాయి? బ్రాహ్మణులైన మీకు ఎన్ని రూపాలు ఉన్నాయి, బాబా యొక్క రూపాలే మీ రూపాలు. ఆ అన్ని రూపాల యొక్క స్మృతిని అనుభవం చేసుకోండి. నామము, రూపము, గుణాలు - ఆది, అనాది మరియు ఇప్పటి బ్రాహ్మణజీవితం యొక్క సర్వగుణ స్మృతిస్వరూపులుగా అవ్వండి. ఇలాగే కర్తవ్యం.

Created by Universal Document Converter

ఎంత శ్రేష్ఠకర్తవ్యానికి నిమిత్తమయ్యారు! ఆ కర్తవ్యాల యొక్క స్మృతిని ప్రత్యక్షం చేయండి. ఐదవవిషయం – బాప్‌దాదా మీ అనాది – ఆది దేశం యొక్క స్మృతి ఇప్పించారు. దేశం యొక్క స్మృతి ద్వారా ఇంటికి తిరిగి వెళ్ళే సమర్ధత వచ్చింది. మీ రాజ్యంలో రాజ్యాధికారి అయ్యే ధైర్యం వచ్చింది మరియు వర్తమాన సంగమయుగీ బ్రాహ్మణ ప్రపంచంలో సంతోషంతో జీవించే కళ స్మృతిలోకి వచ్చింది. జీవించేకళ మంచిగా వచ్చింది కదా? ప్రపంచం చనిపోయే కళలో వేగంగా వెళ్తుంది మరియు బ్రాహ్మణులైన మీరు సుఖమయంగా సంతోషాలతో జీవించేకళలో ఎగురుతున్నారు. ఎంత తేడా!

స్మృతిదినోత్సవం అంటే సర్వ స్మృతుల యొక్క ఆత్మికనషాను అనుభవం చేసుకోవటం. ఈ స్మృతిదినోత్సవం రోజు ప్రపంచంవారి వలె మా బ్రహ్మాబాబా ఇలా ఉండేవారు, ఆయన ఇలా చెప్పేవారు, ఇది చేశారు.... అని అనటంలేదు. కదా! ప్రపంచంలోని వారు అయితే వారు ఇలా ఉండేవారు, చేసేవారు అని అనుకుంటూ దు:ఖం యొక్క అలను వ్యాపింపచేస్తూ ఉంటారు కానీ బ్రాహ్మణులైన మీ విశేషత ఏమిటంటే బ్రహ్మాబాబా ఇప్పుడు కూడా మా వెంట ఉన్నారు అంటారు. తోడుని అనుభవం చేసుకుంటారు, మీలో ఈ విశేషత ఉంది. బ్రహ్మాబాబా చనిపోయారు అని మీరు అనరు. వెంటే ఉంటాను, వెంటే వెళ్తాను అని ప్రతిజ్ఞ చేశారు. మరి ఆది ఆత్మయే ప్రతిజ్ఞ నిలుపుకోకపోతే ఇంకెవరు నిలుపుకుంటారు? కేవలం రూపం మరియు సేవ యొక్క విధి మారింది అంతే. మీ అందరి లక్ష్యం – 'ఫరిస్తా నుండి దేవత' కనుక ఫరిస్తారూపానికి ఉదాహరణగా బ్రహ్మాబాబా అయ్యారు. ఇప్పుడు కూడా బ్రహ్మాబాబా ద్వారా పిల్లలందరి పాలన జరుగుతుంది. అందువలనే బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులు అని పిలుచుకుంటున్నారు. అర్ధమైందా! స్మృతిదినోత్సవం యొక్క గొప్పతనం ఏమిటో అర్ధమైందా! ఈ స్మృతులలో సదా లవలీనమై ఉండండి. దీనినే బాబా సమానంగా అయ్యే అనుభూతి అంటారు. మీరు బాబా సమానంగా అనుభవం చేసుకున్నారు. సమానం అనే ఈ మాటనే భక్తులు కలిసిపోవటంగా చెప్పారు. ఆత్మ, పరమాత్మలో కలిసిపోదు కానీ బాబా సమానంగా అవుతుంది. పిల్లలందరు తమ, తమ పేర్లతో స్మృతిదినోత్సవం యొక్క స్మృతిని పంపించారు. కొందరు సందేశీ అయ్యి ప్రియస్మృతులు తీసుకువచ్చారు ప్రతి ఒక్కరు నా స్మృతి విశేషంగా అందించండి అని అంటున్నారు. ఒకొక్కరికి వేర్వేరుగా స్మృతి పత్రాలు వ్రాయడానికి బదులు మనస్సుతో ఉత్తరం వ్రాస్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సు యొక్క ప్రేమ బాప్‌దాదా యొక్క నయనాలలో, మనస్సులో ఇమిడి ఉంది మరియు ఇప్పుడింకా విశేషంగా నిండి ఉంది. విశేషంగా జ్ఞాపకం చేసేవారిని బాప్‌దాదా ఇప్పుడు కూడా ప్రత్యక్షంగా తీసుకువచ్చి విశేష ప్రియస్మృతులు ఇస్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సు యొక్క ఉల్లాసం, మనస్సు యొక్క ఆత్మికసంభాషణ, మనస్సు యొక్క పరిస్థితి మనోభిరాముడైన బాబా దగ్గరికి చేరుకుంది. బాప్‌దాదా పిల్లలందరికీ ఇదే స్మృతి ఇప్పిస్తున్నారు – సదా హృదయానికి తోడుగా, సేవలో తోడుగా మరియు స్థితిలో సదా సాక్షిగా ఉండాలి. సదా మాయాజీత్ యొక్క జెండా ఎగరవేస్తూ ఉండాలి. పిల్లలందరికీ క్రొత్తదేమీ కాదు అనే పాఠం ప్రతి పరిస్థితిలో సదా స్మృతి ఉండాలి. బ్రాహ్మణజీవితం అంటే ప్రశార్ధకం మరియు ఆశ్చర్యార్ధకం ఉండకూడదు. ఎన్నిసార్లు ఈ సమాచారం విని ఉంటారో కదా! క్రొత్త సమాచారమా? కాదు. బ్రాహ్మణజీవితం అంటే ప్రతి సమాచారం వింటూ కల్పపూర్వపు స్మృతిలో సమర్ధంగా ఉండాలి. ఏది జరగాలో అది జరుగుతుంది, అందువలన ఏమయిందో అనే ప్రశ్న

Created by Universal Document Converter

రాకూడదు. త్రికాలదర్శులు, డ్రామా యొక్క ఆది, మధ్య, అంత్యాలు తెలిసినవారు మరయితే వర్తమానం గురించి తెలియదా? భయపడటంలేదు కదా! బ్రాహ్మణజీవితంలో ప్రతి అడుగులో కళ్యాణం ఉంటుంది, భయపడక్కర్లేదు. మీ అందరి కర్తవ్యం ఏమిటంటే – మీ శాంతి శక్తి ద్వారా అశాంతి ఆత్మలకు శాంతి కిరణాలు ఇవ్వాలి. మీ సోదరి, సోదరులే కనుక ఈశ్వరీయ పరివారం యొక్క సంబంధంతో సహయోగిగా అవ్వండి. యుద్ధం ఎంత తీవ్రంగా ఉందో అంతగా మీ యోగీఆత్మల యోగం వారికి శాంతి యొక్క సహయోగాన్ని ఇస్తుంది. అందువలనే విశేష సమయం తీసి శాంతి యొక్క సహయోగం ఇవ్వండి – ఇదే బ్రాహ్మణాత్మలైన మీ కర్తవ్యం. మంచిది.

సర్వ స్మృతిస్వరూప శ్రేష్టాత్మలకు, బాబా సమానంగా అయ్యే లక్ష్యం మరియు లక్షణాలను ధారణ చేసే ఆత్మలకు, సదా స్వయాన్ని బాబాతో అనుభవం చేసుకునే సమీపాత్మలకు, సదా క్రొత్తదేమీ కాదు అనే పాఠాన్ని స్వరూపంలోకి తీసుకువచ్చేవారికి, సదా విశ్వకళ్యాణకారి అయ్యి విశ్వాత్మలకు సహయోగం ఇచ్చేవారికి, సదా విజయీరత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విశ్వ పరివర్తనలో తీవ్రత తీసుకువచ్చే సాధనం – ఏకాగ్రతాశక్తి మరియు ఏకీరసస్థితి ....13-2-91

కళ్యాణకారి శివబాబా తన కళ్యాణకారి పిల్లలతో మాట్లాడుతున్నారు –

ఈరోజు దూరదేశి తండ్రి తన యొక్క దూరదేశి మరియు దేశవాసీ పిల్లలకు మిలనం యొక్క శుభాకాంక్షలు చెప్పేటందుకు వచ్చారు. మీరందరు కూడా దూరదేశం నుండి వచ్చారు, బాబా కూడా దూరదేశం నుండి వచ్చారు. పిల్లలు తండ్రికి శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారు మరియు తండ్రి పిల్లలకు కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. జరుపుకోవటం అంటే సమానంగా తయారు చేయటం. ప్రపంచం వారు కేవలం జరుపుకుంటారు కానీ బాబా జరుపుకోవటం అంటే తయారుచేయటం. పిల్లలందరు సాకరరూపంలో ఎదురుగా ఉన్నా, ఆకారరూపంలో ఎదురుగా ఉన్నా కానీ పిల్లలందరు విశ్వం యొక్క మూలమూలల్లో బాబా యొక్క వజ్రతుల్య జయంతి జరుపుకుంటున్నారు. ఆకారిరూపంలో ఎదురుగా ఉన్న పిల్లలకు కూడా బాప్‌దాదా వజ్రతుల్యజయంతి యొక్క వజ్రతుల్య కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ మహాన్ అవతరిత జయంతి పిల్లలైన మీరందరు జరుపుకుంటూ స్వయం కూడా వజ్రసమానంగా అయిపోయారు; దీనినే జరుపుకోవటం అంటే తయారుచేయడం అని అంటారు. ప్రతి ఒక బిడ్డ యొక్క మస్తకంలో కోటానుకోట్ల భాగ్యవంతులుగా అయ్యే సితార మెరుస్తూ ఉంది. కనుక జరుపుకుంటూ, జరుపుకుంటూ సదాకాలికంగా భాగ్యవంతులుగా అయిపోయారు. ఇటువంటి అలౌకిక జయంతి మొత్తం కల్పంలో ఎవరు జరుపుకోరు. మహాన్ ఆత్మల జయంతి జరుపుకుంటారు కానీ ఆ మహాన్ ఆత్మలు జరుపుకునే వారిని మహాన్‌గా తయారుచేయరు. ఈ సంగమయుగంలోనే పిల్లలు పరమాత్మ జయంతి

Created by Universal Document Converter

జరుపుకుంటూ మహాన్‌గా అవుతున్నారు. శ్రేష్టాతిశ్రేష్ట ఆత్మలుగా అవుతున్నారు. జన్మజన్మాంతరాలు వజ్రాలు, రత్నాలతో ఆడుకునే వజ్రసమాన జీవితాన్ని తయారుచేసుకుంటున్నారు. ఈరోజు కేవలం బాబా యొక్క స్మృతిచిహ్నా రోజే కాదు, బాబాతో పాటు పిల్లల యొక్క పుట్టినరోజు కూడా! ఎందుకంటే బాబా ఎప్పుడైతే అవతరిస్తారో బాబాతో పాటు బ్రహ్మాదాదా కూడా పరివర్తన అయిన ఆత్మగా అవతరిస్తారు. బాబా మరియు దాదా ఇద్దరు వెనువెంట అవతరిస్తారు. బ్రాహ్మణులు లేకుండా బాప్‌దాదా స్థాపనాయజ్ఞాన్ని రచించలేరు. అందువలన బాప్‌దాదా మరియు బ్రాహ్మణపిల్లలు వెనువెంట అవతరిస్తారు. మరయితే ఇది ఎవరి జన్మదినం అంటారు?! బాబాదా లేక మీదా! మీది కూడా కదా! కనుక మీరు బాబాకి శుభాకాంక్షలు ఇస్తారు, బాబా మీకు శుభాకాంక్షలు ఇస్తారు.

శివజయంతి అంటే పరమాత్మ జయంతిని మహాశివరాత్రి అని ఎందుకు అంటారు? కేవలం శివరాత్రి అనరు, మహాశివరాత్రి అంటారు ఎందుకంటే ఈ అవతరిత రోజున శివబాబా, బ్రహ్మాదాదా మరియు బ్రాహ్మణులు ఏ మహాన్ సంకల్పం యొక్క వ్రతం తీసుకున్నారంటే పవిత్రత యొక్క వ్రతంతో విశ్వాన్ని మహాన్‌గా, శ్రేష్టంగా చేస్తాము అని. విశేషంగా ఆదిదేవ్ బ్రహ్మా తన యొక్క ఆది నిమిత్త బ్రాహ్మణ పిలల్లతో పాటు ఈ మహాన్ వ్రతాన్ని తీసుకోవడానికి నిమిత్తమయ్యారు. మహాన్‌గా తయారుచేసే వ్రతం తీసుకున్న దివ్యమైన రోజు; అందువలనే మహాశివరాత్రి అని అంటారు. బ్రాహ్మణ పిల్లలైన మీరు ఈ మహాన్ వ్రతం తీసుకున్నారు దీనికి స్మృతిచిహ్నాంగానే భక్తులు ఈరోజు వ్రతం పెట్టుకుంటారు. ఈ మహాన్ జయంతి ప్రతిజ్ఞ తీసుకునే జయంతి. ఒకవైపు ప్రత్యక్షం అయ్యే జయంతి, రెండవవైపు ప్రతిజ్ఞ తీసుకునే జయంతి. ఆది సమయంలో మీరందరు ఎవరైతే నిమిత్తం అయ్యారో, ఆదిదేవ్‌తో పాటు ఆదిరత్నాలు ఎవరైతే ప్రతిజ్ఞ చేసారో వారి ప్రతిజ్ఞకు ప్రత్యక్షఫలంగా మీరందరు ప్రత్యక్షం అయ్యారు. ఎక్కడెక్కడికో మూలమూలలకి వెళ్ళిపోయారు! ఎన్ని మూలలకి వెళ్ళిపోయారో కానీ బాబా మట్టిలో దాగి ఉన్న తన వజ్రసమాన పిల్లలను వెతికాశారు! ఇప్పుడైతే మీరు విశ్వం యొక్క మూలమూలల్లో పవిత్ర మరియు ఉన్నతమైన వజ్రంగా మెరుస్తున్నారు. ఇది పరమాత్మ జయంతి మరియు వ్రతానికి ఫలం. మీరందరు ఇప్పుడు కూడా నలువైపుల శివబాబా యొక్క జెండా ముందు ప్రతిజ్ఞ చేస్తారు కదా! ఈ ఆది నియమం యొక్క విధి ఇప్పటి వరకు మీరు కూడా చేస్తూ ఉన్నారు. ఇది పరమాత్మ జయంతి, దీనిని శివరాత్రి అని కూడా అంటారు. రాత్రి అంటే అంధకారం. అంధకారంలో ఏ వ్యక్తి మరియు వస్తువు ఎలా ఉన్నది అలా కనిపించదు, ఉన్నా కూడా కనిపించదు. అదేవిధంగా మీరు కూడా మీరెవరో, ఎలాంటివారో మిమ్మల్ని మీరు చూసుకోలేదు, బాబాని చూడలేదు మరియు తెలుసుకోలేకపోయారు. ఆత్మ ఉన్నప్పటికీ నేను ఆత్మను అనే జ్ఞానము లేదు, అనుభవం యొక్క నేత్రం ద్వారా చూడలేకపోయారు. నేత్రాలు ఉన్నప్పటికీ అంధకారంలో ఉన్నారు. నేత్రం యదార్ధంగా పనిచేసేది కాదు. స్పష్టంగా కనిపించేది కాదు. అంటే మీరు అంధకారంలోనే ఉన్నారు కదా, మిమ్మల్ని మీరే చూసుకోలేదు! అందువలన బాబా మొదట ఈ అంధకారాన్ని తొలగిస్తారు. కనుక శివరాత్రి అంటే అంధకారాన్ని తొలగించి యదార్ధ ప్రకాశాన్ని ప్రజ్వలితం అవ్వటం, అందువలనే శివరాత్రి అంటారు. భక్తిమార్గం యొక్క విధులన్నీ కూడా మీ యదార్ధ విధులకు స్మృతిచిహ్నాలు. ఒకవైపు భక్తుల విధి మరియు రెండవవైపు పిల్లల సంపూర్ణవిధి, రెండింటిని చూసి బాబా సంతోషిస్తున్నారు. మా భక్తులు అనుసరించడంలో ఎంత తెలివైనవారో అని మీరు కూడా సంతోషిస్తున్నారు కదా!

Created by Universal Document Converter

చివరి జన్మ వరకు కడా తమ భక్తి యొక్క విధులు నిలుపుకుంటూ వస్తున్నారు. ఇదంతా మీరు మరియు బాబా యొక్క బిందురూపం యొక్క అద్భుతం. శివబాబాతో పాటు వెనువెంట సాలిగ్రామాలు కూడా పూజింపబడతాయి. మీరందరు బిందు స్వరూపం యొక్క గొప్పతనం తెలుసుకుంటున్నారు, అందువలనే ఈరోజు వరకు భక్తులలో శివునికి అంటే బిందువుకి గొప్పతనం ఇస్తారు. వారికి కేవలం బిందురూపం తెలుసు కానీ యదార్ధంగా తెలియదు, వారి ప్రకారం వారికి తెలుసు కానీ మీరు కేవలం బాబాని బిందురూపంగా తెలుసుకోవడమే కాదు బిందువుతో పాటు సర్వఖజనాల సింధువుగా కూడా బాబాని తెలుసుకుంటున్నారు. రెండు రూపాలను తెలుసుకున్నారు కదా? సింధుస్వరూపాన్ని తెలుసుకుని మీరు మాస్టర్ సింధువు అయిపోయారు. మీలో ఎన్ని ఖజానాలు నిండి ఉన్నాయో లెక్కపెట్టగలరా! లెక్కలేనన్నీ, తరగని మరియు అవినాశి ఖజానాలు లభించాయి. అందరు మాస్టర్ సింధువుగా అయ్యారు కదా లేక ఇప్పుడు అవ్వాలా?

తపస్య సంవత్సరంలో ఏం చేస్తారు? తపస్సు అంటే ఏ సంకల్పం చేసినా దానిని ధృడంగా చేయాలి. తపస్సు అంటే ఏకాగ్రత మరియు ధృఢత. యోగి జీవితంలో అయితే ఇప్పుడు కూడా ఉన్నారు. మీరందరు యోగీజీవితం కలిగినవారే కదా? 8 గంటలు, 6గంటలు లేదా కొన్ని గంటలు యోగం జోడించేవారా? యోగి జీవితం అయినప్పుడు విశేషంగా తపస్య సంవత్సరం అని ఎందుకు పెట్టారు? బాప్‌దాదా పిల్లలందరిరనీ యోగీజీవితం కలిగిన యోగీఆత్మలుగా చూస్తున్నారు మరియు ఇప్పుడు ఉన్నది కూడా యోగీజీవితంలోనే, వేరే జీవితం అయితే సమాప్తి అయిపోయింది. భ్రమించే భోగి జీవితంతో అలసిపోయి నిరాశ అయిపోయి ఆలోచించి, అర్ధం చేసుకుని యోగి అయ్యారు. అలోచించి, అర్ధం చేసుకుని అయ్యారా లేక ఎవరైనా చెప్పటం ద్వారా అయ్యారా? అనుభవం చేసుకుని అయ్యారా లేక కేవలం అనుభవం విని అయ్యారా? అనుభవం చేసుకుని యోగి అయ్యారా లేక వినటం ద్వారా, చూడటం ద్వారా మంచిగా అనిపించి యోగి అయ్యారా? కేవలం విని వ్యాపారం చేసారా లేక చూసి వ్యాపారం చేసారా? ఎక్కడ ఎవరి ద్వారా మోసపోలేదు కదా? బాగా చూసుకున్నారా? కావాలంటే ఇప్పుడు కూడా చూసుకోండి. ఎవరూ గారడీ చేయలేదు కదా? మూడు నేత్రాలు తెరుచుకుని వ్యాపారం చేసారా? ఎందుకంటే బుద్ధి కూడా ఒక నేత్రం. స్థూలమైన రెండు కళ్ళు మరియు బుద్ధి అనే కన్ను మొత్తం మూడూ తెరుచుకుని వ్యాపారం చేసారా? అందరు పక్కాయేనా?

పిల్లలందరు మధురాతిమధుర ఆత్మికసంభాషణ చేస్తున్నారు. అంటున్నారు – బాబా అయితే మావాడే, ఇంకెక్కడికీ వెళ్ళేదే లేదు మరియు జ్ఞాని, యోగి జీవితం కూడా మంచిగా అనిపిస్తుంది కానీ కొద్దికొద్దిగా ఏదొక విషయంలో సహించవలసి వస్తుంది. ఆ సమయంలో ఇలా ఎంత వరకు జరుగుతుంది? ఎలా జరుగుతుంది?... ఇలా మనస్సు, బుద్ధి అలజడిలోకి వచ్చేస్తున్నాయి. స్వయంతో, సేవతో, సహయోగులతో మధ్యమధ్యలో ఏవైతే అలజడి వస్తుందో ఆ అలజడి నిరంతరంలో అంతరం (తేడా) తీసుకువస్తుంది. సహనశక్తి యొక్క శాతం కొద్దిగా తగ్గిపోతుంది. పక్కాయే కానీ పక్కాగా ఉన్నవారిని కూడా అప్పుడప్పుడు ఈ విషయాలు చలింపచేస్తున్నాయి. తపస్యా సంవత్సరం అంటే సర్వగుణాలలో, సర్వ శక్తులలో, సర్వ సంబంధాలలో, సర్వ స్వభావసంస్కారాలలో 100 శాతం పాస్ అవ్వాలి. ఇప్పుడు పాస్ అయ్యారు కానీ పూర్తిగా పాస్ అవ్వలేదు.1.పాస్ అవ్వటం 2.పూర్తిగా పాస్ అవ్వటం మరియు 3.పాస్‌విత్‌ఆనర్

Created by Universal Document Converter

అంటే గౌరవయుక్తంగా పాస్ అవ్వటం. తపస్యా సంవత్సరంలో పాస్‌విత్ఆనర్‌గా కొద్దిమందే అయినా కానీ అందరు పూర్తి పాస్ అవ్వవచ్చు. పూర్తిగా పాస్ అయ్యేటందుకు అన్నింటికంటే సహజసాధనం – ఈ తపస్యా సంవత్సరంలో కూడా పరీక్షలు వస్తాయి, రాకుండా ఉండవు కానీ ఏ పరీక్ష వచ్చినా దానిని పరీక్షగా భావించి దాటండి. విషయాన్ని విషయంగా భావించకండి, పరీక్షగా భావించండి. ఇది ఎందుకు వచ్చింది, ఎలా వచ్చింది, ఎవరు చేసారు?... ఇలా పరీక్షలో ప్రశ్న యొక్క విస్తారంలోకి వెళ్ళకండి, పాస్ అయ్యే విధానం ఆలోచించి పరీక్షను దాటాలి. ఇలా జరిగింది ఏమిటి? ఇలా కూడా జరుగుతుందా...అని ఆలోచించకండి. మీ బలహీనతల విషయంలో కూడా ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది అని అనుకోకండి. మీ బలహీనత గురించి అయితే ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది అని అంటారు కానీ ఇతరుల విషయం అయితే మాత్రం వీరు ఇలా ఎందుకు చేశారు, ఏమి చేశారు అని ఆలోచిస్తున్నారు. కనుక ఈ విషయాలన్నింటినీ పేపర్‌గా భావించి పూర్తిగా పాస్ అవ్వాలనే లక్ష్యం పెట్టుకుని వాటిని దాటాలి. పాస్ అవ్వాలి మరియు పరిస్థితులను పాస్ చేయాలి (దాటాలి) మరియు బాబాకి దగ్గరగా (పాస్) ఉండాలి అప్పుడు పూర్తిగా పాస్ కాగలరు. అర్థమైందా!

ఇప్పుడు ఎక్కువమంది యొక్క ఫలితంలో కొన్ని విషయాలలో చాలా మంచిగా పాస్ అయిపోయారు. కానీ తమ యొక్క పాత స్వభావ సంస్కారాలు అప్పుడప్పుడు క్రొత్త జీవితంలో ప్రత్యక్షం అవుతున్నాయి. స్వయం యొక్క మరియు ఇతరుల స్వభావ, సంస్కారాల ఘర్షణ జరుగుతుంది. మీ బలహీన సంస్కారాలు ఇతరుల సంస్కారాలతో గొడవ పడుతున్నాయి. ఈ బలహీనత విశేషలక్ష్యాన్ని చేరుకోవటంలో విఘ్నం వేస్తుంది. పూర్తి పాస్ అవ్వడానికి బదులు పాస్ మార్కులు ఇప్పిస్తుంది. కనుక మీ స్వభావ, సంస్కారాలను సంకల్పం మరియు కర్మలోకి తీసుకురాకండి మరియు ఇతరుల స్వభావసంస్కారాల గొడవలోకి రాకండి. రెండింటిలో సహనశక్తి మరియు ఇముడ్చుకునేశక్తి కావాలి. ఈ విషయాలు పూర్తిపాస్ కానివ్వటం లేదు మరియు ఈ కారణంగానే అక్కడక్కడ సోమరితనం మరియు నిర్లక్ష్యంలోకి వచ్చేస్తున్నారు. తపస్యా సంవత్సరంలో మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేయాలి అంటే పూర్తిగా పాస్ అవ్వాల్సిందే అనే ఒకే సంకల్పంలో ఉండాలి. ఒకవేళ మనస్సు, బుద్ధి కొంచెం అయినా చలిస్తే ధృఢతతో వాటిని మరలా ఏకాగ్రం చేసుకోండి. చేయవలసిందే మరియు అవ్వవలసిందే. ఈ బలహీనతలు అన్నింటినీ తపస్సు లేదా యోగాగ్నిలో భస్మం చేయండి. యోగాగ్ని ప్రజ్వలితం అయ్యిందా? సంలగ్నత యొక్క అగ్నిలో అయితే ఇప్పుడు కూడా ఉంటున్నారు కానీ అప్పుడప్పుడు అగ్నిలో కొంచెం శాతం తగ్గిపోతుంది. ఆరిపోవటంలేదు కానీ తక్కువ అయిపోతుంది. తీవ్రమైన అగ్నిలో ఏదైనా వస్తువు వేస్తే అది పరివర్తన అయిపోతుంది లేదా భస్మం అయిపోతుంది. కనుక పరివర్తన మరియు భస్మం చేయడానికి తీవ్రమైన అగ్ని కావాలి. యోగాగ్ని మరియు సంలగ్నతాఅగ్ని వెలిగి ఉంది కానీ సదా తీవ్రంగా ఉండాలి. ఒకసారి తీవ్రంగా, ఒకసారి తక్కువగా ఉండకూడదు. స్థూలమైన అగ్ని ద్వారా కూడా ఏదైనా వస్తువును తయారు చేయాలనుకుంటే సమయానికి ఎంత అగ్ని ఉండాలో అంత అగ్ని ఉండాలి; అప్పుడే ఆ వస్తువు సమయానికి మంచిగా తయారవుతుంది, ఒకవేళ మధ్యలో మంట ఆరిపోతే సమయానికి వస్తువు తయారవుతుందా? తయారవుతుంది కానీ సమయానికి తయారవ్వదు. అలాగే మీ యోగాగ్ని కూడా మధ్యమధ్యలో బలహీనం అయిపోతే మీరు కూడా సంపన్నంగా అవుతారు కానీ చివరిలో

Created by Universal Document Converter

అవుతారు. చివరిలో సంపన్నంగా అయ్యేవారు వేగంగా వెళ్ళి మొదటి రాజ్యభాగ్యం యొక్క అధికారాన్ని పొందలేరు. మీ అందరి లక్ష్యం మొదటి జన్మ యొక్క రాజ్యభాగ్యం పొందాలనా లేక రెండవ లేదా మూడవ జన్మలోకి వస్తారా! మొదటి జన్మలో రావాలి కదా?

తపస్యా సంవత్సరం అంటే తీవ్రపురుషార్థం చేసి మొదటి జన్మలో మొదటి నెంబర్ ఆత్మలతో రాజ్యంలోకి రావాలి. ఇంటికి కూడా కలిసే వెళ్ళాలి మరియు రాజ్యంలోకి కూడా బ్రహ్మాబాబా వెంటే రావాలి. తపస్యాసంవత్సరం ఎందుకు పెట్టారో అర్థమైందా? ఏకాగ్రతాశక్తిని పెంచుకోండి. ఇప్పుడు అనుకోనప్పటికీ వ్యర్థంగా వెళ్ళిపోతుంది. కొన్నికొన్ని సమయాలలో శుద్ధ, శ్రేష్ఠసంకల్పాల కంటే వ్యర్థం వైపు బరువు ఎక్కువ అయిపోతుంది. తపస్సు అంటే వ్యర్థసంకల్పాల సమాప్తి. ఎందుకంటే ఈ సమాప్తియే సంపూర్ణతను తీసుకువస్తుంది. సమాప్తి కాకుండా సంపూర్ణత రాదు. అయితే ఈరోజు నుండి తపస్యా సంవత్సరం ప్రారంభిస్తున్నారు. ఉత్సాహ, ఉల్లాసాల కొరకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. నాలుగు సబ్జెక్టులలో పూర్తి పాస్ అయ్యే మార్కులు పొందాలి. నాకు మూడు సబ్జక్టులు మంచిగా ఉన్నాయి, కేవలం ఒక దానిలోనే తక్కువ అనుకోకండి. అప్పుడు పూర్తి పాస్ అవుతారా? అవ్వరు. అయినా కానీ  పాస్ అయ్యేవారి జాబితాలోకి అయితే వస్తారు. పూర్తిగా పాస్ అవ్వటం అంటే నాలుగు సబ్జక్టులలో పూర్తిగా మార్కులు తీసుకోవాలి. సదా ప్రతి ఆత్మ కళ్యాణభావన ఉండాలి. వారు మీ స్థితిని కదిలించడానికి ప్రయత్నించినా కానీ అకళ్యాణం చేసేవారిపై కూడా కళ్యాణభావన, కళ్యాణదృష్టి, కళ్యాణవృత్తి మరియు కళ్యాణమయి కృతి ఉండాలి; అటువంటి వారినే కళ్యాణకారి ఆత్మ అంటారు. శివ అనగా కళ్యాణకారి అని అర్థం కదా! కనుక శివజయంతి అంటే కళ్యాణకారి భావన. కళ్యాణం చేసేవారికి కళ్యాణం చేయటం అయితే అజ్ఞానులు కూడా చేస్తారు. మంచివారితో మంచిగా నడవటం అందరికీ తెలుసు కానీ అకళ్యాణవృత్తి గల వారిని మీ కళ్యాణవృత్తితో పరివర్తన చేయండి లేదా క్షమించండి. పరివర్తన చేయలేకపోయినా కానీ క్షమించగలరు కదా! మాస్టర్ క్షమాసాగరులు కదా! మీ క్షమ ఆ ఆత్మకి శిక్షణ అవుతుంది. ఈరోజుల్లో శిక్షణ ఇవ్వటం ద్వారా కొంతమంది అర్థం చేసుకుంటారు, కొంతమంది అర్థం చేసుకోరు కనుక ఇలా చేస్తే అది కూడా శిక్షణ అయిపోతుంది. క్షమ అంటే శుభభావన యొక్క ఆశీర్వాదాలు ఇవ్వటం, సహయోగం ఇవ్వటం.  శిక్షణ ఇచ్చే సమయం గడిచిపోయింది. ఇప్పుడు స్నేహం ఇవ్వండి, గౌరవం ఇవ్వండి, క్షమించండి. శుభభావన, శుభకామన పెట్టుకోండి – ఇదే శిక్షణా విధి. ఆ విధి పాతది అయిపోయింది. క్రొత్త విధి వస్తుంది కదా? కనుక తపస్యా సంవత్సరంలో ఈ క్రొత్తవిధి ద్వారా సర్వులను సమీపంగా తీసుకురండి. చెప్పాను కదా – పూసలు అయితే కొన్ని తయారైపోయాయి కానీ మాల ఇంకా తయారవ్వలేదు అని. దారం కూడా ఉంది, పూసలు కూడా ఉన్నాయి కానీ పూస పూసకి సమీపత లేదు అందువలనే మాల తయారవ్వలేదు.  వి పూసలు అయితే స్వయం తయారయ్యాయి కానీ సంఘటనలో, సమీపతలో తయారవ్వలేదు. కనుక తపస్యాసంవత్సరంలో బాబా సమానంగా అవ్వవలసిందే మరియు పూస పూసకి సమీపత కూడా రావాలి. అర్థమైందా! యోగులు మరియు యోగిగా ఉన్నారు మరియు సదా యోగిజీవితంలోనే ఉండాలి. డ్రామా యొక్క ప్రతి దృశ్యాన్ని ప్రేమతో చూస్తూ నడవండి, ప్రతి దృశ్యం ప్రియమైనది. ప్రపంచంవారికి అప్రియమైన దృశ్యం కూడా మీకు ప్రియమైనది. ఏది జరిగినా దానిలో ఏదొక రహస్యం ఇమిడి ఉంటుంది. రహస్యాన్ని తెలుసుకోవటం ద్వారా ఎప్పుడు

Created by Universal Document Converter

ఏ విషయంలో, ఏ దృశ్యంలోను కోపంలోకి రారు. రహస్యాన్ని తెలుసుకోనివారు కోపంలోకి వస్తారు.

డబల్ విదేశీయులు కూడా ఈసారి శివజయంతికి వచ్చారు. వెళ్ళాల్సిందే అనే దృఢనిశ్చయం పెట్టుకున్నారు కనుక వచ్చేశారు కదా? వెళ్దామా–వద్దా అని ఆలోచించేవారు ఆగిపోయారు. ఇప్పుడు జరిగింది ఏమీ లేదు, ఇంకా జరగవలసి ఉంది. ఇప్పుడింకా ప్రకృతి తన పూర్తి శక్తితో అలజడి ప్రారంభించలేదు. చేస్తుంది కానీ మరలా మిమ్మల్ని చూసి మరలా చల్లగా అయిపోతుంది. నా యజమాని తయారవ్వలేదు అని ప్రకృతి కూడా భయపడుతుంది. నేను ఎవరికి దాసి అవ్వాలి అనుకుంటుంది. నిర్భయంగా ఉన్నారు కదా? భయపడేవారు అయితే కాదు కదా?చనిపోవడానికి ప్రజలు భయపడతారు కానీ మీరయితే ఎప్పుడో చనిపోయారు. పాతప్రపంచంతో చనిపోయారు కదా! క్రొత్త ప్రపంచంలో జీవిస్తున్నారు, పాత ప్రపంచంతో చనిపోయారు. చనిపోయిన వారికి చనిపోవటం అంటే భయం ఉంటుందా? మీరు నిమిత్తులు కదా? ఒకవేళ నాది అనేది ఏదైనా ఉంటే మాయా పిల్లి మ్యావ్, మ్యావ్ అంటూ వస్తుంది. (మ్యావ్ అంటే మై ఆవూం) నేను వస్తున్నాను, వస్తున్నాను అంటుంది. మీరయితే నిమిత్తులు, శరీరం కూడా మీది కాద. చనిపోవడానికి ప్రజలకి చింత ఉంటుంది, వస్తువుల గురించి మరియు కుటుంబం గురించి చింత ఉంటుంది. మీరయితే నిమిత్తులు, అతీతులు కదా లేక కొంచెం కొంచెం తగుల్పాటు ఉంటుందా? దేహాభిమానం ఉంటే కొద్దికొద్దిగా తగుల్పాటు ఉంటుంది. అందువలన తపస్సు అంటే జ్వాలారూపం మరియు నిర్భయం. మంచిది.

ప్రియమైన దాదీలు ఇద్దరూ వింటున్నారు, చూస్తున్నారు. కొంచెం క్రొత్తదనం చూడాలి కదా! బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - 1. వాణీ ద్వారా సేవ 2. ఫరిస్తామూర్తి మరియు శక్తిశాలి స్నేహమయి దృష్టి ద్వారా సేవ. కొంచెం సమయం వీరికి ఈ సేవాపాత్ర లభించింది. ఆది నుండి వాణి ద్వారా మరియు కర్మ ద్వారా సేవ చేస్తూనే వచ్చారు. ఈ విధి యొక్క సేవ చేయటం కూడా డ్రామాలో ఉంది. అంతిమంలో ఇదే సేవ ఉంటుంది. కొద్ది సమయం కొరకు వీరికి ఈ పాత్ర లభించింది. అయినా కానీ ప్రియమైన పిల్లలు కదా! వీరు కర్మలఖాతా పూర్తి చేసుకోవటంలో కూడా సేవ ఉంది. కర్మలఖాతా అనేది నిమిత్తమాత్రం కానీ దీనిలో ఉన్న రహస్యం సేవ. అనంతమైన ఆటలో ఇది కూడా ఒక అద్భుత ఆట. ఇద్దరి పాత్ర కూడా క్రొత్తదే. త్వరత్వరగా కర్మలఖాతాను పూర్తి చేసుకుని సంపన్నత మరియు సంపూర్ణతకు సమీపంగా వెళ్తున్నారు. ఒంటరిగా అయితే వెళ్ళరు, ఇలా ఎవరూ ఆలోచించకండి. ప్రతి ఒక్కరు కర్మలఖాతా పూర్తి చేసుకోవలసిందే కానీ కొందరు కేవలం ఖాతా పూర్తి చేసుకుంటారు, కొందరు ఖాతా పూర్తి చేసుకుంటూ కూడా సేవ చేస్తారు. అందరు విజయీగా అయ్యారు కదా? అందరి ఆశీర్వాదాలు అనే మందు కూడా శూలాన్ని ముల్లుగా చేస్తుంది. కర్మలఖాతా యొక్క ప్రభావంలోకి రాలేదు. ఇద్దరు సరి అయిపోయారు. కేవలం పత్యం చేస్తున్నారు. విశ్రాంతి కూడా పత్యమే. ఆహారం విషయంలో పత్యం ఎలాగైతే ఉంటుందో అలాగే నడవటం, తిరగటం, మాట్లాడటంలో కూడా పత్యం ఉంటుంది, ఇది ఆ పత్యం. స్నేహం చేయలేనిది ఏముంది? స్నేహం రాయిని కూడా నీరుగా చేస్తుంది అని అంటారు కదా! మరయితే ఈ వ్యాధి మారలేదా? మారిపోయింది కదా! గుండెజబ్బు కూడా మారిపోయింది. అంటే రాయి నుండి నీరు అయిపోయింది కదా! ఇది మీ

Created by Universal Document Converter

అందరి ప్రేమ. ఇప్పుడిక నీరు మాత్రమే మిగిలింది, రాయి సమాప్తి అయిపోయింది. విశ్రాంతిలో ఉండటం ద్వారా ఇద్దరి ముఖాలు మెరుస్తున్నాయి. పరివారం యొక్క ప్రేమ కూడా చాలా సహాయం చేస్తుంది. మంచిది.

విశ్వ కళ్యాణం యొక్క శ్రేష్ఠ భావన ఉంచుకునే నలువైపుల ఉన్న పిల్లలకు, దృఢసంకల్పం చేసే నలువైపుల ఉన్న పిల్లలకు, తపస్సు ద్వారా స్వయాన్ని, విశ్వాన్ని పరివర్తన చేసేవారికి, ఏకాగ్రతాశక్తి ద్వారా ఏకీరస స్థితిలో ఉండేవారికి, ఇటువంటి తపస్వి ఆత్మలకు మరియు స్నేహి ఆత్మలకు, సదా బాబా తోడుగా ఉండే ఆత్మలకు, సదా భిన్న-భిన్న విధుల ద్వారా సేవలో తోడుగా ఉండే పిల్లలకు, పరమాత్మ యొక్క మహాజయంతి యొక్క శుభాకాంక్షలు, ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆలోచన మరియు కర్మలో సమానత తీసుకురావటమే - పరమాత్మ ప్రేమను నిలుపుకోవటం .... 25-2-91

మనోభిరాముడైన బాప్‌దాదా తన యొక్క హృదయసింహాసనాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వ స్వరాజ్యాధికారి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు ఎందుకంటే స్వరాజ్యాధికారులే అనేక జన్మలు విశ్వరాజ్యాధికారిగా అవుతారు. ఈరోజు బాప్‌దాదా డబల్‌విదేశీ పిల్లలను స్వరాజ్యం యొక్క సమాచారం అడుగుతున్నారు. ప్రతి ఒక్క రాజ్యాధికారి యొక్క రాజ్యం మంచిగా నడుస్తుందా? మీ రాజ్యాన్ని నడిపించే సహయోగి సాతీలు సదా సమయానికి యదార్థరీతితో సహయోగం ఇస్తున్నాయా లేక మధ్యమధ్యలో మోసం చేస్తున్నాయా? సహయోగి కర్మచారి స్థూల, సూక్ష్మ కర్మేంద్రియాలు మీ అదుపులో ఉన్నాయా? దేనికి ఏ సమయంలో ఏ ఆజ్ఞ ఇస్తే ఆ సమయంలోనే ఆ విధితో మీకు సహయోగి అవుతుందా? రోజూ మీ రాజ్యసభ పెట్టుకుంటున్నారా? రాజ్య సహయోగులందరు 100% ఆజ్ఞాకారిగా, నమ్మకదారులుగా, ఎవరెడీగా ఉన్నారా? పరిస్థితి ఎలా ఉంది? మంచిగా ఉందా, చాలా మంచిగా ఉందా లేక చాలా చాలా మంచిగా ఉందా? రాజ్యసభ మంచిగా సఫలతాపూర్వకంగా ఉంటుందా లేక అప్పుడప్పుడు సహయోగి కర్మచారులు ఎవరూ అలజడి చేయటంలేదు కదా? ఈ పాత ప్రపంచం యొక్క రాజ్యసభ యొక్క పరిస్థితి అయితే తెలుసు కదా - లా (నియమం) లేదు, ఆర్డర్ (అదుపు) లేదు కానీ మీ రాజ్యసభ సదా నియమపూర్వకంగా కూడా ఉంటుంది మరియు సదా అలాగే, చిత్తం ప్రభూ! అని అదుపులో నడుస్తుంది. రాజ్యాధికారి ఎంత శక్తిశాలిగా ఉంటారో అంత రాజ్యసహయోగి కర్మచారులు కూడా స్వతహాగానే సదా సైగతో నడుస్తాయి. ఇది వినకూడదు మరియు ఇది చేయకూడదు, ఇది మాట్లాడకూడదు అని రాజ్యాధికారి ఆజ్ఞ ఇవ్వగానే సెకనులో సైగ ప్రమాణంగా కార్యం చేయాలి. మీరు చూడద్దు అని ఆజ్ఞాపించారు, కానీ చూసేసి పొరపాటు అయిపోయింది క్షమించండి అని అడిగేవిధంగా ఉండకూడదు. చేసేసిన తర్వాత ఆలోచించవలసి వస్తే తెలివైన సహయోగి అని అంటారా?

Created by Universal Document Converter

వ్యర్థం ఆలోచించవద్దు అని మనస్సుకి ఆజ్ఞ ఇచ్చారనుకోండి సెకనులో బిందువు పెట్టాలి, రెండు సెకనులు కూడా పట్టకూడదు. దీనినే యుక్తీయుక్త రాజ్యసభ అని అంటారు. ఇటువంటి రాజ్యధికారిగా అయ్యారా? రోజూ రాజ్యసభ పెట్టుకుంటున్నారా లేక ఎప్పుడు జ్ఞాపకం వస్తే అప్పుడు ఆజ్ఞాపిస్తున్నారా? రోజు సమాప్తి అవ్వగానే మీ సహయోగి కర్మచారులను రోజూ పరిశీలన చేసుకోండి. ఒకవేళ ఏ కర్మేంద్రియం ద్వారా అయినా లేదా కర్మచారి ద్వారా అయినా మాటిమాటి పొరపాటు జరుగుతుంటే, ఆ పొరపాటు కార్యం చేస్తూ చేస్తూ అది సంస్కారంగా పక్కాగా అయిపోతుంది. ఆ తర్వాత మార్చుకోవటంలో సమయం పడుతుంది మరియు శ్రమ కూడా అనిపిస్తుంది. ఆ సమయంలోనే పరిశీలించుకుని మరియు వెంటనే పరివర్తన చేసుకునే శక్తి ఉంటే సదాకాలికంగా మంచిగా అయిపోతుంది. ఇది తప్పు, ఇది సరి కాదు ఇలా కేవలం మాటిమాటికి పరిశీలించుకుంటూ దానిని మార్చుకునే యుక్తి లేదా జ్ఞానం యొక్క శక్తి లేకపోతే కేవలం మాటిమాటికి పరిశీలన చేసుకోవటం ద్వారా కూడా పరివర్తన జరుగదు. అందువలన మొదట సదా కర్మేంద్రియాలను జ్ఞానశక్తితో మార్చుకోండి. ఇది తప్పు అని కేవలం ఇదే ఆలోచించకండి కానీ ఒప్పు ఏమిటి మరియు దాని ప్రకారం నడుచుకునే విధి స్పష్టంగా ఉండాలి. ఒకవేళ ఎవరికైనా చెప్తూ ఉంటే చెప్పటం ద్వారా ఎవరూ పరివర్తన అవ్వరు కానీ చెప్పటంతో పాటు విధిని స్పష్టం చేస్తే సిద్ధి లభిస్తుంది. ఏ ఆత్మ అయితే స్వరాజ్యాన్ని నడిపించడంలో సఫలంగా ఉంటుందో ఆ సఫల రాజ్యాధికారికి గుర్తు - వారు సదా తమ పురుషార్థంతో మరియు వెనువెంట సంబంధ సంపర్కాలలోకి వచ్చే ఆత్మలు కూడా సదా ఆ సఫల ఆత్మతో సంతుష్టంగా ఉంటారు మరియు సదా మనస్సుతో ఆ ఆత్మ పట్ల ధన్యవాదాలు వస్తూ ఉంటాయి. అందరి మనస్సు నుండి సదా ఓహో! ఓహో!! అనే పాటలు పాడుతూ ఉంటారు, వారి చెవులకు సదా సర్వుల ద్వారా ఓహో! ఓహో!! అనే ధన్యవాదాల సంగీతం వినిపిస్తుంది. ఇది స్వతహా పాట. దీని కొరకు టేప్‌రికార్డర్ అవసరం లేదు. దీని కొరకు ఏ సాధనాలు అవసరం లేదు. ఇది బేహద్ పాట. కనుక ఇలా సఫల రాజ్యాదికారి అయ్యారా? ఎందుకంటే ఇప్పటి సఫల రాజ్యాధికారియే భవిష్యత్తులో సఫలతకు ఫలంగా విశ్వరాజ్యభాగ్యాన్ని పొందుతారు. సంపూర్ణ సఫలత లేకుండా, అప్పుడప్పుడు ఒకవిధంగా, అప్పుడప్పుడు మరోవిధంగా, ఒకొక్కసారి 100% సఫలత, ఒకొక్కసారి కేవలం సఫలత. 100% సఫలత లేకపోతే అటువంటి రాజ్యాధికారి ఆత్మకు విశ్వ రాజ్యం యొక్క సింహాసనం, కిరీటం లభించవు కానీ ఉన్నతకుటుంబంలోకి వస్తారు. 1.సింహాసనాధికారులు మరియు 2. సింహాసనాధికారి యొక్క ఉన్నతకుటుబం సింహాసనాధికారులు అంటే వర్తమాన సమయంలో కూడా డబల్ సింహాసనాధికారులుగా ఉంటారు. డబల్ సింహాసనాలు ఏవి? 1.అకాల సింహాసనం 2. బాబా యొక్క హృదయసింహాసనం. ఇప్పుడు ఎవరైతే డబల్ సింహాసనాధికారులుగా అవుతారో, అప్పుడప్పుడు కాదు, సదా హృదయసింహాసనాధికారులే విశ్వ సింహాసనాధికారులుగా కూడా అవుతారు. కనుక పరిశీలన చేసుకోండి - రోజంతటిలో డబల్ సింహసనాధికారిగా ఉన్నానా? అని. ఒకవేళ సింహాసనాధికారిగా కాకపోతే మీ సహయోగి కర్మచారి కర్మేంద్రియాలు కూడా మీ ఆజ్ఞానుసారం నడవవు. రాజాజ్ఞను పాటించవలసిందే కదా! సింహాసనంపై కూర్చోకుండా ఆజ్ఞాపిస్తే పాటించరు. ఈరోజుల్లో అయితే సింహాసనానికి బదులు కుర్చీ వచ్చింది. సింహాసనం సమాప్తి అయిపోయింది. యోగ్యత లేదు కనుక సింహాసనం మాయం అయిపోయింది. కుర్చీపై కూర్చుంటే

Created by Universal Document Converter

అందరు పాటిస్తారు, కుర్చీపైన అయినా కానీ కూర్చోకపోతే అందరు పాటించరు. కానీ మీరు కుర్చీపై కూర్చునే నాయకులు కాదు; స్వరాజ్యాధికారి రాజులు. అందరూ రాజులేనా లేదా ఎవరైనా ప్రజలు ఉన్నారా? రాజయోగి అంటే రాజా. ఎంత కోటానుకోట్ల భాగ్యవంతులు. ప్రపంచం అంతా, విశేషంగా విదేశాలు అలజడిలో ఉన్నాయి. వారు యుద్ధము మరియు ఓటమి రెండింటి సందిగ్ధంలో ఉన్నారు. కొందరు ఓడిపోతున్నారు, కొందరు యుద్ధం చేస్తున్నారు మరికొందరు పరిస్థితిని వింటూ ఆ అలజడిలో ఉన్నారు. వారు ఓటమి మరియు యుద్ధం యొక్క అలజడిలో ఉన్నారు కానీ మీరు బాప్‌దాదా యొక్క ప్రేమలో ఉన్నారు. పరమాత్మ ప్రేమ దూరదూరాల నుండి ఆకర్షించి తీసుకువచ్చింది. ఎటువంటి పరిస్థితులైనా కానీ పరమాత్మ ప్రేమ ముందు పరిస్థితులు ఆపలేవు. పరమాత్మ ప్రేమ బుద్ధివంతులకు బుద్ధి అయ్యి పరిస్థితిని శ్రేష్టస్థితిలోకి మార్చేస్తుంది. డబల్‌విదేశీయులలో కూడా చూడండి - మొదట పోలెండ్ వారు ఎంత ప్రయత్నించేవారు, అసంభవం అనిపించేది కానీ ఇప్పుడేమనిపిస్తుంది? రష్యా వారు కూడా అసంభవం అనుకునేవారు 24 గంటలు క్యూలో నిల్చోవలసి వచ్చినా కానీ వచ్చేశారు కదా! కష్టం, సహజం అయిపోయింది. కనుక ధన్యవాదాలు చెప్తారు కదా! ఇలాగే సదా జరుగుతూ ఉంటుంది. కొంతమంది ఆలోచిస్తున్నారు - అంతిమంలో విమానాలు ఆగిపోతాయి కదా, మరి మేము ఎలా వెళ్తాము? అని. పరమాత్మ ప్రేమలో ఎంత శక్తి ఉందంటే ఎవరొకరి కళ్ళల్లో గారడీ కనిపిస్తుంది, మిమ్మల్ని చేర్చడానికి వారు పరవశం అయిపోతారు. కానీ కేవలం ప్రేమించేవారు కాదు, ప్రేమను నిలుపుకునేవారిగా అవ్వాలి. నిలుపుకునే ఆత్మలకు బాబా కూడా ప్రతిజ్ఞ చేస్తున్నారు - అంతిమం వరకు ప్రతి సమస్యను దాటించడంలో ప్రీతి యొక్క రీతిని నిలుపుకుంటూనే ఉంటాను అని. అప్పుడప్పుడు ప్రేమించేవారిగా అవ్వకూడదు, సదా నిలుపుకునేవారిగా అవ్వాలి. ప్రీతి పెట్టుకోవటం అనేకులకు వస్తుంది కానీ నిలుపుకోవటం కొందరికే వస్తుంది. అందువలనే మీరు కొద్దిమందిలో కొద్దిమంది.

బాప్‌దాదా సదా డబల్ విదేశీ పిల్లలను చూసి సంతోషిస్తున్నారు ఎందుకంటే ధైర్యం ద్వారా బాబా సహాయానికి పాత్రులై అనేక రకాల మాయా బంధనాలు మరియు అనేక రకాల విధివిధానాలు మరియు ఆ విధానాల యొక్క హద్దులను కూడా దాటి చేరుకున్నారు. ఈ ధైర్యం కూడా తక్కువైనది కాదు. అందరు ధైర్యం మంచిగా పెట్టుకున్నారు. క్రొత్తవారైనా, పాతవారైనా ఇద్దరూ ఉన్నారు. చాలా చాలా పురాతనమైనవారు కూడా ఉన్నారు మరియు ఈ కల్పంలో క్రొత్తవారు కూడా ఉన్నారు. ఇద్దరి ధైర్యం మంచిగా ఉంది. ఈ ధైర్యంలో అందరు మొదటి నెంబరే మరయితే నెంబర్ ఏ విషయంలో ఉంది? డబల్ విదేశీయులు విశేష పురుషార్ధం చేస్తున్నారు మరియు ఆత్మిక సంభాషణలో కూడా చెప్తున్నారు - 108 మాలలోకి తప్పకుండా వస్తాము అని. రాగలరా? అని ఎవరైనా ప్రశ్నిస్తే తప్పక వస్తాము అంటారు. డబల్ విదేశీయుల కొరకు కూడా మాలలో సీట్ రిజర్వ్ అయ్యి ఉంది. కానీ ఎవరు మరియు ఎంతమంది అనేది ఇక ముందు చెప్తాను. నెంబర్ ఎందుకు తయారవుతుంది? ప్రతి ఒక్కరు తమ అధికారంతో అంటున్నారు - నా బాబా అని. అధికారం కూడా పూర్తిగా ఉన్నప్పుడు నెంబర్ ఎందుకు తయారవుతుంది? మొదటి నెంబరు అయ్యేవారికి మరియు ఎనిమిదవ నెంబర్ అయ్యేవారికి తేడా ఉంటుంది కదా! ఇంత తేడా ఎందుకు వస్తుంది? 16 వేల విషయం వదిలేయండి, 108 లో కూడా చూడండి ఎక్కడ ఒకటి మరియు ఎక్కడ 108 కనుక ఏమి తేడా వచ్చింది? తేడా ఏమిటి? ధైర్యంలో అందరు పాస్

Created by Universal Document Converter

అయ్యారు కానీ ధైర్యానికి ఫలితంగా బాబా మరియు బ్రాహ్మణపరివారం ద్వారా ఏదైతే సహాయం లభిస్తుందో ఆ సహాయాన్ని పొంది ప్రతికార్యంలో ఉపయోగించడం మరియు సమయానికి ఆ సహాయాన్ని ఉపయోగించడం, ఏ సమయంలో ఏ సహాయం అంటే శక్తి కావాలో ఆ శక్తి ద్వారా సమయానికి పని చేయటం, ఈ నిర్ణయశక్తి మరియు కార్యంలో ఉపయోగించే శక్తిలో తేడా వస్తుంది. సర్వశక్తివంతుడైన బాబా ద్వారా సర్వశక్తుల వారసత్వం అందరికీ లభిస్తుంది, కొంతమందికి 8 శక్తులు, కొంతమందికి 6 శక్తులు లభించడంలేదు. సర్వశక్తులు లభిస్తున్నాయి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - విధి ద్వారా సిద్ధి వస్తుంది అని. కార్యశక్తికి విధి - 1. బాబా వారిగా అయ్యే విధి 2. బాబా ద్వారా వారసత్వం పొందే విధి 3. పొందిన వారసత్వాన్ని కార్యంలో ఉపయోగించే విధి. కార్యంలో ఉపయోగించే విధిలో తేడా వస్తుంది. పాయింట్స్ అందరి దగ్గర ఉన్నాయి. ఒక టాపిక్ గురించి వర్క్‌షాప్ పెడితే ఎన్ని పాయింట్స్ తీస్తారో ! 1. పాయింట్‌ని బుద్ధిలో పెట్టుకోవడం ఇది ఒక విధి మరియు 2. పాయింట్‌గా (బిందువుగా) అయ్యి పాయింట్‌ని కార్యంలో ఉపయోగించడం. పాయింట్ రూపంగా కూడా అవ్వాలి, పాయింట్స్ కూడా ఉండాలి; రెండింటి సమానత ఉండాలి. ఇది నెంబర్‌వన్ విధి ద్వారా నెంబర్‌వన్ సిద్ధిని పొందటం. అప్పుడప్పుడు పాయింట్స్ యొక్క విస్తారంలోకి వెళ్ళిపోతున్నారు, అప్పుడప్పుడు పాయింట్ రూపంలో స్థిరం అయిపోతున్నారు. పాయింట్ రూపం మరియు పాయింట్స్ రెండూ వెనువెంట ఉండాలి. కార్యశక్తిని పెంచుకోండి. అర్థమైందా! నెంబర్‌వన్ అవ్వాలంటే ఇది చేయాల్సి ఉంటుంది.

ఈరోజుల్లో విజ్ఞానశక్తి, విజ్ఞాన సాధనాల ద్వారా కార్యశక్తి ఎంత వేగం చేస్తుంది! చైతన్య మనుష్యులు ఎంత సమయంలో మరియు ఎంత యదార్థంగా కార్యం చేయగలరో అంత త్వరగా విజ్ఞానసాధనమైన కంప్యూటర్ చేస్తుంది. చైతన్య మనుష్యులను కూడా సరిచేస్తుంది. ఎప్పుడైతే విజ్ఞానసాధనాలు కార్యశక్తిని తీవ్రం చేయగలిగినప్పుడు మరియు అటువంటి ఆవిష్కరణలు కొన్ని చేశారు మరియు చేస్తున్నారు కూడా మరయితే బ్రాహ్మణాత్మల శాంతిశక్తి ఎంత తీవ్రంగా కార్యాన్ని యదార్థంగా సఫలం చేయగలదు! సెకనులో నిర్ణయించాలి, సెకనులో కార్యాన్ని ప్రత్యక్షంలో సఫలం చేయండి. ఆలోచించడం మరియు చేయడం - రెండింటి సమానత ఉండాలి. కొంతమంది బ్రాహ్మణాత్మలు చాలా ఆలోచిస్తున్నారు కానీ చేసే సమయంలో ఎంత ఆలోచిస్తున్నారో అంత చేయటంలేదు కొంతమంది చేయటం మొదలు పెట్టేస్తున్నారు - తర్వాత ఆలోచిస్తున్నారు మంచిగా చేసానా, లేదా? అని. ఇప్పుడేమి చేయాలి? ఆలోచించడం మరియు చేయటం రెండు వెనువెంట ఉండాలి. లేకపోతే ఏమౌతుంది? ఇది చేయాలి అని అనుకుంటున్నారు కానీ ఆలోచించి చేస్తున్నారు మరియు ఆలోచిస్తూ, ఆలోచిస్తూ కార్యం యొక్క సమయం మరియు పరిస్థితి మారిపోతుంది. మరలా అంటున్నారు చేయాలనుకున్నాము, ఆలోచించాము...... కానీ అంటారు. విజ్ఞానసాధనాలు తీవ్ర వేగంతో వస్తున్నాయి, ఒక్క సెకనులో చేయలేనిది ఏమీ లేదు. వినాశీ సాధనాలు తీవ్రగతివైపు వెళ్తున్నాయి మరి స్థాపన యొక్క శక్తిశాలి సాధనాలు కార్యం చేయలేవా! ఇప్పుడు ప్రకృతి అయితే యజమానులైన మిమ్మల్ని ఆహ్వానం చేస్తుంది. మీరు దానికి ఆజ్ఞ ఇవ్వకపోతే ఎంత గడబిడ చేస్తుంది! యజమానులు తయారైపోండి అప్పుడు ప్రకృతి మిమ్మల్ని స్వాగతిస్తుంది. ఇలా తయారైపోయారా? లేదా ఇప్పుడు తయారవుతూ ఉన్నారా? సంపూర్ణ తయారీ యొక్క మహిమ మీ భక్తులు ఇప్పటి వరకు కూడా చేస్తున్నారు. మీ మహిమ మీకు తెలుసా? ఇప్పుడు పరిశీలన

Created by Universal Document Converter

చేసుకోండి – సర్వగుణ సంపన్నంగా, సంపూర్ణనిర్వికారిగా, సంపూర్ణ అహింసకులుగా, మరియు మర్యాదాపురుషోత్తములుగా, 16 కళా సంపన్నంగా అయ్యానా? అని. అన్ని విషయాలలో పూర్తిగా ఉంటే యజమాని తయారైపోయినట్లే, మరియు దీనిలో శాతం ఉంటే యజమాని తయారవ్వనట్లే. పిల్లవాడిగా అయ్యారు కానీ యజమానిగా అవ్వలేదు. ప్రకృతి యజమానులైన మీకు స్వాగతం చేస్తుంది. బాబాకి పిల్లలే మంచిదే, దీనిలో పాస్ అయిపోయారు కానీ ఈ 5 విషయాలలో సంపన్నంగా అవ్వటం అంటే యజమానిగా అవ్వటం. ప్రకృతికి ఆజ్ఞ ఇస్తారా? మంచిది. తపస్యా సంవత్సరంలో అయితే తయారైపోతారు కదా? ఆ తర్వాత ఆజ్ఞాపిస్తారు కదా? ఈ తపస్యా సంవత్సరం చివరి అవకాశం. మరలా కొద్దిగా అవకాశం ఇవ్వండి అని అనరు కదా! మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ రాజ్యాధికారి ఆత్మలకు, సదా డబల్ సింహాసనాధికారి విశేషాత్మలకు, సదా ఆలోచించడం మరియు చేయటం రెండు శక్తులను సమానంగా చేసుకునే వరదాని ఆత్మలకు, సదా పరమాత్మ ప్రేమను నిలుపుకునే సత్యమైన మనస్సు కలిగిన పిల్లలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంతుష్టమణి యొక్క శ్రేష్ఠ ఆసనంపై ఆసీనులయ్యేటందుకు ప్రసన్నచిత్తులుగా, నిశ్చింతఆత్మగా అవ్వండి .... 17-3-91

అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు –

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి తన సంతుష్టమణులను చూస్తున్నారు. సంగమయుగమే సంతుష్టంగా ఉండే మరియు సంతుష్టంగా తయారుచేసే యుగం. బ్రాహ్మణజీవితం యొక్క విశేషత – సంతుష్టత. సంతుష్టతయే ఉన్నతోన్నతమైన ఖజానా, సంతుష్టతయే బ్రాహ్మణజీవితపు పవిత్రత యొక్క వ్యక్తిత్వం. ఈ వ్యక్తిత్వం ద్వారా సహజంగానే విశేషాత్మ అవుతారు. సంతుష్టత యొక్క వ్యక్తిత్వం లేకపోతే విశేషాత్మగా పిలవబడరు. ఈరోజుల్లో రెండు రకాలైన వ్యక్తిత్వాలకు మహిమ ఉంది 1.శారీరకవ్యక్తిత్వం 2. స్థితి యొక్క వ్యక్తిత్వం. బ్రాహ్మణజీవితంలో సంతుష్టత యొక్క మహానత ఉన్న వారి ముఖంలో మరియు చిత్రంలో కూడా సంతుష్టత యొక్క వ్యక్తిత్వం కనిపిస్తుంది మరియు శ్రేష్టస్థితి యొక్క వ్యక్తిత్వం కనిపిస్తుంది. సంతుష్టతకు ఆధారం – బాబా ద్వారా లభించిన సర్వప్రాప్తులతో సంతుష్టత అనగా నిండుగా ఉండటం. అసంతుష్టతకు కారణం – అప్రాప్తి. సంతుష్టతకు కారణం – సర్వప్రాప్తులు. అందువలనే బాప్‌దాదా బ్రాహ్మణపిల్లలైన మీ అందరికీ జన్మతోనే పూర్తి వారసత్వం ఇచ్చేశారు కదా! కొంతమందికి తక్కువ, కొంతమందికి ఎక్కువ ఇచ్చారా? బాప్‌దాదా సదా పిల్లలందరికీ ఇదే చెప్తారు – తండ్రి మరియు వారసత్వాన్ని జ్ఞాపకం చేయండి అని. వారసత్వం అంటే సర్వప్రాప్తులు. దీనిలో సర్వశక్తులు, గుణాలు, జ్ఞానము అన్నీ వచ్చేస్తాయి. సర్వశక్తులు, సర్వగుణాలు మరియు సంపూర్ణజ్ఞానం అన్నీ, కేవలం జ్ఞానం

Created by Universal Document Converter

కాదు, సంపూర్ణజ్ఞానం. కేవలం శక్తులు, గుణాలు కాదు కానీ సర్వగుణాలు, సర్వశక్తులు అన్నీ ఉంటాయి. వారసత్వంలో అంటే సర్వం అంటే సంపన్నత. ఏ లోటు ఉండదు. ప్రతి బ్రాహ్మణ బిడ్డకు పూర్తి వారసత్వం లభిస్తుంది, సగం కాదు. సర్వగుణాలలో మీకు రెండు గుణాలు, మరొకరికి రెండు గుణాలు.. ఇలా పంచలేదు. పూర్తి వారసత్వం అంటే సంపన్నత మరియు సంపూర్ణత. ఎప్పుడైతే ప్రతి ఒక్కరికీ పూర్తి వారసత్వం లభిస్తుందో ఎక్కడ సర్వప్రాప్తులు ఉంటాయో అక్కడ సంతుష్టత ఉంటుంది. ఎంత వరకు ఈ వ్యక్తిత్వం వచ్చింది అని బాప్‌దాదా సర్వ బ్రాహ్మణాత్మలందరి వ్యక్తిత్వాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణ జీవితంలో అసంతుష్టత అనేది నామమాత్రంగా కూడా ఉండదు. ఈ వ్యక్తిత్వంలోనే బ్రాహ్మణజీవితం యొక్క మజా ఉంది. ఇదే మజా జీవితం మరియు ఆనంద జీవితం.

తపస్సు అంటే సంతుష్టత యొక్క వ్యక్తిత్వం నయనాలలో, ముఖకవళికల్లో, నడవడికలో కనిపించాలి. అటువంటి సంతుష్టమణుల యొక్క మాల తయారుచేస్తున్నారు. ఎంత మాల తయారై ఉంటుంది? సంతుష్టమణి అంటే మచ్చ లేని మణి. సంతుష్టతకు గుర్తు - సంతుష్ట ఆత్మ స్వయాన్ని కూడా ప్రసన్నచిత్త్‌గా అనుభం చేసుకుంటుంది మరియు ఇతరులు కూడా ప్రసన్నం అవుతారు. ప్రసన్నచిత్త్‌స్థితిలో ప్రశ్నలు ఉండవు. 1.ప్రసన్నచిత్త్. 2. ప్రశ్నచిత్త్. ప్రసన్నచిత్త్ ఆత్మలు డ్రామా యొక్క జ్ఞానసాగరులుగా ఉంటారు అందువలన ప్రసన్నంగా ఉంటారు, ప్రశ్నలు వేయరు. స్వయం గురించి అయినా, ఇతరుల గురించి అయినా ఏదైనా ప్రశ్న వస్తే దాని జవాబు స్వయానికి మొదటే వచ్చేస్తుంది. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - ఎందుకు, ఏమిటి అనకండి, బిందువు పెట్టండి అని. ఒక సెకనులో విస్తారంలోకి వెళ్ళాలి, ఒక సెకనులో సారంలోకి రావాలి. ఈవిధమైన ప్రసన్నచిత్త్ ఆత్మలు సదా నిశ్చింతగా ఉంటారు. కనుక సంతుష్టమణి అయిన నాలో ఈ గుర్తులు ఉన్నాయా? అని పరిశీలన చేసుకోండి. బాప్‌దాదా అందరికీ సంతుష్టమణి అనే బిరుదు అయితే ఇచ్చారు. మరయితే సంతుష్టమణులూ! సంతుష్టంగా ఉన్నారా? అని బాప్‌దాదా అడుగుతున్నారు. మరలా ఇంకొక ప్రశ్న అడుగుతున్నారు - స్వయంతో అంటే స్వయం యొక్క పురుషార్థంతో, స్వయం సంస్కారాల పరివర్తన యొక్క పురుషార్థంతో, స్వ పురుషార్థం యొక్క శాతంతో, స్థితిలో సదా సంతుష్టంగా ఉన్నారా? మంచిది, రెండవ ప్రశ్న - స్వయం యొక్క మనసా, వాచా, కర్మ ద్వారా అంటే సంబంధసంపర్కాల ద్వారా సేవలో సదా సంతుష్టంగా ఉన్నారా? కేవలం ఒక సేవలో కాదు, మూడు సేవలలో సదా సంతుష్టంగా ఉన్నారా? ఎంత వరకు సంతుష్టంగా ఉన్నాము? అని ఆలోచిస్తున్నారు, స్వయాన్ని చూసుకుంటున్నారు. మంచిది, మూడవ ప్రశ్న - సర్వాత్మల సంబంధ, సంపర్కంలో స్వయం ద్వారా మరియు సర్వుల ద్వారా సదా సంతుష్టంగా ఉన్నారా? ఎందుకంటే తపస్యా సంవత్సరంలో తపస్సు యొక్క సఫలతా ఫలాన్ని ఎలా పొందాలంటే - స్వయంలో, సేవలో మరియు సర్వుల ద్వారా సంతుష్టత ఉండాలి. నాలుగు గంటలు యోగం చేసారు చాలా మంచిది, నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు కూడా చేరిపోతారు. ఇది కూడా మంచిదే. యోగం యొక్క సిద్ధిస్వరూపం. యోగమనేది విధి; ఈ విధి ద్వారా ఏ సిద్ధి లభించింది? యోగం జోడించడం అనేది విధి, యోగం ద్వారా వచ్చే ప్రాప్తి అనేది సిద్ధి. ఎలా అయితే 8గంటలు యోగం చేయాలనే లక్ష్యం పెట్టుకున్నారో అదేవిధంగా తక్కువలో తక్కువ ఈ మూడు రకాలైన సిద్ధి పొందాలనే శ్రేష్టలక్ష్యం పెట్టుకోండి. కొంతమంది పిల్లలు అమాయకంగా

Created by Universal Document Converter

కూడా తమని తాము సంతుష్టంగా భావిస్తున్నారు కానీ ఇలా సంతుష్టంగా అవ్వకూడదు 1. మనస్సు అంగీకరించటం, 2. బుద్ధి అంగీకరించాలి. స్వయం సంతుష్టంగానే ఉన్నాము, మాకు ఏ చింత లేదు, నిశ్చింతగా ఉన్నాము అని బుద్ధితో అయితే అనుకుంటారు. బుద్ధి ద్వారా స్వయాన్ని సంతుష్టంగా భావించడాన్ని సంతుష్టత అని అనరు. యదార్ధంగా భావించాలి. సంతుష్టత యొక్క గుర్తులు స్వయంలో అనుభవం అవ్వాలి. మనస్సు సదా ప్రసన్నంగా ఉండాలి, వ్యక్తిత్వం ఉండాలి. స్వయానికి స్వయం వ్యక్తిత్వంలో ఉన్నట్లు భావిస్తున్నారు కానీ ఇతరులు అనుకోరు దానినే అమాయకత్వం అంటారు. ఇలా సంతుష్టంగా ఉండటం కాదు. యదార్ధ అనుభవం ద్వారా సంతుష్ట ఆత్మ అవ్వండి. సంతుష్టత అంటే మనస్సు, బుద్ధి సదా విశ్రాంతిగా ఉంటాయి. సుఖశాంతి స్థితిలో ఉంటారు, అశాంతి అవ్వరు, సుఖసంతోషాలతో ఉంటారు. ఆవిధమైన సంతుష్టమణులే బాప్‌దాదా మస్తకంలో మస్తకమణుల వలె మెరుస్తారు. కనుక స్వయాన్ని పరిశీలించుకోండి - సంతుష్టత అనేది బాబా యొక్క మరియు సర్వాత్మల యొక్క ఆశీర్వాదాలను ఇప్పిస్తుంది. సంతుష్ట ఆత్మ సమయానుసారం సదా బాబా యొక్క మరియు అందరి యొక్క ఆశీర్వాదాల విమానంలో ఎగురుతున్నట్లు స్వయాన్ని అనుభవం చేసుకుంటుంది. ఆశీర్వాదాలే వారికి విమానం. సదా తమని తాము విమానంలో ఎగురుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. ఆశీర్వాదాలు అడగరు కానీ వారికి ఆశీర్వాదాలు స్వతహాగానే వస్తాయి. ఈవిధమైన సంతుష్టమణులు సిద్ధిస్వరూప తపస్వీలు. అల్పకాలిక సిద్ధులు కాదు, ఇవి అవినాశి మరియు ఆత్మిక సిద్ధులు. అటువంటి సంతుష్టమణులను చూస్తున్నారు. కనుక ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు? అని.

తపస్యా సంవత్సరం యొక్క ఉత్సాహఉల్లాసాలైతే బావున్నాయి. ప్రతి ఒక్కరు తమ శక్తిననుసరించి కూడా చేస్తున్నారు. మరియు ఇక ముందు కొరకు కూడా ఉత్సాహం ఉంది, ఈ ఉత్సాహం చాలా బావుంది. ఇప్పుడు తపస్సు ద్వారా సర్వప్రాప్తులను స్వయం జీవితంలో మరియు సర్వుల సంబంధ సంపర్కాలలో ప్రత్యక్షం చేయండి. మీలో మీరు అనుభవం చేసుకుంటున్నారు కానీ అ అనుభవాన్ని కేవలం మనస్సు, బుద్ధి వరకు మాత్రమే ఉంచుకోకండి, నడవడిక మరియు ముఖంలోకి తీసుకురండి. సంబంధ, సంపర్కాల వరకు తీసుకురండి. ఎప్పుడైతే మొదట స్వయంలో ప్రత్యక్షం అవుతారో అప్పుడు సంబంధంలో ప్రత్యక్షం అవుతారు ఆ తర్వాత విశ్వ వేదికపై ప్రత్యక్షం అవుతారు. అప్పుడే ప్రత్యక్షత యొక్క నగాధా మ్రోగుతుంది. శంకరుడు మూడవనేత్రం తెరువగానే వినాశనం అయిపోయింది అని మీ స్మృతిచిహ్న శాస్త్రాలలో చెప్తారు కదా! శంకరుడు అంటే అశరీరి తపస్వీరూపం. వికారాల రూపీ సర్పాలను కంఠహారంగా చేసుకున్నారు. శంకరుడు అంటే ఉన్నతస్థితి మరియు ఉన్నతాసనధారి. మూడవ కన్ను అంటే సంపూర్ణత యొక్క కన్ను, సంపన్నత అనే కన్ను. ఎప్పుడైతే తపస్వీలైన మీరు సంపన్న, సంపూర్ణస్థితి ద్వారా విశ్వపరివర్తనా సంకల్పం చేస్తారో అప్పుడు ప్రకృతి కూడా సంపూర్ణ అలజడి యొక్క నాట్యం చేస్తుంది. ఉపద్రవాలను తీసుకువచ్చే నాట్యం చేస్తుంది. మీరు అచంచలంగా ఉంటారు, వారు అలజడిలో ఉంటారు, ఎందుకంటే ఇంత పెద్ద విశ్వాన్ని ఎవరు శుభ్రం చేస్తారు? మనుష్యాత్మలు చేయగలరా? ఈ గాలి, భూమి, సముద్రం, నీరు - వీటి అలజడియే శుభ్రం చేస్తుంది. ఇటువంటి సంపూర్ణస్థితిని ఈ తపస్సు ద్వారా తయారు చేసుకోవాలి. ఎప్పుడైతే స్వయం యొక్క సహయోగి కర్మేంద్రియాలైన మనస్సు, బుద్ధి, సంస్కారాలు మీ ఆజ్ఞను పాటిస్తాయో అప్పుడే ప్రకృతి కూడా మీ సంకల్పం

Created by Universal Document Converter

యొక్క ఆజ్ఞను అంగీకరిస్తుంది. ఒకవేళ స్వయం యొక్క సదా సహయోగులే మీ ఆజ్ఞను పాటించకపోతే ప్రకృతి ఏమి పాటిస్తుంది? అందరికీ ఒకే సంకల్పం ఒకే సమయంలో ఉత్పన్నం అవ్వాలి ఇంతగా తపస్సు యొక్క ఉన్నతస్థితి ఉండాలి. పరివర్తన అని సంకల్పం రాగానే సెకనులో ప్రకృతి హాజరై పోవాలి. విశ్వంలో బ్రాహ్మణాత్మలందరు ఒకే సమయంలో విశ్వశాంతి యోగం చేస్తారు కదా! ఒకే సమయంలో మరియు ఒకే సంకల్పం చేసిన దానికి స్మృతిచిహ్నం కూడా ఉంటుంది. అదేవిధంగా అందరి యొక్క ఒకే సంకల్పం ద్వారా ప్రకృతి అలజడి నృత్యం ప్రారంభిస్తుంది. అందువలనే స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన అని అంటారు. ఈ పాతప్రపంచం క్రొత్త ప్రపంచంగా ఎలా మారుతుంది? మీ అందరి శక్తిశాలి సంకల్పం ద్వారా రుగుతుంది. సంఘటిత రూపంలో అందరికీ ఒకే సంకల్పం ఉత్పన్నం అవుతుంది. ఏం చేయాలో అర్థమైందా? దీనినే తపస్సు అంటారు.

బాప్‌దాదా డబల్‌విదేశీ పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. అంటే భారతవాసీయులని చూసి సంతోషించడంలేదు అని కాదు. ఇప్పుడు డబల్‌విదేశీయుల అవకాశం కనుక చెప్తున్నాను. భారతదేశంతో బాబా సదా ప్రసన్నంగా ఉంటారు. అందుకే భారతదేశంలో వచ్చారు. మరియు మీ అందరినీ కూడా భారతీయులుగా చేసారు. ఈ సమయంలో మీరందరూ విదేశీయులా లేక భారతవాసీయులా? భారతదేశంలో కూడా మధువన నివాసీయులు. మధువన నివాసీలుగా అవ్వటం ఇష్టమనిపిస్తుంది. ఇప్పుడు త్వరత్వరగా సేవ పూర్తి చేసేస్తే మధువన నివాసీయులుగా అయిపోతారు. విదేశాలన్నింటికీ త్వరత్వరగా సందేశం ఇచ్చే కార్యాన్ని పూర్తి చేయండి అప్పుడిక ఇక్కడికి వస్తే తిరిగి పంపేది లేదు. అప్పటికి స్థానం కూడా తయారైపోతుంది. చాలా పెద్ద మైదానం (పీస్ పార్క్) ఉంది కదా! అక్కడ మొదటే అన్నీ తయారుచేసేస్తారు, మీకు ఏ కష్టం ఉండదు. కానీ అటువంటి సమయం వచ్చినప్పుడు మీ బెడ్డింగ్‌పై మీరే పడుకోవలసి వస్తుంది, మంచాలు ఉండవు. ఆ సమయం వేరు, ఈ సమయం వేరు. ఇప్పుడు ఒకే సమయంలో మనసా, వాచా, కర్మణా మూడు కలిసి సేవ చేసినప్పుడే సేవ తీవ్రంగా జరుగుతుంది. మనస్సు ద్వారా శక్తిశాలిగా, మాట ద్వారా జ్ఞానస్వరూపంగా, సంబంధ, సంపర్కం అంటే కర్మ ద్వారా ప్రేమస్వరూపంగా ఉండాలి. ఈ మూడు అనుభూతులు ఒకే సమయంలో కలిసి ఉండాలి. దీనినే తీవ్రవేగవంత సేవ అని అంటారు.

తనువుతో, మనస్సుతో బావున్నారా? దూరదూరాలనుండి వచ్చే పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. దూరం నుండి వచ్చేవారు మంచివారు ఎందుకంటే విమానంలో వస్తారు. ఈ కల్పంలో ఎవరైతే మొదటిసారి వచ్చారో వారికి బాప్‌దాదా విశేష ప్రియస్మృతులు ఇస్తున్నారు. మంచి ధైర్యం గల పిల్లలు ఉన్నారు. ఇక్కడి నుండి వెళ్తూనే మరలా టికెట్‌కి డబ్బులు ప్రోగు చేసుకుని మరలా వస్తారు. స్మృతి కొరకు ఇది కూడా ఒక విధి. వెళ్ళాలి, వెళ్ళాలి, వెళ్ళాలి.... అనుకుంటారు. ఇక్కడికి వస్తే విదేశం వెళ్ళాలి అని అనుకుంటారు, మరలా వెళ్ళిన తర్వాత రావాలని ఆలోచిస్తారు. ఆబూకి శోభ ఈ బ్రాహ్మణాత్మలే అని గవర్నమెంట్ వారు కూడా అర్థం చేసుకునే సమయం కూడా వస్తుంది. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ మహాన్ సంతుష్ట ఆత్మలకు, సదా ప్రసన్నచిత్త్‌గా, నిశ్చింతగా ఉండే శ్రేష్ఠాత్మలకు, సదా ఒకే సమయంలో మూడు సేవలు చేసే తీవ్రవేగవంత సేవాధారి ఆత్మలకు, సదా శ్రేష్ఠస్థితి యొక్క ఆసనధారి తపస్వీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సర్వ హద్దుల నుండి తొలగి బేహద్ వైరాగిగా అవ్వండి .. 3-4-91

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు కల్పపూర్వం తర్వాత మరలా కలుసుకునే పిల్లలందరు తమ సాకారి స్వీట్‌హోమ్ (మధుర ఇల్లు) అయిన మధువనానికి చేరుకున్నారు. సాకారివతనం యొక్క స్వీట్‌హోమ్ మధువనమే. ఇక్కడ తండ్రి మరియు పిల్లల యొక్క ఆత్మికమేళా జరుగుతుంది. మిలన మేళా జరుగుతుంది. పిల్లలందరు మిలన మేళాకి వచ్చారు. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ మిలన మేళా కేవలం ఈ సంగమయుగంలోనే మరియు మధువనంలోనే జరుగుతుంది. అందువలనే అందరు పరుగుపెట్టుకుంటూ మధువనానికి చేరుకున్నారు. మధువనం సాకారరూపంలో బాప్‌దాదా యొక్క కలయిక చేయిస్తుంది మరియు వెనువెంట సహజస్మృతి ద్వారా అవ్యక్తకలయిక కూడా చేయిస్తుంది. ఎందుకంటే మధువనం యొక్క భూమికి ఆత్మిక కలయిక యొక్క, సాకారరూపంలో కలయిక యొక్క అనుభూతి చేయించే వరదానం లభించింది. వరదానభూమి అయిన కారణంగా కలయిక యొక్క అనుభూతి సహజంగా చేసుకోగలరు మరే ఇతర స్థానంలో కూడా జ్ఞానసాగరుడు మరియు జ్ఞాననదుల మిలన మేళా జరగదు. సాగరం మరియు నదుల మిలన మేళాకు ఇది ఒకటే స్థానం. అటువంటి మహాన్ వరదాన భూమికి వచ్చారు. ఇలా భావిస్తున్నారా?

తపస్యా సంవత్సరంలో విశేషంగా ఈ కల్పంలో మొదటిసారి కలుసుకునే పిల్లలకు స్వర్ణిమ అవకాశం లభించింది. ఎంత అదృష్టవంతులు! తపస్సు యొక్క ఆదిలోనే క్రొత్త పిల్లలకు ఎగ్‌స్ట్రా బలం లభించింది. ఆదిలోనే లభించిన ఈ ఎగ్‌స్ట్రా బలం ఇక ముందు కొరకు ముందుకు వెళ్ళటంలో సహయోగి అవుతుంది. అందువలన క్రొత్త పిల్లలకు డ్రామా కూడా ముందుకు వెళ్ళే సహయోగం ఇచ్చింది. అందువలన మేము వెనుక వచ్చాము అని నిందించకండి. తపస్యా సంవత్సరం యొక్క వరదానం కూడా లభించింది. తపస్యా సంవత్సరంలో వరదానభూమికి వచ్చే అధికారం లభించింది, అవకాశం లభించింది. ఈ ఎగ్‌స్ట్రా భాగ్యం తక్కువేమీ కాదు. ఈ సంవత్సరం యొక్క, మధువనం భూమి యొక్క మరియు మీ పురుషార్థం యొక్క - ఈ మూడు వరదానాలు విశేషంగా క్రొత్త పిల్లలైన మీకు లభించాయి. కనుక ఎంత అదృష్టవంతులయ్యారు! ఇంత అవినాశి భాగ్యం యొక్క నషాను వెంట ఉంచుకోవాలి. కేవలం ఇక్కడి వరకే నషా ఉండకూడదు కానీ అవినాశి తండ్రి, మీరు అవినాశి శ్రేష్టాత్మలు కనుక భాగ్యం కూడా అవినాశి. అవినాశి భాగ్యాన్ని అవినాశిగా ఉంచుకోవాలి. ఇది కేవలం సహజంగా ధ్యాస పెట్టుకునే విషయం. ఒత్తిడితో కూడిన ధ్యాస కాదు. సహజధ్యాస ఉండాలి, ఇంకేదైనా కష్టం ఉందా? నా బాబా అని తెలుసుకున్నారు, అంగీకరించారు, అనుభవం చేసుకున్నారు, అధికారం లభించింది ఇక కష్టమేముంది? కేవలం బాబా ఒక్కరే నా వాడు - ఈ అనుభవం అవుతూ ఉండాలి. ఇదే సంపూర్ణజ్ఞానం.

ఒక " బాబా" అనే మాటలోనే మొత్తం ఆది-మధ్య-అంత్యాల జ్ఞానం నిండి ఉంది. ఎందుకంటే బీజం కదా! బీజంలో మొత్తం వృక్షం ఇమిడి ఉంటుంది కదా! విస్తారం మర్చిపోవచ్చు కానీ ఒక బాబా అనే మాట గుర్తు ఉంచుకోవటం కష్టం కాదు. సదా సహజమే కదా! అప్పుడప్పుడు కష్టంగా, అప్పుడప్పుడు సహజంగా ఇలా కాదు. సదా బాబా నా వాడు అంటున్నారా లేక అప్పుడప్పుడు నా వాడు అంటున్నారా? ఎప్పుడైతే సదా బాబా నా వాడు అంటారో స్మృతి కూడా సదా సహజంగా

Created by Universal Document Converter

ఉంటుంది. కష్టవిషయమేమీ లేదు. భగవంతుడు అన్నారు – మీరు నావారు అని మరియు మీరు అన్నారు – మీరు నా వారు అని. ఇక కష్టమేముంది? అందువలన విశేషంగా క్రొత్త పిల్లలు ఇంకా ముందుకు వెళ్ళండి. ఇప్పుడు కూడా ముందుకు వెళ్ళే అవకాశం ఉంది. ఇప్పుడింకా అంతిమ సమాప్తి యొక్క ఈల మ్రోగలేదు. అందువలన ఎగరండి మరియు ఇతరులను ఎగిరింపచేస్తూ ఉండండి. దీనికి విధి – వ్యర్ధం నుండి రక్షించుకోండి. పొదుపు ఖాతాను, జమాఖాతాను పెంచుకుంటూ వెళ్ళండి. ఎందుకంటే 63 జన్మల నుండి పొదుపు చేసుకోలేదు కానీ పోగొట్టుకున్నారు. అందరు తినేస్తూ వ్యర్ధం చేసుకుని సమాప్తి చేసేసుకున్నారు. శ్వాస యొక్క ఖజానా కూడా పోగొట్టుకున్నారు, సమయం యొక్క ఖజానా కూడా పోగొట్టుకున్నారు, సంకల్పం యొక్క ఖజానా కూడా పోగొట్టుకున్నారు, గుణాల యొక్క ఖజానా కూడా పోగొట్టుకున్నారు, శక్తుల యొక్క ఖజానా కూడా పోగొట్టుకున్నారు, జ్ఞానఖజానా కూడా పోగొట్టుకున్నారు. ఖాతా ఎంత ఖాళీ అయిపోయిందో! ఇప్పుడు ఈ అన్ని ఖాతాలను జమ చేసుకోవాలి. జమ చేసుకునే సమయం కూడా ఇదే మరియు జమ చేసుకునే విధి కూడా బాబా ద్వారా సహజంగా లభిస్తుంది. వినాశి ఖజానా ఖర్చు పెట్టటం ద్వారా తక్కువ అయిపోతుంది, తరుగుతుంది కానీ అన్ని ఖజానాలు ఎంత స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల శుభవృత్తితో కార్యంలో ఉపయోగిస్తారో అంత జమ అవుతాయి మరియు పెరుగుతాయి. ఇక్కడ ఖజానాలను కార్యంలో ఉపయోగించుకోవడమే జమ చేసుకునే విధి. అక్కడ దాచుకోవటమే జమ చేసుకునేవిధి కానీ ఇక్కడ ఉపయోగించటమే జమ చేసుకునే విధి. తేడా ఉంది. సమయాన్ని స్వయం పట్ల మరియు ఇతరాత్మల పట్ల శుభకార్యంలో ఉపయోగిస్తూ ఉంటే జమ అవుతుంది. జ్ఞానాన్ని కార్యంలో ఉపయోగించండి. అలాగే శక్తులను, గుణాలను ఎంతగా ఉపయోగిస్తే అంత పెరుగుతాయి. ఎలా అయితే వారు లాకర్‌లో పెట్టి చాలా జమ అయి ఉంది అనుకుంటారో అలాగే మీరు కూడా మీరు కూడా నా బుద్ధిలో జ్ఞానం చాలా ఉంది, నాలో చాలా గుణాలున్నాయి, చాలా శక్తి ఉంది... ఇలా లాకప్ చేసి ఉంచకండి, ఉపయోగించండి. అర్ధమైందా! జమ చేసుకునే విధి ఏమిటో? కార్యంలో ఉపయోగించాలి. స్వయం పట్ల కూడా ఉపయోగించండి లేకపోతే లూజ్ అయిపోతాయి. కొంతమంది పిల్లలు అంటున్నారు – నాలో సర్వఖజానాలు చాలా నిండి ఉన్నాయి అని కానీ నిండి ఉన్న దానికి గుర్తు ఏమిటి? నిండి ఉండటం అంటే జమ అయిన దానికి గుర్తు – స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల సమయానికి పనిలోకి రావాలి. అవి పనిలోకి రానేరావు కానీ చాలా జమ అయ్యింది, చాలా జమ అయ్యింది అంటూ ఉంటారు. దీనిని యదార్ధ జమా విధి అనరు. అందువలన ఒకవేళ యదార్ధవిధి లేకపోతే సమయానికి సంపూర్ణత యొక్క సిద్ధి లభించదు. మోసపోతారు. సిద్ధి లభించదు.

శక్తులను, గుణాలను కార్యంలో ఉపయోగించడం ద్వారా పెరుగుతాయి. కనుక పొదుపు యొక్క విధి మరియు జమ యొక్క విధిని పాటించండి. అప్పుడు వ్యర్ధఖాతా స్వతహాగా పరివర్తన అయ్యి సఫలం అయిపోతుంది. భక్తిమార్గంలో ఒక నియమం ఉంది – మీ దగ్గర ఎంత స్థూలధనం ఉన్నా దాని కొరకు ఏమి చెప్తారంటే – దానం చేయండి, సఫలం చేసుకోండి అప్పుడు పెరుగుతుంది అని. భక్తిలో కూడా సఫలం చేసుకోవడానికి ఉత్సాహ, ఉల్లాసాలను ఎంతగానో పెంచుతారు. కనుక మీరు కూడా తపస్యా సంవత్సరంలో కేవలం ఇదే పరిశీలన చేసుకోకండి – ఎంత వ్యర్ధంగా పోగొట్టుకున్నాను? అని. వ్యర్ధం చేయటం అనేది పెద్ద విషయం కానీ ఎంత సఫలం చేసుకున్నారు?

Created by Universal Document Converter

అనేది పరిశీలన చేసుకోండి. ఖజానాలు మరియు గుణాలన్నీ కూడా బాబా ఇచ్చినవి. ఇది నా గుణం, ఇది నా శక్తి అనే పొరపాటు కలలో కూడా చేయకూడదు. ఇవి ప్రభువు ఇచ్చినవి. పరమాత్మ ఇచ్చినవి నావి అనుకోవటం మహాపాపం. కొన్ని సార్లు కొంతమంది పిల్లలు నా ఈ గుణాన్ని ఉపయోగించుకోవటంలేదు, నాలో ఈ శక్తి ఉంది, నా బుద్ధి చాలా మంచిది దానిని ఉపయోగించుకోవటంలేదు అని సాధారణ భాషలో అనుకుంటున్నారు లేదా మాట్లాడుతున్నారు. నాది అనేది ఎక్కడి నుండి వచ్చింది? నాది అన్నారు అంటే మురికిగా అయిపోయారు. భక్తిలో కూడా 63 జన్మల నుండి నాది అనుకోకండి, నీది అనుకోండి అని శిక్షణ ఇస్తూ వచ్చారు, అయినా కానీ అంగీకరించలేదు. జ్ఞానమార్గంలో కూడా అనటం నీది అని కానీ అంగీకరించటం నాది అని. ఈ మోసం ఇక్కడ కుదరదు. అందువలన ప్రభు ప్రసాదాన్ని నాది అనుకోవటం అభిమానము మరియు అవమానం చేసినట్లు. ఎక్కడైనా కానీ బాబా,బాబా అనే మాట మర్చిపోకండి. బాబా శక్తినిచ్చారు, బుద్ధినిచ్చారు, బాబా కార్యము, బాబా సేవాకేంద్రము ప్రతి వస్తువులు బాబావే అనుకోండి. ఇది నా సెంటరు, మేము తయారుచేసాం, మీ అధికారం అనుకోకండి. మాది అనే మాట ఎక్కడినుండి వచ్చింది? మీదా ఏమిటి? మూటకట్టుకుని పెట్టుకున్నారా ఏమిటి? మేము సెంటర్‌కి ఇల్లు కట్టించాము కనుక అధికారం మాది అని కొంతమంది పిల్లలు ఇలాంటి నషా కూడా చూపిస్తున్నారు. బాబాకి అర్పణ చేసేసిన తర్వాత మీది ఎక్కడి నుండి వచ్చింది? నాది అనేది ఎక్కడి నుండి వచ్చింది? బుద్ధి మారిపోతే నాది అంటున్నారు. ఈ నాది, నాది అనేదే మిమ్మల్ని మురికిగా చేసేసింది, మరలా మురికిగానే అవ్వాలా? బ్రాహ్మణులుగా అయిన తర్వాత బాబాతో చేసిన మొదటి బ్రాహ్మణజీవితం యొక్క ప్రతిజ్ఞ ఏమిటి? క్రొత్తవారు ప్రతిజ్ఞ చేసారా? లేక పాతవారే చేసారా? క్రొత్తవారు కూడా ఇప్పుడు పాతవారు అయ్యి వచ్చారు కదా! నిశ్చయబుద్ధి యొక్క ఫారం నింపి వచ్చారు కదా! అందరి యొక్క మొట్టమొదటి ప్రతిజ్ఞ ఏమిటంటే – తనువు, మనస్సు,ధనము మరియు బుద్ధి అన్నీ నీవి. ఈ ప్రతిజ్ఞ అందరు చేసారా!

ప్రతిజ్ఞ ఇప్పుడు చేసేవారు చేతులెత్తండి? జేబుఖర్చు కోసం కొంచెం ఉంచుకోవాలి, అన్నీ బాబాకి ఎలా ఇచ్చేస్తాం, కొంచెం దాచుకోవాలి అని అనుకోవటం తెలివైనవారి పని అని ఎవరైతే అనుకుంటున్నారో వారు చేతులు ఎత్తండి? కొంచెం దాచి ఉంచుకున్నారా? మమ్మల్ని ఎవరు చూసారు, ఇంతమందిలో మమ్మల్ని ఎవరు చూసారు అనకండి. బాబా దగ్గర టి.వి చాలా స్పష్టంగా ఉంది. దానిలో దాగలేరు.అందువలన ఆలోచించి,అర్ధం చేసుకుని కొంచెం దాచుకోవాలనుకుంటే దాచుకోండి.పాండవులు ఏమని భావిస్తున్నారు? కొంచెం ఉంచుకోవాలా? బాగా ఆలోచించండి. దాచుకోవాలనుకున్నవారు ఇప్పుడే చేతులెత్తండి.రక్షించబడతారు లేకపోతే ఈ సమయము, ఈ సభ మీరు చేయి ఊపుతున్నట్టు ఇవన్నీ కనిపిస్తాయి. ఎప్పుడు కూడా నాది అనేది ఉంచుకోకండి. బాబా అన్నారు అంటే పాపం పోయినట్లే. బాబా అనకపోతే అది పాపం అవుతుంది. ఆ పాపానికి వశం అయిపోయి బుద్ధి పనిచేయదు. వారికి ఎంత చెప్పినా కానీ ఇది నిజం అని నరు. ఇలా జరగాల్సిందే, ఇలా చేయాల్సిందే అంటారు. బాబాకి కూడా దయ వస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో పాపానికి వశం అవుతున్నారు. బాబాని మర్చిపోతున్నారు అందువలన పాపం వచ్చేస్తుంది. పాపానికి వశమై ఏదైతే మాట్లాడతారో, చేస్తారో అది ఏం చేస్తున్నారో స్వయానికి కూడా తెలియదు ఎందుకంటే పరవశం అవుతారు కనుక సదా జ్ఞానం యొక్క తెలివిలో ఉండండి.

Created by Universal Document Converter

పాపం యొక్క ఆవేశంలోకి రాకండి. మధ్యమధ్యలో మాయ యొక్క అల ఈవిధంగా వస్తుంది. మీరు క్రొత్తవారు కనుక ఈ విషయాలతో రక్షణగా ఉండాలి. నాది - నాది అనేదానిలోకి వెళ్ళకూడదు.కొంచెం పాతవారు అయిన తర్వాత ఈ నాది, నాది అనే మాయ చాలా వస్తుంది. నా ఆలోచన అంటారు, బుద్ధే మీది కానప్పుడు నా ఆలోచన అనేది ఎక్కడినుండి వచ్చింది! జమ చేసుకునే విధి ఏమిటో అర్ధమైందా! జమ చేసుకునే విధి కార్యంలో ఉపయోగించటం. సఫలం చేసుకోండి. మీ ఈశ్వరీయ సంస్కారాలను కూడా సఫలం చేసుకోండి. అప్పుడు వ్యర్ధ సంస్కారాలు స్వతహాగానే వెళ్ళిపోతాయి. ఈశ్వరీయ సంస్కారాలను కార్యంలో ఉపయోగించటంలేదు.లాకర్‌లో ఉండిపోతున్నాయి. పాతవి పని చేస్తున్నాయి. కొంతమంది దగ్గర చాలా మంచి బట్టలు, ధనము, వస్తువులు అన్నీ ఉంటాయి అవన్నీ బ్యాంక్‌లోనో, అలమారాలోనో ఉంటాయి అంతే. ఉపయోగించరు, పాతవే ఉపయోగిస్తారు. పాత వస్తువులతో వారికి చాలా ప్రేమ ఉంటుంది. అలమారాలో వస్తువులు అలమారులోనే ఉండిపోతాయి పాతవాటితోనే వారు వెళ్ళిపోతారు అదేవిధంగా పాత సంస్కారాలనే ఉపయోగిస్తూ ఉండకండి మరియు ఈశ్వరీయ సంస్కారాలను బుద్ధి అనే లాకర్‌లో పెట్టకండి. కార్యంలో ఉపయోగించండి, సఫలం చేసుకోండి. ఎంత సఫతం చేసుకున్నాను? అనే చార్ట్ పెట్టుకోండి. సఫలం చేయటం అంటే పొదుపు చేయటం లేదా పెంచుకోవటం. మనస్సుతో, వాణితో, సంబంధ సంపర్కాలతో, కర్మతో, మీ శ్రేష్టసాంగత్యంతో, మీ అతి శక్తిశాలివృత్తితో సఫలం చేసుకోండి. నా వృత్తి అయితే మంచిగానే ఉంటుంది అనుకోకండి కానీ ఎంత సఫలం చేసుకున్నాను? అనేది చూసుకోండి. నా సంస్కారమే శాంతి అనుకోవటం కాదు, దానిని ఎంత సఫలం చేసుకున్నారు! కార్యంలో ఉపయోగించారా? ఈ విధిని పాటించటం ద్వారా సంపూర్ణత యొక్క సిద్ధిని సహజంగా అనుభవం చేసుకుంటూ ఉంటారు. సఫలం చేసుకోవటమే సఫలతకు తాళంచెవి. ఏమి చేయాలో అర్ధమైందా! నేను చాలా మంచి గుణవంతుడిని, నేను చాలా బాగా ఉపన్యాసం చెప్పగలను, నేను చాలా మంచి జ్ఞానిని, నా యోగం కూడా చాలా మంచిది ఇలా మీలో మీరే సంతోషం అయిపోకండి. మంచివైతే వాటిని ఉపయోగించండి, సఫలం చేసుకోండి. కార్యంలో ఉపయోగించండి మరియు పెంచుకోండి ఇదే సహజవిధి.అప్పుడు శ్రమ లేకుండా పెరుగుతూ ఉంటుంది, అప్పుడు 21 జన్మలు విశ్రాంతిగా తినటమే. అక్కడ శ్రమించాల్సిన పని ఉండదు.

ఈ సభ విశాలసభ. (ఓంశాంతి భవనం యొక్క హాలు అంతా పూర్తిగా నిండిపోయింది అందువలన కొంతమంది క్రింద మెడిటేషన్ హాలులో, ఛోటేహాల్‌లో కూర్చోవలసి వచ్చింది అంటే హాల్ చిన్నది అయిపోయింది) శాస్త్రాలలో మీ యొక్క స్మృతిచిహ్నాం ఒక దానిని మహిమ చేసారు అది ఏమిటంటే - మొదట గ్లాస్‌లో నీళ్ళు వేసారు, తర్వాత కుండలో వేసారు, తర్వాత కుండ నుండి చెరువులో వేసారు, చెరువు నుండి నదిలో వేసారు చివరిగా ఎక్కడ వేసారు? సముద్రంలో వేసారు.అలాగే ఇక్కడ కూడా ఈ సభ మెదట్లో హిస్టరీహాల్‌లో పెట్టారు తర్వాత మెడిటేషన్ హాల్‌లో పెట్టారు, ఆ తర్వాత ఓంశాంతి భవనంలో పెడుతున్నారు. అంటే సాకారమిలనం చేసుకోకుండా అవ్యక్త మిలనం చేసుకోలేరు అని కాదు అర్ధం. అవ్యక్త మిలనం చేసుకునే అభ్యాసం సమయానుసారం పెరగాల్సిందే మరియు పెంచుకోవాల్సిందే. దాదీలు దయాహృదయులై క్రొత్తవారైన మీ అందరిపై విశేషదయ చూపించారు. కానీ అవ్యక్త అనుభవాన్ని పంచుకోవాలి.

Created by Universal Document Converter

అటువంటి సమయం వస్తుంది మరియు కార్యంలోకి వస్తుంది. క్రొత్త క్రొత్త పిల్లల కోసమే బాప్‌దాదా ఇప్పటి వరకు సాకారమిలనం యొక్క పాత్రను అభినయిస్తున్నారు కానీ ఇది కూడా ఎంత వరకు? అందరు సంతోషంగా, సంతుష్టంగా ఉన్నారా? బయటి ఇళ్ళల్లో ఉండటంలో కూడా సంతోషంగా ఉన్నారా? ఇది కూడా డ్రామాలో పాత్ర. ఆబూ అంతా మాది అయిపోతుంది అంటారు అది ఎలా అవుతుంది? మొదట మీరు పాదమైతే పెట్టండి అప్పుడు ధర్మశాలల పేరుతో ఉన్న ఇవన్నీ మీవి అయిపోతాయి. చూడండి విదేశాలలో ఇప్పుడు కూడా ఆవిధంగా జరుగుతుంది కదా! చర్చి సరిగ్గా నడవక దానిని బ్రహ్మకుమారీలకు ఇచ్చేసారు. అదేవిధంగా పెద్దపెద్ద స్థానాలు ఏవైతే ఉన్నాయో వాటిని నడిపించలేక తీసుకోమని మీకే అవకాశం ఇస్తారు. ఇలా ప్రతి చోట బ్రాహ్మణులు అడుగు పెట్టడంలో కూడా రహస్యం ఉంది. బ్రాహ్మణులు ఉండాల్సిన పాత్ర డ్రామాలో ఉంది. అంతా మీదైపోయినప్పుడు ఏంచేస్తారు? మీరే సంభాళించండి, మమ్మల్ని కూడా మీరే సంభాళించండి, ఆశ్రమాన్ని కూడా మీరే సంభాళించండి అని వారికి వారే అంటారు కనుక ఏ సమయంలో ఏ పాత్ర లభించిందో దానిలో రాజీ అయ్యి అభినయించండి. మధువననివాసీయులు మరియు టీచర్స్ అందరు క్రింద వింటున్నారు. వినటం ద్వారా కలుసుకుంటున్నారు. టీచర్స్ మరియు మధువననివాసీయులకి సేవకి ప్రత్యక్షఫలంగా అందరి సంతుష్టత యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి. బ్రాహ్మణాత్మల యొక్క లేదా బాబా యొక్క ఈ ఆశీర్వాదాలు మరింత సహాయం రూపంలో మీకు పని చేస్తాయి. బ్రాహ్మణాత్మల యొక్క మనస్సు యొక్క ఆశీర్వాదాలు తక్కువైనవి కాదు.

మిలనం జరుపుకునే నలువైపుల ఉన్న పిల్లలకు, జ్ఞానరత్నాలను ధారణ చేసేటందుకు ఛాత్రకులైన ఆత్మలకు, ఆకారిరూపంలో లేదా సాకారరూపంలో మిలన మేళా జరుపుకునే శ్రేష్టాత్మలకు, సదా సర్వఖజానాలను సఫలం చేసుకుని సఫలతా స్వరూపంగా అయ్యే ఆత్మలకు, సదా నా బాబా అనుకుంటూ హద్దులోని నాది అనేది ఏదీ అంశమాత్రంగా కూడా ఉంచుకోని బేహద్‌వైరాగి ఆత్మలకు, సదా ప్రతి సమయము విధి ద్వారా సంపూర్ణత యొక్క సిద్ధిని ప్రాప్తింపచేసుకునే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హృదయసింహాసనాధికారి మరియు విశ్వసింహాసనాధికారి అయ్యేటందుకు సుఖం ఇవ్వండి మరియు సుఖం తీసుకోండి ..10-4-91

అవ్యక్త బాప్‌దాదా తన హృదయసింహాసనాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు విశ్వానికి యజమాని తన పిల్లలు మరియు యజమానులను చూస్తున్నారు. పిల్లలందరు ఈ సమయంలో కూడా స్వయానికి యజమానులు మరియు అనేక జన్మలు విశ్వానికి యజమానులు. పరమాత్మ పిల్లలు, యజమానులుగా అవుతున్నారు. బ్రాహ్మణాత్మలు అంటే యజమాని ఆత్మలు. ఈ సమయంలో సర్వ కర్మేంద్రియాలకు యజమానులు, ఆధీనఆత్మలు కాదు. అధికారులు అంటే యజమానులు. కర్మేంద్రియాలకు వశీభూతం అయిన వారు కాదు అందువలన పిల్లల నుండి యజమానులు. పిల్లలై ఈశ్వరీయనషా అనుభవం చేసుకుంటున్నారు మరియు స్వరాజ్యం యొక్క యజమాని స్థితి యొక్క నషా కూడా అనుభవం చేసుకుంటున్నారు. డబల్

Created by Universal Document Converter

నషా. నషాకు గుర్తు - అవినాశి, ఆత్మిక సంతోషం. సదా మిమ్మల్ని మీరు విశ్వంలో అదృష్టవంతమైన ఆత్మలుగా అనుభవం చేసుకుంటున్నారా? ఓహో నా శ్రేష్టభాగ్యం! అంటే శ్రేష్ట అదృష్టం! అని అనుకుంటున్నారా? అదృష్టవంతులు కూడా మరియు సదా సంతోషం యొక్క ఆహారం తింటున్నారు మరియు తినిపిస్తున్నారు కూడా. వెనువెంట సంతోషం యొక్క ఊయలలో ఊగుతూ ఉన్నారు. ఇతరులకు కూడా సంతోషం యొక్క మహాదానం ఇచ్చి అదృష్టవంతులుగా తయారుచేస్తున్నారు. ఇటువంటి అమూల్య వజ్రతుల్య జీవితం తయారు చేసుకునేవారు. తయారైపోయారా లేక ఇప్పుడు తయారవ్వాలా? బ్రాహ్మణజీవితం అంటేనే సంతోషంలో ఉండటం మరియు సంతోషం యొక్క ఆహారం తినటం మరియు సంతోషమనే ఊయలలో ఊగటం. ఈవిధమైన బ్రాహ్మణులే కదా? సంతోషం లేకపోతే ఇక జీవితం ఏమిటి! సంతోషమే జీవితం. సంతోషం లేకపోతే బ్రాహ్మణజీవితమే లేదు.సంతోషంగా ఉండటమే జీవించడం.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క పుణ్యఖాతాను చూస్తున్నారు. ఎందుకంటే మీరందరు పుణ్యాత్మలు. అనేక జన్మలకు పుణ్యఖాతాను జమ చేసుకుంటున్నారు. రోజంతటిలో ఎంత పుణ్యం జమ చేసుకున్నారో స్వయం పరిశీలన చేసుకోవచ్చు. 1. దానం చేయటం 2. పుణ్యం చేయటం. దానం కంటే పుణ్యానికి ఎక్కువ గొప్పతనం ఉంది. పుణ్యకర్మ అంటే నిస్వార్ధసేవాభావం యొక్క కర్మ. పుణ్యకర్మ అనేది చూపించడానికి చేయరు, మనస్సుతో జరుగుతుంది. కానీ దానం చూపించడానికి చేయవచ్చు, మనస్సుతో కూడా చేయవచ్చు. పుణ్యకర్మ అంటే అవసర సమయంలో ఏ ఆత్మకైనా సహయోగి అవ్వటం అంటే కర్మలోకి రావటం. పుణ్యకర్మ చేసే ఆత్మకు అనేకాత్మల మనస్సు నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి. కేవలం నోటితో ధన్యవాదాలు లేదా అభినందనలు తెలుపరు కానీ మనస్సు యొక్క ఆశీర్వాదాలు గుప్తరూపంలో జమ అవుతాయి. పుణ్యాత్మ, పరమాత్మని ఆశీర్వాదాలు, ఆత్మల ఆశీర్వాదాల ప్రత్యక్షఫలంతో నిండుగా ఉంటుంది. పుణ్యాత్మ యొక్క వృత్తి, దృష్టి ఇతరాత్మలకు కూడా ఆశీర్వాదాలను అనుభవం చేయిస్తాయి. పుణ్యాత్మ యొక్క ముఖంలో సదా ప్రసన్నత, సంతుష్టత యొక్క మెరుపు కనిపిస్తుంది. పుణ్యాత్మ తనకు లభించిన ప్రాప్తి ఆధారంగా అభిమానము మరియు అవమానానికి అతీతంగా ఉంటుంది. ఎందుకంటే వారు నిండు చక్రవర్తిలా ఉంటారు. అభిమానము మరియు అవమానంతో నిశ్చింతాచ్రకవర్తిగా ఉంటారు. పుణాత్మ తన పుణ్యశక్తితో స్వయం యొక్క ప్రతి సంకల్పాన్ని, ప్రతి సమయం యొక్క పరిస్థితిని, ప్రతి కర్మను సఫలం చేసుకునే వారిగా ఉంటారు. పుణ్యఖాతా జమ అవుతుంది. జమకు గుర్తు - వ్యర్ధం సమాప్తం. అటువంటి పుణ్యాత్మయే విశ్వరాజ్య సింహాసనాధికారిగా అవుతుంది. కనుక మీ ఖాతాను పరిశీలించుకోండి - ఇటువంటి పుణ్యాత్మగా ఎంత వరకు అయ్యాను? ఒకవేళ అందరు పుణ్యాత్మలేనా అని అడిగితే అందరు అవును అంటారు కదా! అందరూ పుణ్యాత్మలే కానీ నెంబర్‌వారీగానా లేక అందరు మొదటినెంబరేనా? నెంబర్‌వారీ కదా! సత్యయుగం, త్రేతాయుగం యొక్క సింహాసనంపై ఎంతమంది కూర్చుంటారు? అందరు కలిసి కూర్చుంటారా? కనుక నెంబర్‌వారీగా ఉంటారు కదా! నెంబర్ ఎందుకు తయారవుతుంది, కారణం ఏమిటి? పిల్లల యొక్క ఒక విశేషవిషయాన్ని బాప్‌దాదా పరిశీలన చేసారు. మరియు ఆ విషయమే నెంబర్‌వన్ అవ్వటంలో విఘ్నం వేస్తుంది. ఇప్పుడు ఈ తపస్యాసంవత్సరంలో అందరి లక్ష్యం సంపూర్ణంగా అవ్వాలనా లేదా నెంబర్‌వారీగా అవ్వాలనా? సంపూర్ణంగా అవ్వాలనే కదా!

Created by Universal Document Converter

మీరందరు ఒక స్లోగన్ చెప్తారు మరియు వ్రాసి కూడా పెడ్తారు. అదేమిటంటే – సుఖం ఇవ్వండి మరియు సుఖం తీసుకోండి. దు:ఖం ఇవ్వకండి, దు:ఖం తీసుకోకండి. ఇది పక్కా స్లోగన్. అయితే ఫలితంలో ఏం చూసారు? దు:ఖం ఇవ్వకూడదు అనే విషయంలో ఎక్కువమందికి ధ్యాస ఉంది, సగం స్లోగన్‌లో బావున్నారు కానీ తీసుకునే విషయంలో అంటున్నారు – వారు ఇచ్చారు అందువలనే ఇలా అయ్యింది, వారు ఇలా అన్నారు. వీరు అలా అన్నారు అందువలనే ఇలా జరిగింది అని తీర్పునిస్తున్నారు. తమకు తామే న్యాయవాదియై తమ కేసుని తామే వాదిస్తున్నారు. సగం స్లోగన్‌పై ధ్యాస బావుంది మిగతా సగం స్లోగన్‌పై ధ్యాస పెట్టాలి. సగం వరకు ధ్యాస పెట్టారు మిగతా సగం స్లోగన్‌పై నామమాత్రపు ధ్యాస ఉంది. వారు ఇచ్చారు సరే కానీ మీరెందుకు తీసుకున్నారు? తీసుకోండి అని మీకు ఎవరు చెప్పారు? దు:ఖం తీసుకోండి, దు:ఖంతో జోలె నింపుకోండి అనేది బాబా శ్రీమతమా? కనుక దు:ఖం ఇవ్వకండి, దు:ఖం తీసుకోకండి; అప్పుడే పుణ్యాత్మ అవుతారు, తపస్వి అవుతారు. తపస్వి అంటే పరివర్తన కనుక వారు ఇచ్చిన దు:ఖాన్ని కూడా మీరు సుఖరూపంలో స్వీకరించండి. పరివర్తన చేయండి అప్పుడే మిమ్మల్ని తపస్వి అంటారు. నిందను ప్రశంసగా భావించండి, అప్పుడే పుణ్యాత్మ అంటారు. జగదాంబ తల్లి సదా పిల్లలకు ఇదే పాఠం పక్కా చేయించారు – నిందించే మరియు దు:ఖం ఇచ్చే ఆత్మను కూడా మీరు దయాస్వరూపంతో, దయాదృష్టితో చూడండి. నిందించారు అనే దృష్టితో చూడకండి. వారు నిందిస్తే మీరు పువ్వులు జల్లండి. అప్పుడు పుణ్యాత్మ అంటారు. గ్లాని చేసేవారిని మనస్సుతో హత్తుకోండి, బాహ్యంగా కాదు, మనస్సుతో. పుణ్యఖాతా జమ అవ్వటంలో ఈ విషయమే విఘ్నరూపంగా అవుతుంది. నేను దు:ఖం తీసుకోకూడదు అనకోండి. ఇవ్వటం అయితే ఇవ్వనేకూడదు కానీ తీసుకోకూడదు కూడా. మంచి వస్తువు కానప్పుడు ఆ మురికి తీసుకుని ఎందుకు జమ చేసుకుంటున్నారు? ఎక్కడ దు:ఖం తీసుకున్నారో అక్కడ మురికి జమ అయ్యింది. మురికి నుండి ఏమి వస్తాయి? పాపం యొక్క అంశరూపి పురుగులు వస్తాయి. ఇప్పుడు పెద్ద పాపాలు అయితే చేయటంలేదు కదా! ఇప్పుడు పాపం యొక్క అంశం ఉండిపోయింది. కానీ అంశం కూడా ఉండకూడదు. కొంతమంది పిల్లలు చాలా మధురాతిమధుర విషయాలు చెప్తున్నారు, ఆత్మికసంభాషణ అయితే అందరు చేస్తారు కదా? ఒక స్లోగన్ అయితే అందరికీ పక్కా అయిపోయింది – " అనుకోలేదు కానీ అయిపోతుంది". మీరు అనుకోనప్పుడు ఎవరు అనుకుంటున్నారు? అయిపోయింది అని ఎవరంటున్నారు? మరో ఆత్మ ఏదైనా ఉంది! జరగకూడదు కానీ జరిగిపోయింది అని ఎవరు అంటున్నారు? మరో ఆత్మ ఏదైనా అంటుందా లేక మీరే అంటున్నారా? ఈ విషయాల కారణంగానే తపస్సు సిద్ధించడంలేదు. ఏది చేయకూడదో అది చేయకూడదు, ఏది జరగకూడదో అది జరగకూడదు – ఇదే పుణ్యాత్మకు గుర్తు. బాప్‌దాదా దగ్గరికి రోజూ పిల్లల యొక్క ఇటువంటి కథలు చాలా వస్తాయి. వింటూనే ఉండాలి అనిపించేటంత ఆసక్తికర కథలను చెప్తారు. కొంతమందికి పెద్ద కథలు చెప్పే అలవాటు, కొంతమంది చిన్న కథలు చెప్తారు. కానీ కథలైతే చాలా చెప్తారు. ఈరోజు ఈ సంవత్సరం యొక్క అంతిమమిలనం కదా! భక్తిమార్గంలో కూడా నదిలో మునకలు వేస్తూ ఏదోక సంకల్పం తప్పక చేస్తారు, ఏదొకటి స్వాహా చేస్తారు లేదా స్వార్థంతో ఏదొకటి కోరుకుంటారు. కనుక ఈ తపస్యా సంవత్సరంలో ఈ సంకల్పం చేయండి – రోజంతా సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా పుణ్యాత్మ అయ్యి

Created by Universal Document Converter

పుణ్యం చేస్తాను అని. పుణ్యానికి గుర్తు చెప్పాను కదా - పుణ్యానికి ప్రత్యక్షఫలంగా ప్రతి ఆత్మ నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి. కనుక ప్రతి సంకల్పంలో పుణ్యం జమ అవ్వాలి, మాటలో ఆశీర్వాదాలు జమ అవ్వాలి. సంబంధ,సంపర్కాల ద్వారా మనస్సు నుండి సహయోగం యొక్క ఆశీర్వాదాలు రావాలి - దీనినే తపస్సు అంటారు. ఇటువంటి తపస్సే విశ్వపరివర్తనకు ఆధారం అవుతుంది. ఈ ఫలితం ఆధారంగా బహుమతి లభిస్తుంది. మరలా ఇక ఇలా అయిపోయింది.... అంటూ కథలు చెప్పకండి. మొదటి బహుమతి టీచర్స్ తీసుకోవాలి మరియు మధువననివాసీయులు కూడా తీసుకోవాలి. ఎందుకంటే మధువనం మరియు టీచర్స్ యొక్క అల ప్రవృత్తి వారి వరకు మరియు ఈశ్వరీయ విద్యార్ధుల వరకు సహజంగా చేరుకుంటుంది. మీరందరు ముందు నెంబరే తీసుకుంటారు. ఇప్పుడు చూస్తాను - బహుమతి తీసుకోవడానికి ఎవరెవరి పేరు ఉంటుందో! టీచర్స్ పేరు వస్తుందో లేదా మధువననివాసీయులది వస్తుందో లేదా విధ్యార్ధులది వస్తుందో చూస్తాను. డబల్‌విదేశీయులు కూడా తీవ్ర పురుషార్ధం చేస్తున్నారు. బాప్‌దాదా దగ్గర బహుమతులు చాలా ఉన్నాయి, ఎంతమంది కావాలంటే అంతమంది తీసుకోవచ్చు. బహుమతులకు లోటు లేదు. భండారా నిండుగా ఉంది. మంచిది. అందరు మేళాకి వచ్చారు. మేళా బావుందా లేదా కష్టంగా అనిపించిందా? వర్షం కూడా మీకు స్వాగతం చెప్పింది అంటే ప్రకృతికి కూడా మీరంటే ప్రేమ. భయపడలేదు కదా! బ్రహ్మాభోజనం అయితే మంచిగా లభించింది కదా! 63 జన్మల నుండి ఎదురుదెబ్బలు తిన్నారు. ఇప్పుడైతే గమ్యం దొరికింది కదా! మూడు అడుగుల స్థలం అయితే లభించింది కదా! ఇంత పెద్దహాల్ తయారుచేసారు అంటే హాల్ యొక్క శోభను మీరు పెంచారు కదా! హాలుని కూడా సఫలం చేసారు , ఎవరికీ కష్టం కలుగలేదు కదా! కానీ ఇలా మేళాలు చేస్తూ ఉంటే రచనతో పాటు సాధనాలు కూడా వెనువెంటే వచ్చేస్తాయి. మంచిది.

**పిల్లల నుండి యజమానులుగా అయ్యే శ్రేష్టాత్మలకు, సదా ప్రతి అడుగులో పుణ్యఖాతాను జమ చేసుకునే పుణ్యాత్మలకు, సదా హృదయసింహాసనాధికారి మరియు విశ్వసింహాసనాధికారి అయ్యే విశేషాత్మలకు, సదా సుఖం ఇచ్చే మరియు సుఖం తీసుకునే మాస్టర్ సుఖసాగరులైన ఆత్మలకు, సదా సంతోషంలో ఉండేటువంటి మరియు సంతోషం ఇచ్చేటటువంటి మాస్టర్ దాత పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తపస్సుకి ప్రత్యక్షఫలం - సంతోషం .... 26-10-91

అవ్యక్త బాప్‌దాదా తన తపస్వీరాజ్ పిల్లలతో అన్నారు -

ఈరోజు బాప్‌దాదా తన యొక్క తపస్విరాజ్ పిల్లలందరినీ చూస్తున్నారు. తపస్విలు కూడా మరియు రాజ్యాధికారులు కూడా అందువలనే తపస్విరాజులు. తపస్సు అంటే రాజ్యాధికారి అవ్వటం. తపస్సు రాజుగా చేస్తుంది మరయితే అందరు రాజు అయ్యారు కదా! తపస్సు యొక్క బలం ఏ ఫలాన్నిస్తుంది? ఆధీనం నుండి అధికారిగా అంటే రాజుగా చేస్తుంది అందువలనే తపస్సు ద్వారా రాజ్యభాగ్యం లభిస్తుంది అనే మహిమ ఉంది. ఎంత శ్రేష్టభాగ్యం! ఇటువంటి భాగ్యం మొత్తం కల్పంలో ఎవరికీ లభించదు. ఎంత గొప్ప భాగ్యం అంటే భాగ్యవిధాతనే మీ

Created by Universal Document Converter

వారిగా చేసుకున్నారు. ఇక ఒక్కొక్క భాగ్యాన్ని వేర్వేరుగా అడగవలసిన అవసరం లేదు. భాగ్యవిధాత నుండి సర్వ భాగ్యాలు వారసత్వ రూపంలో తీసేసుకున్నారు. వారసత్వాన్ని ఎప్పుడూ అడగరు. సర్వభాగ్యాలను భాగ్యవిధాతే స్వయంగా ఇచ్చేశారు. తపస్సు అంటే ఆత్మ అంటుంది - నేను నీవాడిని, నీవు నావాడివి అని, దీనినే తపస్సు అంటారు. ఈ తపస్సు యొక్క బలంతోనే భాగ్యవిధాతను మీవారిగా చేసుకున్నారు. భాగ్యవిధాత బాబా కూడా నేను మీవాడిని అని అన్నారు. కనుక ఎంత శ్రేష్ఠభాగ్యం అయ్యింది? భాగ్యంతో పాటు ఇప్పుడు స్వరాజ్యం కూడా లభించింది. భవిష్యవిశ్వరాజ్యం, స్వరాజ్యం ఆధారంగానే లభిస్తుంది. అందువలన తపస్విరాజులు. బాప్‌దాదాకి కూడా తన యొక్క ప్రతి ఒక్క స్వరాజ్యాధికారి బిడ్డను చూసి సంతోషంగా ఉంటుంది. భక్తిలో అనేక జన్మలలో బాప్‌దాదా ముందు ఏమనేవారు? గుర్తు ఉందా లేదా మర్చిపోయారా? మాటిమాటికి మిమ్మల్ని మీరు నేను బానిసను, నేను బానిసను అనే అన్నారు కదా! నేను నీకు బానిసను అన్నారు. బాబా అంటున్నారు నా పిల్లలు బానిసలా? సర్వశక్తివంతుని పిల్లలు బానిసలు అంటే బావుంటుందా! అందువలన బాబా బానిసకు బదులు ఏమి అనుభవం చేయించారు? నేను నీవాడిని అన్నారు అంటే బానిసలు నుండి రాజు అయిపోయారు. ఇప్పుడు కూడా బానిసగా అవ్వటంలేదు కదా? బానిసత్వం యొక్క పాతసంస్కారం ఎప్పుడైనా ప్రత్యక్షం అవ్వటంలేదు కదా? మాయకు బానిస అవుతున్నారా? రాజు ఎప్పుడు బానిస అవ్వడు. బానిసత్వం వదిలిపోయిందా లేదా అప్పుడప్పుడు ఇష్టమనిపిస్తుందా? తపస్సు యొక్క బలం చాలా శ్రేష్ఠమైనది మరియు ఏ తపస్సు చేస్తున్నారు? తపస్సులో శ్రమ చేస్తున్నారా? బాప్‌దాదా చెప్పారు కదా - తపస్సు అంటే ఏమిటి? మజాగా ఉండటం. తపస్సు అంటే చాలా సహజంగా నాట్యం చేయటం మరియు పాడటం అంతే. నాట్యం చేయటం, పాడటం సహజం కదా లేదా కష్టంగా ఉంటుందా? మనోరంజనంగా అనిపిస్తుందా లేక కష్టంగా అనిపిస్తుందా? తపస్సులో ఏమి చేస్తున్నారు? తపస్సుకి ప్రత్యక్షఫలం - సంతోషం. సంతోషంలో ఏమి చేస్తారు? నాట్యం చేస్తారు. తపస్సు అంటే సంతోషంలో నాట్యం చేయటం మరియు బాబా యొక్క మరియు మీ అనాది, ఆది స్వరూపం యొక్క గుణాలను పాడటం. ఈ పాట ఎంత పెద్దది మరియు ఎంత సహజమైనది! దీనిలో కంఠం బావుందా,లేదా అనేది కూడా అవసరం లేదు. నిరంతరం ఈ పాట పాడవచ్చు. నిరంతరం సంతోషంలో నాట్యం చేస్తూ ఉండండి. కనుక తపస్సు యొక్క అర్థం ఏమైంది? నాట్యం చేయటం మరియు పాడటం ఎంత సహజం! తల బరువు ఎవరికి అవుతుందంటే చిన్న పొరపాటు చేస్తున్నారు. బ్రాహ్మణజీవితంలో ఎవరికీ తల బరువు అవ్వదు. హాస్పటల్ తయారుచేసేవారికి తల బరువు అయ్యిందా? నిమిత్తులు ఎదురుగా కూర్చున్నారు కదా! చేసిచేయించేవారు బాబా అయితే మీకు బరువెందుకు? నిమిత్తంగా అయ్యి భాగ్యాన్ని తయారుచేసుకునే సాధనం తయారు చేస్తున్నారు. మీ బాధ్యత ఏమిటి? బాబా బాధ్యత అనుకోవడానికి బదులు మీ బాధ్యత అనుకుంటున్నారు అందువలనే తల బరువు అవుతుంది. సర్వశక్తివంతుడైన బాబా నా తోడు అనుకుంటే బరువు అనిపిస్తుందా! చిన్న పొరపాటు చేస్తున్నారు, నా బాధ్యత అనుకుంటున్నారు అందువలనే తల బరువు అవుతుంది. బ్రాహ్మణజీవితం అంటేనే నాట్యం చేయండి, పాడండి మరియు మజాగా ఉండండి. వాచా సేవ అయినా, కర్మణాసేవ అయినా కానీ సేవ కూడా ఒక ఆట. సేవ అనేది వేరే విషయం కాదు. కొన్ని బుద్ధితో ఆడే ఆటలు ఉంటాయి, కొన్ని తేలికైన ఆటలు ఉంటాయి, ఏదైనా కానీ ఆట కదా! బుద్ధితో ఆడే ఆటలో బుద్ధి



Created by Universal Document Converter

బరువు అవుతుందా ఏమిటి! అలాగే ఇవన్నీ ఆట. ఎంత ఎక్కువగా ఆలోచించవలసిన పనైనా, ధ్యాస పెట్టవలసిన పనైనా కానీ మాస్టర్ సర్వశక్తివంతులు అయిన ఆత్మలకు అన్నీ ఒక ఆట. ఆవిధంగా ఉన్నారా? లేదా చేస్తూ చేస్తూ కొద్దికొద్దిగా అలసిపోతున్నారా? ఎక్కువమంది అలసిపోనివారిగా అవుతున్నారు కానీ అప్పుడప్పుడు కొద్దిగా అలసిపోతున్నారు. సర్వఖజానాలను అంటే సమయం, సంకల్పం, జ్ఞానఖజానా లేదా స్థూల తనువుని కూడా ఒకవేళ యోగ ప్రయోగరూపంలో ఉపయోగిస్తే ప్రతి ఖజానా పెరుగుతూ ఉంటుంది. ఈ తపస్యా సంవత్సరంలో యోగం యొక్క ప్రయోగం చేసారు కదా! ఏ ప్రయోగం చేసారు? ఈ ఒక్కొక్క ఖజానాను ప్రయోగం చేయండి. ఏవిధంగా ప్రయోగించాలి? ఏ ఖజానా అయినా తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం. శ్రమ తక్కువ, సఫలత ఎక్కువ ఉండాలి. సమయం, సంకల్పం యొక్క ఖజానాను తీసుకోండి - ఇవి శ్రేష్ఠఖజానాలు. సంకల్పాలను తక్కువ ఖర్చు చేయాలి కానీ ఎక్కువ ప్రాప్తి పొందాలి. సాధారణ వ్యక్తి రెండు, నాలుగు నిమిషాలు సంకల్పాలు చేసిన తర్వాత పొందే సఫలత లేదా ప్రాప్తిని మీరు రెండు సెకనుల్లో పొందగలగాలి, దీనినే సాకారంలో బ్రహ్మాబాబా కూడా చెప్పేవారు - తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలితం. తక్కువ ఖర్చు చేయండి కానీ 100 రెట్లు ప్రాప్తి లభించాలి. దీని ద్వారా ఏమౌతుంది? దీని ద్వారా సమయం, సంకల్పం ఏవైతే పొదుపు అవుతాయో వాటిని ఇతరుల సేవలో ఉపయోగించవచ్చు. దాన పుణ్యాలు ఎవరు చేయగలరు? ఎవరికైతే ధనం పొదుపు అయ్యి ఉంటుందో వారు చేయగలుగుతారు. ఎంత సంపాదించుకున్నారో అంత స్వయమే తినేస్తే దానపుణ్యాలు చేయలేరు - ఇదే యోగప్రయోగం. తక్కువ సమయంలో ఎక్కువ ఫలితం, తక్కువ సంకల్పాలతో ఎక్కువ అనుభూతి ఉండాలి. అప్పుడే ప్రతి ఖజానాను ఇతరుల కోసం ఉపయోగించ గలరు. అలాగే వాణీ మరియు కర్మలో కూడా తక్కువ ఖర్చు మరియు ఎక్కువ సఫలత ఉండాలి, దానినే అద్భుతం అంటారు. బాప్‌దాదా ఏమి అద్భుతం చేసారు? ఎంత కొద్ది సమయంలో ఎలా ఉన్నవారిని ఎలా చేసారు? అందుకే అద్భుతం చేశావు బాబా అంటారు కదా! ఒకటికి కోటిరెట్లు ప్రాప్తిని అనుభవం చేసుకున్నారు, కనుకే అద్భుతం అంటున్నారు. ఎలా అయితే బాప్‌దాదా యొక్క ఖజానా ప్రాప్తి మరియు అనుభూతిని ఎక్కువగా చేయిస్తుందో అలాగే మీరందరు కూడా యోగం యొక్క ప్రయోగం చేయండి. కేవలం "బాబా నీవు అద్భుతం చేసావు" అని పాట పాడటం కాదు, మీరు కూడా అద్భుతం చేసేవారు మరియు చేస్తున్నారు కూడా! కానీ తపస్సు నడుస్తున్న సమయంలో ఎక్కువమంది ఫలితం ఏమి చూసారు?

తపస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలు బావున్నాయి. ధ్యాస కూడా ఉంది, సఫలత కూడా లభిస్తుంది కానీ సర్వఖజానాలను స్వయం కొరకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. మీ కొరకు అనుభూతులు చేసుకోవటం కూడా మంచి విషయమే కానీ తపస్యా సంవత్సరం స్వయం కోసం మరియు విశ్వసేవకోసం ఇచ్చారు. తపస్సు యొక్క తరంగాలను విశ్వంలో మరింత తీవ్రవేగంతో వ్యాపింపచేయండి. చెప్పాను కదా - యోగం యొక్క ప్రయోగాన్ని మరియు అనుభవం యొక్క ప్రయోగశాలలో ప్రయోగం యొక్క వేగాన్ని పెంచండి. వర్తమాన సమయంలో సర్వాత్మలకు అవసరమైనది - మీ శక్తిశాలి తరంగాల ద్వారా, వాయుమండలం పరివర్తన అవ్వాలి. అందువలనే ప్రయోగాన్ని ఇంకా పెంచండి. సహయోగి పిల్లలు కూడా చాలామంది ఉన్నారు. ఈ సహయోగమే యోగంలోకి మారిపోతుంది. 1. స్నేహీ-సహయోగి, 2. సహయోగి-యోగి

Created by Universal Document Converter

మరియు 3. నిరంతరయోగి-ప్రయోగి. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు? అని. కానీ బాప్‌దాదాకి మూడు రకాలైన పిల్లలూ ఇష్టమే. కొంతమంది పిల్లల యొక్క తరంగాలు బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి. రకరకాల తరంగాలు ఉన్నాయి. ఏ విషయం బాబా దగ్గరికి చేరిందో తెలుసా? సైగతో అర్థం చేసుకునేవారు కదా? ఈ తపస్యా సంవత్సరంలో ఏదైతే జరుగుతుందో దానికి కారణం ఏమిటి? పెద్ద,పెద్ద కార్యక్రమాలు చేస్తున్నారు దీనికి కారణం ఏమిటి? ఇదే తపస్సు యొక్క ఫలం అని కొంతమంది అనుకుంటున్నారు. కొంతమంది తపస్యా సంవత్సరంలో ఇవన్నీ ఎందుకు? అనుకుంటున్నారు. ఇద్దరి తరంగాలు వస్తున్నాయి. కానీ సమయం యొక్క తీవ్రవేగం మరియు తపస్సు యొక్క తరంగాల ద్వారా అవసరాలు పూర్తి అవ్వటం అనేది తపశ్శక్తికి ఫలం. తపస్సు సర్వ అవసరాలను సహజంగా పూర్తి చేస్తుంది అని డ్రామా చూపిస్తుంది. అర్థమైందా! ఇక ఇది ఎందుకు జరుగుతుంది అనే ప్రశ్న రావటంలేదు కదా! తపస్సు అంటే సఫలత సహజంగా అనుభవం అవుతుంది. ముమ్ముందు అసంభవం ఎలా సంభవం అవుతుంది అనే అనుభవాన్ని ఎక్కువగా చేసుకుంటారు. విఘ్నాలు రావటం కూడా ఆది నుండి అంతిమం వరకు డ్రామాలో నిర్ణయం అయిపోయి ఉంది. విఘ్నాలు కూడా అసంభవం నుండి సంభవం అయ్యే అనుభూతిని చేయిస్తాయి. మరియు మీరందరు అనుభవీగా అయితే అయిపోయారు. అందువలనే విఘ్నాలు కూడా ఆటగా అనిపిస్తున్నాయి. ఎలా అయితే ఫుట్‌బాల్ ఆట ఆడతారు కదా! ఏమి చేస్తారు? బంతి వచ్చినప్పుడు దానిని కాలితో తన్నుతారు. ఒకవేళ బంతే రాకపోతే దానిని కాలితో ఎలా తన్నుతారు? అది ఆట ఎలా అవుతుంది? ఇది కూడా ఫుట్‌బాల్ ఆట. ఆట ఆడటంలో మజా వస్తుంది కదా లేదా అయోమయం అయిపోతున్నారా? ప్రయత్నిస్తున్నారు కదా బంతి నా కాలి దగ్గరికి వస్తే నేను తన్నాలి అని. ఈ ఆట అయితే జరుగుతూనే ఉంటుంది. క్రొత్తదేమీ కాదు. డ్రామా ఆట కూడా చూపిస్తుంది మరియు సంపన్న సఫలత కూడా చూపిస్తుంది. ఇదే బ్రాహ్మణకులం యొక్క విధి, విధానం. మంచిది. ఈ గ్రూప్‌కి చాలా అవకాశం లభించింది. ఏ కార్యానికైనా నిమిత్తంగా అవ్వటం, ఏదోక విధి ద్వారా నిమిత్తంగా అవ్వటం అంటే అవకాశం తీసుకునే అవకాశదారులుగా అవ్వటం. ఈరోజుల్లో విశ్వంలో ధనవంతులు చాలా మంది ఉన్నారు కానీ మీ దగ్గర ఉన్న పెద్ద సంపద ఏది; అది ప్రపంచం వారి దగ్గర కూడా లేదు? మరియు దాని అవసరం ధనవంతులకు ఉంది, బీదవారికి కూడా ఉంది. అది ఏ సంపద? అన్నింటికంటే అవసరమైన సంపద - దయ. బీదవారైనా, ధనవంతులైనా కానీ ఈరోజుల్లో ఎవరి దగ్గర దయ లేదు. దయ యొక్క సంపదే అన్నింటికంటే గొప్ప సంపద. ఏమీ ఇవ్వకపోయినా కానీ దయ ద్వారా అందరినీ సంతుష్టం చేయవచ్చు. మరియు మీ దయ ఈశ్వరీయపరివారం యొక్క సంబంధంతో దయ, అల్పకాలిక దయ కాదు. పరివారిక దయ చాలా గొప్పదయ. మరియు ఇది అందరికీ అవసరం మరియు మీరు అందరికీ ఇస్తున్నారు. ఆత్మికదయ తనువు, మనస్సు మరియు ధనాన్ని కూడా పూర్తి చేస్తుంది. మంచిది, దీని గురించి మరోసారి చెప్తాను.

**నలువైపుల ఉన్న తపస్వీరాజ్ పిల్లలకు, సదా యోగం యొక్క ప్రయోగం ద్వారా తక్కువ ఖర్చు సఫలత శ్రేష్టంగా అనుభవం చేసుకునేవారికి, సదా నేను నీవాడిని, నీవు నావాడివి ఈ తపస్సులో నిమగ్నమై ఉండేవారికి, సదా ప్రతి సమయం తపస్సు ద్వారా సంతోషంలో నాట్యం చేసేవారికి మరియు బాబా యొక్క మరియు మీ యొక్క గుణాలను మహిమ చేసేవారికి ఈవిధంగా దేశ,విదేశాలలో ఉన్న స్మృతిస్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సఫల తపస్వీ అంటే పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు హోదా కలిగిన ఆత్మలు .... 14-2-91

అవ్యక్తబాప్‌దాదా తన యొక్క తపస్వీ పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు నలువైపుల ఉన్న తపస్వి పిల్లల యొక్క స్మృతి బాప్‌దాదా దగ్గరికి చేరుతూ ఉంది. ఆ స్మృతికి ఫలితంగా కొంతమంది పిల్లలు సాకారరూపంలో సమ్ముఖంగా కలుసు కుంటున్నారు మరియు కొంతమంది పిల్లలు ఆకారిరూపంలో స్మృతి మరియు కలయిక యొక్క అనుభవం చేసుకుంటు న్నారు. బాప్‌దాదా రెండు రూపాల పిల్లలనూ చూస్తున్నారు. ఈరోజు అమృతవేళ బాప్‌దాదా పిల్లల యొక్క తపస్సు యొక్క ప్రతక్ష స్వరూపాన్ని చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ తమ పురుషార్ధం అనుసరించి తపస్సు చేస్తున్నారు. లక్ష్యం కూడా ఉంది మరియు ఉల్లాసం కూడా ఉంది. అందరు తపస్విలే ఎందుకంటే బ్రాహ్మణజీవితం యొక్క విశేషతయే - తపస్సు. తపస్సు అంటే ఒకని సంలగ్నతలోనే నిమగ్నం అవ్వటం. సఫల తపస్విలు చాలా కొద్దిమంది ఉన్నారు. పురుషార్ధి తపస్వీలు చాలా మంది ఉన్నారు. సఫల తపస్వి యొక్క గుర్తు - వారి ముఖం మరియు చిత్రంలో పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు పవిత్రత యొక్క హోదా స్పష్టంగా అనుభవం అవుతాయి. తపస్సు అంటేనే మనసా, వాచా, కర్మణా, సంబంధసంపర్కాలలో అపవిత్రత అనేది అంశం కూడా వినాశనం అయిపోవాలి, నామరూపాలు సమాప్తి అయిపోవాలి. ఎప్పుడైతే అపవిత్రత సమాప్తి అయిపోతుందో ఈ సమాప్తినే సంపన్నస్థితి అని అంటారు. సఫల తపస్వి అంటే సదా పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు హోదా ప్రతి మాట మరియు కర్మ ద్వారా, దృష్టి మరియు వృత్తి ద్వారా అనుభవం అవుతాయి. పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యమే కాదు. సంపూర్ణ పవిత్రత అంటే సంకల్పంలో కూడా ఏ వికారం తాకకూడదు. ఎలా అయితే బ్రాహ్మణజీవితంలో శారీరక ఆకర్షణ లేదా శారీరక స్పర్శ అపవిత్రతగా భావిస్తారో అదేవిధంగా మనస్సు, బుద్ధిలో ఏ రకమైన వికారం సంకల్పంలో అంశమాత్రంగా ఆకర్షించినా లేదా టచ్ అయినా దానిని కూడా అపవిత్రత అని అంటారు. పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు హోదా కలిగిన ఆత్మలు మనస్సు, బుద్ధి ద్వారా కూడా ఈ చెడుని తాకరు. ఎందుకంటే సఫలతపస్వి అంటే సంపూర్ణ వైష్ణవులు. వైష్ణవులు ఎప్పుడూ చెడు వస్తువులను తాకరు. వారికి స్థూలం కానీ బ్రాహ్మణ వైష్ణవ ఆత్మలైన మీకు సూక్ష్మం. చెడుని తాకకుండా ఉండటమే తపస్సు. చెడుని ధారణ చేయటం అంటే గ్రహించటం అనేది పెద్ద విషయం కానీ సంకల్పంలో కూడా టచ్ అవ్వకూడదు అటువంటి వారినే సత్యమైన వైష్ణవులు అని అంటారు.

కేవలం స్మృతి సమయంలో స్మృతిలో ఉండటాన్ని తపస్సు అని అనరు. తపస్సు అంటే పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు హోదా స్వయం కూడా అనుభవం చేసుకోవాలి మరియు ఇతరులకు కూడా అనుభవం చేయించాలి. సపలతపస్వి అంటే విశేష మహాన్ ఆత్మగా అవ్వటం అని అర్ధం. విశేషాత్మలను లేదా మహాన్‌ఆత్మలను దేశానికి లేదా విశ్వానికి వ్యక్తిత్వం కలిగిన ఆత్మలు అంటారు. పవిత్రత యొక్క వ్యక్తిత్వం అంటే ప్రతి కర్మలో మహానత మరియు విశేషత ఉండాలి. వ్యక్తిత్వం అంటే సదా స్వయం యొక్క మరియు ఇతరుల యొక్క సేవలో సదా బిజీగా ఉండాలి అంటే మీ శక్తి, సమయం, సంకల్పం వ్యర్థంగా పోగొట్టుకోకూడదు, సఫలం చేసుకోవాలి

Created by Universal Document Converter

అటువంటి వారినే వ్యక్తిత్వం కలిగినవారు అని అంటారు. వ్యక్తిత్వంలో ఉండేవారు చిన్నచిన్న విషయాలలో తమ మనస్సు, బుద్ధిని బిజీ చేయరు. కనుక అపవిత్ర విషయాలు శ్రేష్ఠాత్మలైన మీ ముందు చిన్నవా లేదా పెద్దవా? అందువలన తపస్వి అంటే అటువంటి విషయాలు వింటూ కూడా వినకూడదు మరియు చూస్తూ కూడా చూడకూడదు. ఇటువంటి అభ్యాసం చేసారా? ఇటువంటి తపస్సు చేసారా? లేదా అనుకోవటంలేదు కానీ కనిపిస్తున్నాయి, వినిపిస్తున్నాయి అని అనుకుంటున్నారా? ఏ వస్తువులతో అయితే మనకు సంబంధం ఉండదో ఆ వస్తువులను చూస్తూ కూడా చూడనట్లు ఉంటాము కదా! మార్గంలో వెళ్తున్నప్పుడు ఎక్కడైనా ఏవైనా కనిపిస్తే మీకు అవసరం లేని వాటిని చూస్తూ కూడా చూడనట్లు ఉంటారు కదా! మార్గమధ్య దృశ్యాలుగా భావించి దాటేస్తారు కదా? అలాగే ఏ విషయాలైతే వింటున్నారో లేదా చూస్తున్నారో అవి మీకు అవసరం లేకపోతే వింటూ కూడా వినకండి మరియు చూస్తూ కూడా చూడకండి. ఒకవేళ మనస్సు, బుద్ధిలో వీరు ఇలాంటివారు, వారు అలాంటివారు.... అని ధారణ చేస్తే దీనినే చెడుని తాకడం అని అంటారు అంటే సత్యమైన వైష్ణవ స్థితి సంపూర్ణరూపంలో అవ్వలేదు. పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో శాతం తక్కువగా ఉంది అంటే తపస్సు యొక్క శాతం తక్కువగా ఉన్నట్లే. తపస్సు అంటే ఏమిటో అర్థమైందా!

ఈ విధితో మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - తపస్యా సంవత్సరంలో తపస్సు యొక్క ప్రత్యక్షస్వరూపం పవిత్రత యొక్క వ్యక్తిత్వాన్ని అనుభవం చేసుకుంటున్నానా? అని. వ్యక్తిత్వం ఎప్పుడు దాగదు, తప్పక ప్రత్యక్షంగా కనిపిస్తుంది. సాకార బ్రహ్మాబాబాను చూసారు కదా - పవిత్రత యొక్క వ్యక్తిత్వం ఎంత స్పష్టంగా అనుభవం చేసుకునేవారు? అదేవిధంగా తపస్సు యొక్క అనుభవం యొక్క గుర్తులు మీ ద్వారా ఇతరులకు అనుభవం అవ్వాలి; ముఖము మరియు చిత్రం రెండింటి ద్వారా అనుభవం చేయించగలుగుతున్నారా. ఇప్పుడు కూడా కొంతమంది అనుభవం చేసుకుంటున్నారు కూడా! కానీ ఈ అనుభవాన్ని ఇప్పుడింకా స్వయం ద్వారా ఇతరులలో వ్యాపింపచేయండి. ఈరోజు వ్యక్తిత్వం గురించి చెప్పాను, మరోసారి హోదా గురించి చెప్తాను.

అందరు కలయిక జరుపుకునేటందుకు వచ్చారు. బాప్‌దాదా కూడా కలుసు కునేటందుకు మీ వలె వ్యక్త శరీరంలోకి వస్తారు. సమానంగా అవ్వవలసి ఉంటుంది కదా! మీరు సాకారంలో ఉన్నారు కనుక బాబా కూడా సాకారశరీరాన్ని ఆధారం తీసుకోవలసి ఉంటుంది. మీరు వ్యక్తం నుండి అవ్యక్తంగా అవ్వాలా లేదా అవ్యక్తుడిని వ్యక్తంలోకి తీసుకురావాలా? నియమం ఏమి చెప్తుంది? అవ్యక్తంగా అవ్వాలి కదా? మరలా అవ్యక్తుడిని వ్యక్తంలోకి ఎందుకు తీసుకువస్తున్నారు? మీరు కూడా అవ్యక్తంగా అవ్వాల్సినప్పుడు అవ్యక్తుడిని అవ్యక్తంగానే ఉండనివ్వచ్చు కదా! కనుక అవ్యక్త మిలనం యొక్క అనుభూతిని పెంచుకుంటూ వెళ్ళండి. అవ్యక్తుడు కూడా డ్రామానుసారం వ్యక్తంలోకి వచ్చేటందుకు బంధీ అయ్యి ఉన్నారు కానీ సమయానుసారం, పరిస్థితులు ప్రమాణంగా అవ్యక్త కలయిక యొక్క అనుభవం చాలా ఉపయోగపడనున్నది. అందువలన ఈ అనుభవాన్ని ఇంత స్పష్టంగా మరియు సహజంగా చేసుకోండి. సమయానికి ఈ అవ్యక్త కలయిక సాకార కలయిక సమానంగానే అనుభవం అవ్వాలి. అర్థమైందా! ఆ సమయంలో మరలా ఇలా అనకండి - మాకు అవ్యక్తుడిని వ్యక్తంలో కలుసుకునే అలవాటు అని. ఎటువంటి సమయమో అటువంటి కలయిక జరుపుకోగలరా? అర్థమైందా!

Created by Universal Document Converter

ఎవరు, ఎక్కడి నుండి వచ్చినా ఈ సమయంలో అందరు మధువననివాసీలే. లేదా మిమ్మల్ని మీరు మహారాష్ట్ర నివాసీయులుగా, ఒరిస్సా నివాసీయులుగా అనుకుంటున్నారా? వాస్తవానికి మధువననివాసీయులు! సేవార్థం రకరకాల స్థానాలకు వెళ్ళారు. బ్రాహ్మణులు అంటే మధువననివాసీలు. సేవాస్థానానికి వెళ్ళారు కనుక సేవాస్థానాన్ని ఎప్పుడు ఇదే నా స్థానం అని అనుకోకండి. కొంతమంది పిల్లలు వీరిని మార్చండి అని చెప్తే లేదు మమ్మల్ని పంజాబ్‌కి లేదా ఒరిస్సాకే పంపండి అంటారు. అసలు మీ అసలైన స్థానం పంజాబ్, ఒరిస్సాయా లేదా మధువనమా! మరయితే మేము పంజాబ్‌వాళ్ళం కనుక పంజాబే పంపండి, గుజరాత్ వాళ్ళం కనుక గుజరాత్‌కే పంపండి అని ఎందుకంటున్నారు? మారడానికి తయారుగా ఉన్నారా? టీచర్స్ అందరు తయారుగా ఉన్నారా? ఎవరిని ఎక్కడికైనా మార్చవచ్చు తయారేనా? చూడండి, దాదీ అందరికీ కాదు అనే సర్టిఫికెట్ ఇస్తున్నారు. మంచిది, ఇది కూడా ఏప్రియల్‌లో చేస్తాను. మారడానికి తయారుగా ఉన్నవారే మిలనానికి రండి. సెంటర్‌కి వెళ్ళి మరలా ఆలోచిస్తారా వీరు ఏమౌతారు, నేను ఏమౌతాను....? అని. బాప్‌దాదా నుండి తపస్సు యొక్క బహుమతి తీసుకోవాలనుకుంటున్నారా మరియు బాప్‌దాదాకి కూడా తపస్సు యొక్క బహుమతి ఇవ్వాలనుకుంటున్నారా లేక కేవలం తీసుకోవాలనే అనుకుంటున్నారా? అందరు సెంటర్ నుండి సమర్పణ అయ్యి రావాలి. క్రొత్త ఇంటిపై కోరిక ఉందా? శ్రమ చేసి కట్టుకున్నారు కదా! ఎక్కడ నాది అనేది ఉంటుందో అక్కడ తపస్సు అని దేనిని అంటారు? తపస్సు అంటే నీది మరియు నాది అనటం అంటే తపస్సు భంగం అవ్వటం. అర్థమైందా! చిన్నచిన్న టీచర్స్ అయితే ఏమీ పర్వాలేదు ఇక్కడి నుండి అక్కడికి వెళ్తాము అంటారు, పెద్దవారికి కొంచెం ఆలోచించుకోవలసి వస్తుంది. మంచిది - సెంటర్‌కి వచ్చేవారు మా టీచర్ వెళ్ళిపోతారేమో అని ఆలోచిస్తున్నారా? మీరందరు కూడా ఎవరెడీయేనా? ఎవరు ఎక్కడికి వెళ్ళిపోయినా పర్వాలేదా? లేక మాకు ఈ టీచరే కావాలి అంటారా? మాకు ఏ టీచర్ వచ్చినా రాజీ అయిపోతాము అనేవారు చేతులు ఎత్తండి! ఏ టీచర్‌ని పంపినా బాప్‌దాదా బాధ్యత, దాదీదీదీల బాధ్యత అనేవారు చేతులెత్తండి! ఇప్పుడు ఈ టి.వీలో అయితే వచ్చేసింది కదా! అందరి ఫోటో టి.వీలో చూపించండి ఆ తర్వాత చూసుకుంటారు. అంతిమ పరీక్ష యొక్క ప్రశ్నే - నష్టోమోహా స్మృతిస్వరూప. అంతిమపరీక్షకు అందరు తయారవ్వాల్సిందే. రిహార్సల్ చేస్తారు కదా! జోన్‌హెడ్‌ని కూడా మారుస్తాను, పాండవులను కూడా మారుస్తాను. మీదా ఏమిటి? బాప్‌దాదా ఇచ్చారు మరియు బాప్‌దాదా తీసుకున్నారు. మంచిది. అందరు ఎవరెడీయే అందువలన ఇప్పుడు కేవలం చేతులు ఎత్తినందుకు శుభాకాంక్షలు.

నలువైపుల ఉన్న సఫల తపస్వీ ఆత్మలకు, సదా పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో ఉండేవారికి, సదా పవిత్రత యొక్క హోదాలో ఉండేవారికి, సదా సత్యమైన సంపూర్ణవైష్ణవ ఆత్మలకు, సదా సమయ ప్రమాణంగా స్వయాన్ని పరివర్తన చేసుకునే విశ్వపరివర్తకులకు, ఈవిధమైన సదా యోగి, సహజయోగి, స్వతహాయోగి, మహాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# సత్యత యొక్క సభ్యతయే సత్యమైన హోదా .... 11-12-91

**అవ్యక్త బాప్‌దాదా తన యొక్క సత్యమైన మరియు ఉన్నతమైన పిల్లలతో మాట్లాడుతున్నారు-**

ఈరోజు బాప్‌దాదా తన యొక్క శ్రేష్ఠపరివారం అంటే తన యొక్క ఉన్నతకుటుంబీకులను చూస్తున్నారు. మొత్తం కల్పంలో అందరికంటే ఉన్నతమైనవారు శ్రేష్ఠాత్మలైన మీరే. అనాది ఆత్మిక స్వరూపంలో కూడా అందరికంటే శ్రేష్ఠ ఉన్నత ఆత్మలు మరియు ఆది స్వరూపమైన దేవతారూపంలో కూడా ఉన్నతరాజ్యాధికారులు మరియు ఉన్నతకుటుంబీకులు. పూజ్యరూపంలో కూడా దేవాత్మలైన మీకు ఎంత ఉన్నతంగా పూజ జరుగుతూ ఉంది! ఇక ఏ ఇతర ధర్మాత్మకి లేక రాజ్యనేతలకు ఇటువంటి ఉన్నత పూజ జరుగదు. కనుక మూడు రూపాలు అనగా అనాది, ఆది మరియు పూజ్యస్వరూపంలో మీ అంత ఉన్నతులు ఎవరూ లేరు. ఎందుకంటే ఆత్మలైన మీకు పవిత్రతయే ఉన్నత స్థితి. ఇటువంటి సంపూర్ణపవిత్రులుగా కల్పమంతటిలో ఏ ఆత్మ అవ్వలేదు మరియు అవ్వదు. పవిత్రతో యొక్క విశేషత ఇదే. అందువలన కేవలం దేవాత్మల ముందే - మీరు సంపూర్ణనిర్వికారులు అని మహిమ చేస్తారు మరే ఇతర ధర్మాత్మ యొక్క మహిమలో ఇటువంటి మహిమ పాడరు. కేవలం దేవాత్మలకే శ్రేష్ఠకీర్తి అంటే శ్రేష్ఠపవిత్రత యొక్క కీర్తన జరుగుతుంది మరే ఇతర ధర్మంలో కీర్తన జరగదు. పాటల ద్వారా మరియు బాజాల ద్వారా కీర్తన చేసే ఆచారం దేవాత్మలకే ఉంది మరియు సంగమయుగం యొక్క శక్తిస్వరూపానికే ఉంది. సంపూర్ణపవిత్రత యొక్క విధికి సిద్ధి ఇది. అందువలన మీ వంటి ఆత్మికరాయల్టీ ఇక ఏ ఆత్మకీ ఉండదు. కనుక పరిశీలన చేసుకోండి - ఇటువంటి పవిత్రత యొక్క హోదా ఎంత వరకు వచ్చింది? అని. ఆత్మిక హోదా యొక్క అన్నింటికంటే శ్రేష్ఠ గుర్తు - హోదా అంటే సత్యత. ఆత్మ యొక్క అనాది స్వరూపం - సత్యం. సత్యం అంటే అవినాశి మరియు నిజం అని అర్ధం. బాబా యొక్క మహిమలో కూడా విశేషంగా - సత్యం, శివం, సుందరం అని పాడతారు. సత్యమే శివుడు లేదా గాడ్ ఈజ్ ట్రూత్ (సత్యమే భగవంతుడు) అంటారు. బాబా యొక్క మహిమ సత్యం అంటే సత్యతకే ఉంది. ఈవిధమైన రాయల్టీ అంటే రియల్టీ ఉండాలి. సత్యతలో కొద్దిగా కూడా కృత్రిమత్వం లేదా కల్తీ ఉండదు. మాటలో, కర్మలో, సంబంధ,సంపర్కంలో కృత్రిమత్వం లేదా కల్తీ ఉండదు. దీనినే సాధారణ మాటలలో బాప్‌దాదా సత్యత అని అంటారు. ఉన్నత ఆత్మల యొక్క వృత్తి, దృష్టి, మాట మరియు నడవడికలో సత్యత ఒకటే ఉంటుంది. వృత్తిలో ఒక విషయం మరియు మాటలో మరొక కృత్రిమభావం ఉండదు. దీనిని హోదా లేదా సత్యత అని అనరు.

వర్తమాన సమయంలో బాప్‌దాదా పిల్లల యొక్క లీల చూస్తున్నారు కూడా మరియు వింటున్నారు కూడా! కొంతమంది పిల్లలు విషయాలను కలపడంలో మరియు తయారుచేయటంలో చాలా తెలివైనవారు. ఎందుకంటే ద్వాపరయుగం నుండి కృత్రిమమైన మరియు కల్తీ కథలు చాలా విన్నారు. కనుక ఈ బ్రాహ్మణ జీవితంలో కూడా ఆ సంస్కారం ప్రత్యక్షం అయిపోతుంది. ఇలా మంచి రూపంతో విషయాలు తయారుచేస్తున్నారు - అసత్యాన్ని పూర్తిగా సంపూర్ణసత్యంగా చేసేస్తున్నారు మరియు సత్యాన్ని అసత్యంగా రుజువు చేస్తున్నారు. దీనినే అంటారు - లోపల ఒకటి, బయట ఇంకొకటి అని. ఇది హోదాయా? సత్యతా? కాదు కదా? పవిత్రత యొక్క హోదా అంటే సత్యత. ఇదే హోదాకి గుర్తు. ఒకవేళ ఈ గుర్తు లేకపోతే పవిత్రత యొక్క హోదా లేదు లేదా

Created by Universal Document Converter

కొంచెం శాతమే ఉంది, సంపూర్ణంగా లేదు అని అర్థం చేసుకోండి. సత్యతకు రెండవ గుర్తు బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు – సత్యానికి తిరుగు లేదు అని. సత్యమైన ఆత్మలు సదా సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు. సంతోషం అప్పుడప్పుడు తక్కువగా, అప్పుడప్పుడు ఎక్కువగా ఉండదు. రోజురోజుకి ప్రతి సమయం వారికి సంతోషం పెరుగుతూ ఉంటుంది. సత్యతకు గుర్తు – సదా సంతోషంలో నాట్యం చేయటం. హావభావాలు అని చెప్తారు కదా! కనుక హోదా అంటే మనస్సుతో మరియు హావభావాలలో కూడా సదా హర్షితం అని అర్థం. కేవలం బాహ్యంగా హర్షితముఖిగా ఉండటం కాదు, కానీ మనస్సులో కూడా హర్షితంగా ఉండాలి. మనస్సు మరియు ముఖం రెండూ హర్షితంగా ఉండాలి. కొన్నిసార్లు ఇలా కూడా జరుగుతుంది– లోపల మనస్సులో సంతోషం ఉండదు కానీ బయటికి సమయ ప్రమాణంగా సంతోషముఖంతో కనిపిస్తారు. దీనిని అల్పకాలిక హర్షితముఖం అని అంటారు. కానీ హర్షితమనస్సు మరియు హర్షితముఖం అవినాశిగా ఉండాలి. కనుక పవిత్రత యొక్క హోదా మరియు సత్యత అంటే అవినాశిగా మనస్సు మరియు ముఖం హర్షితంగా ఉండాలి. పరిశీలించుకోండి, ఇతరులను పరిశీలించడంలో నిమగ్నం అవ్వటం కాదు, స్వయాన్ని పరిశీలించుకోవాలి. అటువంటి ఉన్నతఆత్మ బాప్‌దాదాకి మరియు సర్వ బ్రాహ్మణపరివారానికి అతి ప్రియంగా ఉంటుంది. సత్యమైన ప్రేమ కలిగిన ఆత్మ యొక్క విశేషత ఏమి ఉంటుంది? ఎందుకంటే ఈనాటి విధివిధానాల ప్రకారం ఎవరు ప్రియంగా అనిపిస్తారో ఆ ప్రేమ వైపు అనుకోన్నప్పటికీ ఆకర్షితం అయిపోతున్నారు. దీనినే మీరు మీ భాషలో తగుల్పాటు అంటారు. ఎందుకంటే ప్రియమైనవారితో తగుల్పాటు ఉంటుంది కదా! కానీ సత్యమైన మరియు ఉన్నతమైన ప్రేమకు గుర్తు–వారు ఎంత ప్రియంగా ఉంటారో అంత అతీతంగా కూడా ఉంటారు. అందువలన వారు స్వయం ఎగ్రస్టా తగుల్పాటులోకి రారు, ఇతరులు వారి తగుల్పాటులోకి రారు. దీనినే సత్యమైన ప్రేమ, సంపూర్ణప్రేమ అంటారు. అటువంటి వారు హర్షితంగా కూడా ఉంటారు, ఆకర్షితంగా కూడా ఉంటారు కానీ హద్దులో ఆకర్షించేవారిగా కాదు కనుక సత్యత మరియు హోదాకి గుర్తు ఏమి అయ్యింది? అతి ప్రియం మరియు అతీతం. హోదా యొక్క మరో విశేషత – ఆ ఆత్మలో ఎప్పుడు ఏరకమైన స్థూలంగా లేదా సూక్ష్మంగా అయినా అడిగే సంస్కారం ఉండదు ఎందుకంటే ఉన్నత ఆత్మ సదా సంపన్నంగా మరియు నిండుగా ఉంటుంది. 1. బాహ్య నిండుతనం అంటే స్థూలవస్తువులతో, స్థూలసాధనాలతో నిండుగా ఉండటం. మరియు 2. మనస్సు యొక్క నిండుతనం. ఎవరైతే మనస్సుతో నిండుగా ఉంటారో వారి దగ్గర స్థూలవస్తువులు, సాధనాలు లేనప్పటికీ మనస్సు నిండుగా ఉన్న కారణంగా వారు ఎప్పుడు స్వయంలో లోటుని అనుభవం చేసుకోరు.లేనివి కూడా ఉన్నట్లుగా అనుభవం చేసుకుంటారు కానీ ఎవరి మనస్సు అయితే నిండుగా ఉండదో ఆ ఆత్మ బయటికి ఎన్ని వస్తువులు మరియు సాధనాలతో నిండుగా ఉన్నా కానీ వారు ఎప్పుడు కూడా తమని తాము నిండుగా భావించరు. అటువంటి ఆత్మ సదా కోరిక కారణంగా "కావాలి, కావాలి" అనే పాట పాడుతూనే ఉంటుంది. ప్రతి విషయంలో ఇది కావాలి, ఇది చేయాలి, ఇది లభించాలి, ఇది మారాలి..... ప్రతి సమయం ఇదే పాట పాడుతూనే ఉంటారు. మనస్సుతో నిండుగా ఉండే ఆత్మ సదా ఇదే పాట పాడుతూ ఉంటుంది అన్నీ పొందాను, అన్ని ప్రాప్తించాయి అని. ఇది ఉండాలి, ఇది చేయాలి, ఇలా కావాలి, కావాలి అనటం కూడా రాయల్‌గా అడుక్కునే సంస్కారం. బేహద్ సేవ గురించి ఇది ఉండాలి, ఇది చేయాలి అనుకోవటం వేరే విషయం కానీ

Created by Universal Document Converter

స్వయం కోసం హద్దులో ప్రాప్తి కోసం కావాలి, కావాలి అనటం రాయల్‌గా అడగటం. పేరు కావాలి, గౌరవం కావాలి, మర్యాద కావాలి, ప్రేమ కావాలి, నన్ను అడగాలి - ఇవన్నీ హద్దులో విషయాలు. రాయల్ ఆత్మలో అడిగే సంస్కారం అంశమాత్రంగా కూడా ఉండదు. హోదా అంటే ఏమిటో అర్ధమైందా?

తపస్యా చార్ట్‌లో వీటన్నింటినీ పరిశీలించుకోవాలి, నేను ఎవరినీ నిందించలేదు, కోప్పడలేదు అని కాదు ఈ అన్ని విషయాలు పరిశీలించుకోవాలి తర్వాత బహుమతి పొందాలి. తపస్సు అంటేనే సంపూర్ణపవిత్రంగా అవ్వటం. పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు పవిత్రత యొక్క హోదా ఎంత వరకు ప్రత్యక్షంలోకి వచ్చింది? అనేది పరిశీలన చేసుకోండి. అటువంటి వారినే తపస్వీరాజ్ అంటారు. రాయల్టీ ఏమిటో అర్ధమైందా?

రాయల్ ఆత్మ యొక్క ముఖం మరియు నడవడిక రెండూ సత్యత యొక్క సభ్యతను అనుభవం చేయిస్తాయి. అలాగే రాయల్ ఆత్మలను సభ్యతాదేవి అంటారు. వారు మాట్లాడటం, చూడటం, నడవటం, తినటం, త్రాగటం, లేవటం, కూర్చోవటం, ప్రతి కర్మలో సభ్యత, సత్యత స్వతహాగా కనిపిస్తాయి. నేను సత్యతను రుజువు చేస్తున్నాను కనుక సభ్యత ఉండదు అనరు. కొంతమంది పిల్లలు అంటున్నారు - మామూలుగా అయితే కోపం రావటంలేదు కానీ ఎవరైనా అసత్యం మాట్లాడితే కోపం వచ్చేస్తుంది అని. వారు అబద్ధం చెప్పారు, మీరు కోపంతో మాట్లాడారు; ఇద్దరిలో ఎవరు సత్యం? సత్యతను రుజువు చేసేవారు సదా సభ్యత కలిగి ఉంటారు. కొంతమంది చాలా చతురంగా - మేము కోప్పడంలేదు కానీ మా మాటే పెద్దది, మా మాటే అలా ఉంటుంది అంటున్నారు. విజ్ఞాన సాధనాల ద్వారా ధ్వనిని తక్కువగా మరియు ఎక్కువగా చేయగలరు కదా మరి శాంతిశక్తి ద్వారా మీ మాట యొక్క వేగాన్ని తక్కువ ఎక్కువలు చేసుకోలేరా? మీ కంటే ఈ టేప్‌రికార్డర్ లేదా మైక్ మంచివి, ధ్వనిని చిన్నదిగా లేదా పెద్దదిగా చేసుకోవచ్చు. కనుక పరిశీలన చేసుకోండి - సత్యతతో పాటు సభ్యత కూడా ఉందా? అని. ఒకవేళ సభ్యత లేకపోతే అది సత్యత కాదు. పవిత్రత యొక్క ఉన్నతస్థితి సదా ప్రత్యక్షరూపంలో కనిపించాలి. లోపల హోదా ఉంది కానీ బయటికి కనిపించదు అనడానికి లేదు ఎందుకంటే లోపల ఉంటే అది తప్పక బయటికి కనిపిస్తుంది. సత్యత యొక్క హోదాను ఎవరు దాయలేరు, దీనిలో గుప్తంగా ఉండకూడదు. కొంతమంది గుప్తపురుషార్ధులం అందువలన గుప్తంగా ఉంటున్నాము అంటున్నారు కానీ సూర్యుడిని ఎవరూ ఎలాగైతే దాయలేరో అదేవిధంగా సత్యత యొక్క సూర్యుడిని కూడా ఎవరూ దాయలేరు. ఏ కారణం లేదా ఏ వ్యక్తి కానీ దాచలేరు. సత్యం సదా సత్యమే. సత్యతాశక్తి అన్నింటికంటే గొప్పది. సత్యం రుజువు చేయటం ద్వారా రుజువు అవ్వదు. సత్యతాశక్తి స్వతహాగానే రుజువు అయ్యే శక్తి కలిగి ఉంటుంది. సత్యతను ఒకవేళ ఎవరైనా రుజువు చేయాలనుకుంటే అది మొండితనం అయిపోతుంది. అందువలన సత్యత స్వయమే రుజువవుతుంది, రుజువు చేయవలసిన అవసరం లేదు. అర్ధమైందా! తపస్యా సంవత్సరంలో ఏమి చూపించాలి? పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు హోదా. మంచిది.

దేశవిదేశాల నుండి పిల్లలందరి యొక్క ఉత్తరాలు, ప్రియస్మృతులు, పురుషార్ధం యొక్క, సేవ యొక్క సమాచారం మరియు మనస్సు యొక్క ఆత్మికసంభాషణ అన్నీ బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటున్నాయి మరియు చేరుకున్నాయి. బాప్‌దాదా పిల్లలందరికీ పదమాపదమ ప్రియస్మృతులు

Created by Universal Document Converter

ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు మొదటి ప్రియస్మృతులు మాకు అనుకోండి. ఎందుకంటే బాప్‌దాదా ప్రియస్మృతులకు బదులు అవ్యక్తరూపంలో ఆ ఘడియలోనే ఇచ్చేస్తారు. అయినప్పటికీ సాకారవిధితో స్వయం కూడా సాకారంలో ఉత్తరాలు వ్రాస్తున్నారు మరియు ప్రియస్మృతులు పంపిస్తున్నారు కనుక బాప్‌దాదా కూడా సాకారవిధి ప్రమాణంగా సాకారరూపంలో కూడా బదులుగా ప్రియస్మృతులు ఇస్తున్నారు. బాప్‌దాదాకి తెలుసు - నలువైపుల తపస్సు యొక్క ఉత్సాహ,ఉల్లాసాలు మరియు మనస్సు యొక్క తరంగాల ద్వారా సేవ మంచిగా ఉంది మరియు ఉంటుంది. ఇప్పుడు ఇక ముందు కూడా చాలా గుహ్య,రహస్యయుక్త విషయాలను ఎదురుగా పెట్టుకుని పురుషార్థాన్ని, సేవను లోతుగా మరియు గొప్పగా చేసుకుంటూ వెళ్ళండి. పిల్లలందరికీ, ఎదురుగా కూర్చున్నవారు లేదా ఆకారిరూపం ద్వారా బాబాకి ఎదురుగా ఉన్నవారు, ఇలా ఎదురుగా ఉన్న అందరికీ అంటే సదా వెంట ఉండేవారి నయనాలలో, ముఖంలో, మనస్సులో సదా పిల్లలకు బాబా మరియు బాబాకి పిల్లలు ఉన్నారు.

**ఇలా సదా స్మృతిలో ఇమిడి ఉండే శ్రేష్ఠాత్మలకు, సదా పవిత్రత యొక్క రియల్టీ మరియు రాయల్టీలో ఉండే ఆత్మలకు, సదా మనస్సు ద్వారా సంపన్నంగా, నిండుగా ఉండే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రతి కర్మలో నిజాయితీని ప్రయోగించడమే - తపస్సు....18-12-91

అవ్యక్త బాప్‌దాదా తన యొక్క నిజాయితి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తపస్వికుమారులు మరియు తపస్వికుమారీలలో తపస్సు యొక్క విశేషగుర్తును చూస్తున్నారు. తపస్వీ ఆత్మ యొక్క విశేష గుర్తులు ఇంతకుముందు కూడా చెప్పాను, ఈరోజు మరిన్ని విశేషతలు చెప్తున్నాను. తపస్వీ ఆత్మ అంటే సదా నిజాయితీగా ఉండే ఆత్మ. నిజాయితీయే తపస్విల విశేషత. నిజాయితి ఆత్మ ప్రతి కర్మలో, శ్రీమతంలో నడవటంలో నిజాయితిగా ఉంటారు. నిజాయితి అంటే విశ్వాసపాత్రులు మరియు నమ్మకదారులు. శ్రీమతంపై నడిచే నిజాయితి అంటే విశ్వాసపాత్రత. నిజాయితి ఆత్మ స్వతహాగానే ప్రతి అడుగు శ్రీమతం యొక్క సైగ ప్రమాణంగా వేస్తుంది. వారి ప్రతి అడుగు స్వతహాగానే శ్రీమతం యొక్క సైగపైనే పడుతుంది. విజ్ఞానశక్తి ద్వారా కొన్ని వస్తువులు సైగ ద్వారా స్వతహాగానే నడుస్తాయి, నడిపించవలసిన అవసరం ఉండదు, కరెంట్ ద్వారా అయినా లేదా తరంగాల ద్వారా అయినా స్విచ్ ఆన్ చేయగానే నడుస్తూ ఉంటాయి. కానీ విజ్ఞానశక్తి వినాశి అయిన కారణంగా అల్పకాలికంగా నడుస్తుంది. అవినాశి బాబా యొక్క శాంతిశక్తి ద్వారా ఈ బ్రాహ్మణజీవితంలో సదా మరియు స్వతహాగానే సహజంగా నడుస్తూ ఉంటారు. బ్రాహ్మణజన్మ తీసుకుంటూనే దివ్యబుద్ధిలో బాప్‌దాదా శ్రీమతాన్ని నింపారు. నిజాయితీ ఆత్మ స్వతహాగానే ఆ శ్రీమతం యొక్క సైగ ద్వారా నడుస్తూ ఉంటుంది. నిజాయితి యొక్క మొదటి గుర్తు - ప్రతి సెకను, ప్రతి అడుగు శ్రీమతంపై ఖచ్చితంగా నడవటం.

Created by Universal Document Converter

నడవడం అయితే అందరు నడుస్తున్నారు కానీ నడవటంలో కూడా రకరకాలైన భిన్నత ఉంటుంది. కొంతమంది సహజంగా మరియు తీవ్రవేగంతో నడుస్తున్నారు ఎందుకంటే ఆ ఆత్మకు శ్రీమతం సదా స్పష్టంగా స్మృతిలో ఉన్న కారణంగా సమర్ధంగా ఉంటుంది. ఇదే నెంబర్‌వన్ నిజాయితి. నెంబర్‌వన్ ఆత్మకి ఆలోచించవలసిన అవసరం ఉండదు - ఇది శ్రీమతమా, కాదా, ఇది తప్పా, ఇది ఒప్పా అని ఎందుకంటే స్పష్టంగా ఉంటుంది. ఇతరాత్మలకు స్పష్టంగా లేని కారణంగా కొన్నిసార్లు ఆలోచించవలసి ఉంటుంది. అందువలన వేగం తీవ్రం నుండి మధ్యమం అయిపోతుంది. వెనువెంట కొంతమంది ఆలోచిస్తున్నారు, కొంతమంది అలసిపోతున్నారు. నడవడం అందరు నడుస్తున్నారు కానీ ఆలోచించేవారు మరియు అలసిపోయేవారు రెండవనెంబర్ అయిపోతున్నారు. ఎందుకు అలసిపోతున్నారు? నడుస్తూ, నడుస్తూ శ్రీమతం యొక్క సైగలలో మన్మతం, పరమతం కలిపేస్తున్నారు. అందువలనే స్పష్ట మరియు నేరుగా ఉన్న మార్గం నుండి భ్రమించి వంకరటింకర దారుల్లోకి వెళ్ళిపోతున్నారు. ఫలితంలో మరలా తిరిగి రావలిసే ఉంటుంది. ఎందుకంటే గమ్యానికి స్పష్టమైన నేరుగా ఉన్న సహజ మార్గం ఒక్కటే. తిన్నగా ఉన్నదానిని వంకరగా చేసుకుంటున్నారు. కనుక మీరే ఆలోచించుకోండి - వంకరగా నడిచేవారు ఎంత వరకు నడుస్తారు మరియు ఏ వేగంతో నడుస్తారు? మరియు పరిణామం ఎలా ఉంటుంది? అలసిపోతారు మరియు నిరాశ అయ్యి తిరిగి వస్తారు. అందువలన రెండవ నెంబర్ అయిపోతున్నారు. అనేక సెకనులు పోగొట్టుకున్నారు, అనేక శ్వాసలు పోగొట్టుకున్నారు, అనేక శక్తులు పోగొట్టుకున్నారు అందువలనే రెండవ నెంబర్ అయిపోయారు. మేము నడుస్తున్నాము కదా అని కేవలం దీనిలో సంతోషపడిపోకండి కానీ మీ నడక మరియు వేగం రెండింటినీ పరిశీలించుకోండి. కనుక నిజాయితీ అని దేనిని అంటారో అర్ధమైందా?

నిజాయితి ఆత్మ యొక్క మరో గుర్తు - వారు ఎప్పుడూ ఏ ఖజానాను వ్యర్ధం చేయరు. కేవలం స్థూలధనం లేదా ఖజానా విషయమే కాదు కానీ మీకు ఇంకా అనేక ఖజానాలు లభించాయి. నిజాయితి ఆత్మ సంగమయుగి సమయం యొక్క ఖజానాను ఒక సెకను కూడా వ్యర్ధం చేయరు. ఎందుకంటే సంగమయుగం యొక్క ఒక సెకను, ఒక సంవత్సరం కంటే ఎక్కువ. ఎలా అయితే బీద ఆత్మ యొక్క స్థూలధనం 8 అణాలు, 800 తో సమానం; ఎందుకంటే ఆ 8 అణాలలో ఉన్న సత్యమైన మనస్సు యొక్క భావన 800 కంటే ఎక్కువ. అదేవిధంగా సంగమయుగం యొక్క ఒక సెకను ఇంత గొప్పది. ఎందుకంటే ఒక్క సెకనులో కోట్లు జమ చేసుకోవచ్చు. సెకను పోగొట్టుకున్నారు అంటే కోట్లు సంపాదించుకునే సమయాన్ని పోగొట్టుకున్నట్లు. అదేవిధంగా సంకల్ప ఖజానా, జ్ఞానధనం యొక్క ఖజానా, సర్వశక్తుల యొక్క ఖజానా, సర్వగుణాల యొక్క ఖజానా దేనినీ వ్యర్ధం చేయరు. సర్వశక్తులను, సర్వగుణాలను లేదా జ్ఞానాన్ని స్వయం పట్ల లేదా సర్వుల పట్ల కార్యంలో ఉపయోగించకపోతే దానిని కూడా వ్యర్ధం అని అంటారు. దాత అయితే ఇచ్చారు కానీ తీసుకునేవారు ధారణ చేయలేదు అంటే వ్యర్ధం అయిపోయినట్లే కదా! నిజాయితీగా ఉండేవారు కేవలం ధనాన్ని సంపాదించుకుని ఉంచుకోరు. నిజాయితికి గుర్తు - ఖజానాలను పెంచుకోవటం. పెంచుకునే సాధనమే కార్యంలో ఉపయోగించటం. జ్ఞానధనాన్ని కూడా సమయానుసారం సర్వాత్మల పట్ల లేక స్వఉన్నతి పట్ల ఉపయోగించకపోతే ఖజానా ఎప్పటికీ పెరగదు. నిజాయితీ గల మేనేజర్ లేదా డైరెక్టర్ అని ఎవరిని అంటారంటే ఏ కార్యంలోనైనా లాభం చూపించేవారిని, వృద్ధి చూపించేవారిని

Created by Universal Document Converter

అంటారు. అలాగే సంకల్ప ఖజానాను, గుణాలను, శక్తులను కార్యంలో ఉపయోగించి లాభం చూపించేవారా లేక వ్యర్థం చేసేవారా? నిజాయితికి గుర్తు - వ్యర్థం చేయకూడదు, లాభం చూపించాలి. మీ తనువు, మనస్సు మరియు స్థూలధనం - ఈ మూడు బాబా ఇచ్చిన ఖజానాలు. మీరందరు తనువు, మనస్సు, ధనం లేదా వస్తువులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ అర్పణ చేసేసారు. సంకల్పం చేసారు - అన్నీ నీవే అని. కొద్దిగా ధనం నాది, కొద్దిగా ధనం బాబాది, ఇలా కొంచెం ధనాన్ని చాటుగా, జేబుఖర్చుకోసం కొంచెం, జీవితం కోసం కొంచెం దాచి ఉంచారా? జీవితకాలం కొరకు దాచి ఉంచుకోవటం తెలివా! ఎంతగా నాది, నాది అనేది ఉంటుందో అంతగానే అక్కడ చాలా విషయాలు వలయంగా అయిపోతాయి. ఎందుకంటే వాటిని దాచుకోవలసి ఉంటుంది కదా! భక్తిమార్గం వారు కూడా అనుకుంటారు - ఈ నాది, నాది అనేది ఒక వలయం లాంటిది అని. అందువలనే ఎప్పుడైతే అన్నీ నీవే అని అన్నారో ఏవైనా కానీ తనువు, మనస్సు, ధనం, వస్తువులు అన్నీ, కేవలం ధనమే కాదు, వస్తువులు కూడా ధనమే ఎందుకంటే వస్తువులు దేని వలన వస్తాయి? ధనంతోనే తయారవుతాయి కదా! కనుక ఏ వస్తువైనా, స్థూలధనం అయినా, మనస్సు యొక్క సంకల్పం అయినా మరియు తనువుతో వ్యర్థకర్మ చేసినా లేదా తనువు ద్వారా వ్యర్థంగా సమయాన్ని పోగొట్టినా, ఇది కూడా వ్యర్థంలో లెక్కించబడుతుంది. నిజాయితి ఆత్మ తనువుని కూడా వ్యర్థం వైపు ఉపయోగించదు. ఎక్కడ ఉంటున్నా కానీ అంటే కుటుంబంలో వారైనా, సెంటర్‌లో వారైనా, మధువనంవారైనా అందరి తనువు, మనస్సు, ధనాలు బాబావా లేక కుటుంబంలో వారు మేము సమర్పణ అవ్వలేదు కదా కనుక మావి అనుకుంటున్నారా! ఇవన్నీ బాబా ఇచ్చిన తాకట్టు వస్తువులు. నిజాయితి అంటే తాకట్టు వస్తువులలో ఎప్పుడు కూడా నమ్మకద్రోహం చేయకూడదు. వ్యర్థం చేయటం అంటే తాకట్టువస్తువులను నమ్మకద్రోహం చేసి నాదిగా భావించటం. నిజాయితి ఆత్మ ఎప్పుడు కూడా తాకట్టు వస్తువులను నమ్మకద్రోహం చేయదు. చిన్న వస్తువుని కూడా వ్యర్థం చేయరు. కొన్నిసార్లు మీ బుద్ధి యొక్క సోమరితనం కారణంగా లేదా శరీరం ద్వారా కార్యంలో సోమరితనం కారణంగా చిన్నచిన్న వస్తువులు వ్యర్థం కూడా అవుతున్నాయి. నేను ఇది కావాలని చేయలేదు, అలా అయిపోయింది అంతే అంటారు, అదే సోమరితనం. బుద్ధి యొక్క సోమరితనం అయినా లేదా శారీరక శ్రమ విషయంలో సోమరితనం అయినా రెండు రకాల సోమరితనం వ్యర్థం చేయిస్తుంది. కనుక వ్యర్థం చేయకూడదు. ఒకటికి పదిరెట్లు పెంచుకోవాలే కానీ వ్యర్థం చేయకూడదు. దీనినే బాప్‌దాదా సదా ఒక స్లోగన్‌లో చెప్తారు - తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలితం. ఇది పెంచుకోవటం మరియు అది పోగొట్టుకోవటం. నిజాయితి అంటే తనువు, మనస్సు, ధనాలను సదా సఫలం చేసుకునేవారు. నిజాయితి ఆత్మకు గుర్తు ఇదే. తపస్వి అంటే నిజాయితి యొక్క ఈ విశేషతలన్నింటినీ ప్రతి కర్మలో ప్రయోగించాలి. అన్నీ ఉన్నాయి, అన్నీ తెలుసు అనకూడదు; తపస్సు లేదా యోగం యొక్క అర్థమే ప్రయోగంలోకి తీసుకురావటం. ఈ విశేషతలను ప్రయోగంలోకి తీసుకురాకపోతే ప్రయోగి కాకపోతే యోగిగా కూడా కాలేరు. ఈ అన్ని ఖజానాలను బాప్‌దాదా ప్రయోగం చేసేటందుకు ఇచ్చారు. మరియు ఎంతగా ప్రయోగి అవుతారో ప్రయోగికి గుర్తు - ప్రగతి (ఉన్నతి). ఒకవేళ ప్రగతి జరగటంలేదు అంటే ప్రయోగిగా అవ్వలేనట్లే. కొంతమంది ఆత్మలు లోపల అనుకుంటున్నారు - ముందుకి వెళ్ళటంలేదు, వెనుకకి వెళ్ళటంలేదు, ఎలా ఉన్నాము అలాగే ఉన్నాము. మరి కొంతమంది

Created by Universal Document Converter

అంటున్నారు – మొదట్లో చాలా మంచిగా ఉండేవారము, చాలా నషా ఉండేది, ఇప్పుడు నషా తగ్గిపోయింది అని. అంటే ప్రగతి అయ్యిందా లేక ఏమయ్యింది? ఎగిరేకళ అయ్యిందా లేక ఆగిపోయేకళ అయ్యిందా? కనుక ప్రయోగిగా అవ్వండి. నిజాయితీ అంటే ప్రగతిని పొందే ప్రయోగులు. ఈవిధమైన ప్రయోగి అయ్యారా లేదా ఖజానాలు లోపలే ఉండాలని లోపలే ఉంచుకుంటున్నారా? ఇలా నిజాయితీగా ఉన్నారా?

ఎవరైతే నిజాయితిగా ఉంటారో వారిపై బాబాకి మరియు పరివారానికి కూడా స్వతహాగానే మనస్సు యొక్క ప్రేమ మరియు విశ్వాసం ఉంటుంది. విశ్వాసం కారణంగా అధికారం అంతా వారికే ఇస్తారు. నిజాయితి ఆత్మకు స్వతహాగానే బాబా యొక్క మరియు పరివారం యొక్క ప్రేమ అనుభవం అవుతుంది. పెద్దవారికి, చిన్నవారికి, సమానమైనవారికి విశ్వాసపాత్రులుగా అనుభవం అవుతారు. ఇలా ప్రేమకు పాత్రులుగా లేదా విశ్వాసపాత్రులుగా ఎంత వరకు అయ్యారు? ఇది కూడా పరిశీలించుకోండి. ఈ కారణంగా నాపై విశ్వాసం లేదు అని మిమ్మల్ని మీరు నడిపించుకోకండి, నేను విశ్వాసపాత్రునిగా ఏవిధంగా అవ్వాలి అని మిమ్మల్ని మీరు పాత్రులుగా చేసుకోండి. కొన్నిసార్లు అయితే అంటున్నారు – నేనైతే మంచివాడినే కానీ నాపై విశ్వాసం లేదు అని. మరలా దానికి చాలా పెద్ద పెద్ద కారణాలు చెప్తారు. అనేక కారణాలు చెప్తారు మరియు అనేక కారణాలు తయారుచేస్తారు కూడా! కానీ బుద్ధి యొక్క మరియు మనస్సు యొక్క నిజాయితి కూడా ఉండాలి. లేకపోతే బుద్ధితో చాలా అలజడి చేస్తారు. కనుక మనస్సు యొక్క నిజాయితి మరియు బుద్ధి యొక్క నిజాయితి కూడా ఉండాలి. ఒకవేళ అన్ని రకాలైన నిజాయితి మీలో ఉంటే ఆ నిజాయితి అనేది మీపై నమ్మకం లేనివారిని కూడా ఈరోజు కాకపోతే రేపైనా విశ్వాసంలోకి తీసుకువస్తుంది. అంటారు కదా – సత్యమైన నావ కదులుతుంది కానీ మునగదు. అలాగే విశ్వాసమనే నావ సత్యంగా, నిజాయితిగా ఉంటే కదులుతుంది కానీ అవిశ్వాసపాత్రంగా అవ్వదు అంటే మునగదు. అందువలన సత్యత యొక్క ధైర్యంతో విశ్వాసపాత్రులు కాగలరు. మొదటే చెప్పాను కదా – సత్యతను రుజువు చేయవలసిన అవసరం లేదు అని. సత్యం స్వయమే రుజువవుతుంది. రుజువు చేయకండి, సిద్ధిస్వరూపంగా అయిపోండి. సమయం యొక్క వేగాన్ని అనుసరించి ఇప్పుడు తపస్సు యొక్క అడుగుని సహజంగా మరియు తీవ్రవేగంతో ముందుకు వేయండి. తపస్యా సంవత్సరంలో ఏమి చేయాలో అర్థమైందా? ఇప్పుడింకా కొంచెం సమయం ఉంది. ఈ అన్ని విధులను స్వయంలో ధారణ చేసి సిద్ధిస్వరూపంగా అవ్వండి. మంచిది.

సర్వ నిజాయితి ఆత్మలకు, సదా సర్వ ఖజానాలను కార్యంలోకి తీసుకువచ్చి ముందుకు వెళ్ళే ఆత్మలకు, సదా తనువు, మనస్సు, ధనాలను యదార్థవిధి ద్వారా కార్యంలో ఉపయోగించే ఆత్మలకు, సదా స్వయాన్ని విశ్వాసము మరియు ప్రేమకు పాత్రులుగా చేసుకునే ఆత్మలకు, సదా వ్యర్థాన్ని సమర్థంలోకి పరివర్తన చేసే శ్రేష్టాత్మలకు, దేశవిదేశాలలో దూరంగా కూర్చున్నప్పటికీ సమీపంగా సమ్ముఖంగా కూర్చున్న ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# యదార్థచార్ట్ యొక్క అర్థం - ప్రగతి మరియు పరివర్తన .... 31-12-91

## క్రొత్తసంవత్సరం సంధర్భంగా బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు బాప్‌దాదా తన నవనిర్మాత పిల్లలను చూస్తున్నారు. ఈరోజు క్రొత్త సంవత్సరం యొక్క ప్రారంభాన్ని ప్రపంచంలో నలువైపుల జరుపుకుంటున్నారు. కానీ వారు క్రొత్త సంవత్సరం జరుపుకుంటున్నారు మరియు బ్రాహ్మణాత్మలైన మీరు సంగమయుగంలో ప్రతి రోజు క్రొత్తదిగా భావించి జరుపుకుంటూ ఉంటారు. వారు ఒక రోజే జరుపుకుంటారు కానీ మీరు ప్రతి రోజు క్రొత్తదిగా అనుభవం చేసుకుంటున్నారు. అది హద్దు సంవత్సర చక్రం కానీ ఇది బేహద్ సృష్టిచక్రంలో క్రొత్త సంగమయుగం. అన్ని యుగాల కంటే సంగమయుగం క్రొత్తదనాన్ని తీసుకువచ్చే యుగం. సంగమయుగి బ్రాహ్మణజీవితం క్రొత్తజీవితం అని మీరందరు అనుభవం చేసుకుంటున్నారు కదా! క్రొత్త జ్ఞానం ద్వారా క్రొత్త వృత్తి, క్రొత్త దృష్టి మరియు క్రొత్త సృష్టిలోకి వచ్చారు. రాత్రి, పగలు, ప్రతి సమయం, ప్రతి సెకను క్రొత్తదిగా అనిపిస్తుంది. సంబంధాలు కూడా ఎంత క్రొత్తగా అయ్యాయి! పాత సంబంధాలు మరియు బ్రాహ్మణసంబంధాలలో ఎంత తేడా ఉంది! పాత సంబంధాల జాబితాను స్మృతిలోకి తెచ్చుకోండి ఎంత పెద్దది ఉంటుంది! కానీ సంగమయుగి క్రొత్తయుగం యొక్క క్రొత్త సంబంధాలు ఎన్ని ? పెద్ద లిస్ట్ ఉందా? బాప్‌దాదా మరియు సోదరీ, సోదరులు అంతే, ఎంత నిస్వార్ధప్రేమతో కూడిన సంబంధం. అవి అనేక స్వార్ధ సంబంధాలు. కనుక క్రొత్తయుగం మరియు చిన్న బ్రాహ్మణ ప్రపంచమే చాలా ప్రియమైనది.

ప్రపంచంవారు ఒకరోజే ఒకరికొకరు శుభాకాంక్షలు ఇచ్చుకుంటారు మరియు మీరేమి చేస్తున్నారు? బాప్‌దాదా ఏమి చేస్తారు? ప్రతి సెకను, ప్రతి సమయం, ప్రతి ఆత్మ పట్ల శుభబావన, శుభకామన అనే శుభాకాంక్షలు ఇస్తారు. ఎప్పుడైనా ఎవరికైనా ఏదైనా ఉత్సవం యొక్క శుభాకాంక్షలు ఇచ్చే సమయంలో ఏమంటారు? సంతోషంగా ఉండండి, సుఖీగా ఉండండి, శక్తిశాలిగా ఉండండి, ఆరోగ్యంగా ఉండండి అంటారు. మరి మీరు ప్రతి సమయం ఏ సేవ చేస్తున్నారు? ఆత్మలకు క్రొత్త జీవితాన్ని ఇస్తున్నారు. మీ అందరికీ కూడా బాప్‌దాదా క్రొత్తజీవితాన్ని ఇచ్చారు కదా! మరియు ఈ క్రొత్తజీవితంలో శుభాకాంక్షలన్నీ సదాకాలికంగా లభిస్తాయి. మీ వంటి అదృష్టవంతులు, సంతోష ఖజానాతో సంపన్నులు, సదా సుఖీగా మరెవరైనా ఉంటారా? ఈ నవీనత యొక్క విశేషత మీ దేవతాజీవితంలో కూడాఉండదు. ప్రతి సమయం స్వతహాగానే బాప్‌దాదా ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు, గ్రీటింగ్స్ లభిస్తూనే ఉంటాయి. ప్రపంచంవారు నాట్యం చేస్తారు, పాడతారు, కొంచెం తింటారు. మరి మీరేమి చేస్తున్నారు? ప్రతి సెకను నాట్యం చేస్తూ, పాడుతూ ఉంటున్నారు మరియు ప్రతి రోజు బ్రహ్మాభోజనం తింటున్నారు. ప్రజలు ఎక్కువగా పార్టీలు పెట్టుకుంటారు కానీ మీకు సదా సంఘటన యొక్క పార్టీలు ఉంటాయి. పార్టీలలో కలయిక ఉంటుంది కదా! బ్రాహ్మణాత్మలైన మీకు అమృతవేళ నుండి పార్టీ మొదలవుతుంది. మొదట బాప్‌దాదాతో జరుపుకుంటారు, ఒకనితోనే అనేక సంబంధాలు మరియు స్వరూపాలతో జరుపుకుంటారు. తర్వాత పరస్పరం కలుసుకుంటారు, బ్రాహ్మణులైన మీరు క్లాస్ చేసుకునే సమయంలో సంఘటనగా కలుసుకుంటారు కదా మరియు మురళి వింటూ-వింటూ నాట్యం చేస్తారు మరియు పాడతారు. ప్రతి సమయం ఉత్సాహంతో నిండిన జీవితంతో ఎగురుతూ ఉంటున్నారు.

Created by Universal Document Converter

బ్రాహ్మణజీవితం యొక్క శ్వాసయే – ఉత్సాహం. ఒకవేళ ఉత్సాహం తక్కువ అయితే బ్రాహ్మణజీవితంలో జీవించే మజాయే ఉండదు. ఎలా అయితే శరీరంలో కూడ శ్వాస యొక్క వేగం యదార్థంగా నడిస్తేనే మంచి ఆరోగ్యవంతులు అంటారు, ఒకవేళ అప్పుడప్పుడు వేగంగా, అప్పుడప్పుడు నెమ్మదిగా అయిపోతే ఆరోగ్యవంతులు అనరు. అదేవిధంగా బ్రాహ్మణజీవితం అంటే ఉత్సాహం, నిరాశ అనేది లేదు. సర్వఆశలను పూర్తి చేసే బాబా వారిగా అయిపోయారు ఇక నిరాశ ఎక్కడి నుండి వస్తుంది? నిరాశావాదులను ఆశావాదులుగా చేయటమే మీ వృత్తి, ఇదే సేవ కదా! ఇదైతే హద్దు యొక్క చక్రం ప్రకారం మీరు కూడా ఈరోజుకి గొప్పతనం ఇస్తున్నారు కానీ వాస్తవానికి బ్రాహ్మణాత్మలైన మీ అందరికీ సంగమయుగమే నవీన యుగం. క్రొత్తప్రపంచాన్ని కూడా ఆ సమయంలోనే తయారుచేస్తున్నారు. క్రొత్తప్రపంచం యొక్క జ్ఞానం ఈ సమయంలోనే మీకు ఉంటుంది. క్రొత్తప్రపంచంలో ఇక క్రొత్తది – పాతది అనే జ్ఞానం ఉండదు. క్రొత్తయుగంలో క్రొత్తప్రపంచ స్థాపన చేస్తున్నారు.

అందరు తపస్యాసంవత్సరంలో తపస్సు ద్వారా స్వయంలో అలౌకిక నవీనతను తీసుకువచ్చారా? లేక ఆ పాత నడవడికే ఉందా? ఏది పాత నడవడిక? యోగం బావుంది, అనుభవాలు కూడా మంచిగా అవుతున్నాయి, ముందుకి కూడా వెళ్తున్నాం, ధారణలో కూడా చాలా తేడా వచ్చింది, ధ్యాస కూడా చాలా బావుంది, సేవలో వృద్ధి కూడా బావుంది కానీ, కానీ... అనే తోక వస్తుంది. అప్పుడప్పుడు అలా అయిపోతుంది అంటున్నారు. ఈ అప్పుడప్పుడు అనే తోక ఎప్పటికి సమాప్తి చేస్తారు? తపస్యా సంవత్సరంలో ఇదే క్రొత్తతనం తీసుకురండి. పురుషార్థం లేదా సేవాసఫలత యొక్క, సంతుష్టత యొక్క శాతం అప్పుడప్పుడు ఉన్నతంగా, అప్పుడప్పుడు నీచంగా ఉంటుంది కానీ దీనిలో సదా శ్రేష్ఠశాతం యొక్క క్రొత్తదనాన్ని తీసుకురండి. ఈరోజుల్లో వైద్యులు ఎక్కువగా ఏమి పరిశీలిస్తున్నారు? ఈరోజుల్లో అన్నింటికంటే ఎక్కువగా బ్లడ్‌ప్రెషర్ (బి.పి)ని పరిశీలిస్తున్నారు. ఈ రక్తపోటు అప్పుడప్పుడు చాలా ఉన్నతంగా, అప్పుడప్పుడు క్రిందికి వచ్చేస్తే ఏమౌతుంది? అదేవిధంగా బాప్‌దాదా పురుషార్థం యొక్క ప్రెషర్‌ని చూస్తున్నారు. చాలా మంచిగా ఉంది కానీ అప్పుడప్పుడు పైకిక్రిందకి అవుతుంది. అప్పుడప్పుడు అనే మాటను సమాప్తి చేయండి. ఇప్పుడు అందరు బహుమతి తీసుకోవడానికి తయారవుతున్నారు కదా? ఈ సభ అంతటిలో మేము బహుమతి తీసుకోవడానికి పాత్రులం అని ఎవరనుకుంటున్నారు? అప్పుడప్పుడు అనేవారు బహుమతి తీసుకుంటారా? బహుమతి తీసుకునే ముందు ఒక విశేషత చూసుకోండి – ఈ ఆరు నెలల్లో మూడు రకాలైన సంతుష్టత ఉందా? మొదట స్వయం సాక్షి అయ్యి మీ చార్ట్‌ని పరిశీలించుకోండి – 1. స్వయం యొక్క చార్ట్‌తో, సత్యమైన మనస్సుతో, సత్యమైన హృదయంతో స్వయం సంతుష్టంగా ఉన్నానా? 2. ఏ విధిపూర్వకంగా బాప్‌దాదా స్మృతి యొక్క శాతం కోరుకుంటున్నారో ఆ విధిపూర్వకంగా మనసా–వాచా–కర్మణా మరియు సంపర్కంలో సంపూర్ణచార్ట్ ఉందా? అంటే బాబా కూడా సంతుష్టం అవ్వాలి. 3. బ్రాహ్మణపరివారం మన శ్రేష్ఠ యోగిజీవితంతో సంతుష్టంగా ఉన్నారా? కనుక మూడు రకాలైన సంతుష్టతను అనుభవం చేసుకోవటం అంటే బహుమతి యోగ్యంగా అవ్వటం. విధిపూర్వక ఆజ్ఞాకారి అయ్యి చార్ట్ పెట్టుకునే ఆజ్ఞను పాటించారా? అటువంటి ఆజ్ఞాకారికి కూడా మార్కులు లభిస్తాయి. కానీ సంపూర్ణపాస్ మార్కులు ఎవరికి వస్తాయంటే – ఆజ్ఞాకారి అయ్యి చార్ట్ పెట్టుకోవటంతో పాటు [illegible] పురుషార్థం యొక్క విధి

Created by Universal Document Converter

మరియు వృద్ధి యొక్క మార్కులు కూడా తీసుకోవాలి. ఎవరైతే ఈ నియమాన్ని పాలన చేసారో, ఖచ్చితంగా చార్ట్ వ్రాసారో వారు కూడా బాప్‌దాదా నుండి, బ్రాహ్మణపరివారం నుండి అభినందనలు తీసుకోవడానికి పాత్రులే. కానీ బహుమతి తీసుకోవడానికి యోగ్యులు ఎవరంటే - సర్వ సంతుష్టత యొక్క శుభాకాంక్షలు తీసుకునేవారే పాత్రులు. యదార్ధ తపస్సుకి గుర్తు - కర్మ, సంబంధం మరియు సంస్కారం మూడింటిలో నవీనత యొక్క విశేషత స్వయం కూడా అనుభవం చేసుకోవాలి మరియు ఇతరులకు కూడా అనుభవం అవ్వాలి. యదార్ధచార్ట్ యొక్క అర్ధం - ప్రతి సబ్జక్టులో ఉన్నతి అనుభవం అవ్వాలి, పరివర్తన అనుభవం అవ్వాలి. వ్యక్తుల ద్వారా లేదా ప్రకృతి ద్వారా, మాయ ద్వారా పరిస్థితులు ఈ బ్రాహ్మణజీవితంలో వస్తూనే ఉంటాయి. కానీ స్వస్థితి యొక్క శక్తి పరిస్థితి యొక్క ప్రభావాన్ని ఎలా సమాప్తి చేయాలంటే మనోరంజన దృశ్యం ఒకటి వచ్చింది మరియు వెళ్ళిపోయింది అని. సంకల్పంలో కూడా పరిస్థితి యొక్క అలజడి అనుభవం కాకూడదు. స్మృతియాత్ర సహజంగా కూడా ఉండాలి మరియు శక్తిశాలిగా కూడా ఉండాలి. శక్తిశాలి స్మృతి ఒకే సమయంలో డబల్ అనుభవం చేయిస్తుంది - ఒకవైపు స్మృతి అగ్ని అయ్యి భస్మం చేసే కార్యం చేస్తుంది, పరివర్తన చేసే పని చేస్తుంది మరియు రెండవవైపు సంతోషం మరియు తేలికతనాన్ని అనుభవం చేయిస్తుంది. ఇటువంటి విధిపూర్తక శక్తిశాలి స్మృతినే యదార్ధస్మృతి అని అంటారు. అయినా కానీ బాప్‌దాదా పిల్లల యొక్క ఉల్లాసం మరియు సంలగ్నత చూసి సంతోషిస్తున్నారు. ఎక్కువమందికి లక్ష్యం మంచిగా స్మృతిలో ఉంది. స్మృతిలో మంచి నెంబర్ తీసుకున్నారు. స్మృతితో పాటు సమర్ధతలో మాత్రం నెంబర్‌వారీగా ఉన్నారు. స్మృతి మరియు సమర్ధత రెండూ వెనువెంట ఉండాలి అటువంటి వారినే మొదటి నెంబర్ బహుమతి పొందే యోగ్యులు అంటారు. స్మృతి సదా ఉండి మరియు సమర్ధత అప్పుడప్పుడు లేదా శాతంలో ఉంటే వారిని నెంబర్‌వారీ అంటారు. అర్ధమైందా! ఖచ్చితమైన చార్ట్ పెట్టుకున్నవారి పేర్ల మాల కూడా తయారవుతుంది. ఇప్పుడు చాలా సమయం లేదు కానీ కొద్ది సమయం అయితే ఉంది, కనుక ఈ కొద్ది సమయంలో కూడా విధిపూర్వకంగా పురుషార్ధం యొక్క వృద్ధి చేసుకుని మీ మనస్సు-బుద్ధి-కర్మ మరియు సంబంధాన్ని అచంచలంగా మరియు స్థిరంగా తయారుచేసుకుంటే ఈ కొద్ది సమయం యొక్క అచంచల, స్థిరస్థితి యొక్క పురుషార్ధం ముమ్ముందు చాలా ఉపయోగపడుతుంది మరియు సఫలత యొక్క సంతోషాన్ని స్వయం కూడా అనుభవం చేసుకుంటారు మరియు ఇతరుల ద్వారా కూడా సంతుష్టత యొక్క ఆశీర్వాదాలు పొందుతూ ఉంటారు. అందువలన సమయం గడిచిపోయింది అని అనుకోకండి కానీ ఇప్పుడు కూడా వర్తమానం మరియు భవిష్యత్తుని శ్రేష్టంగా చేసుకోవచ్చు.

ఇప్పుడు విశేషంగా స్మృతిమాసం అంటే ఏగ్రస్టా ప్రాప్తి పొందే నెల ఇది. తపస్యా సంవత్సరం అనేది ఎలాగైతే విశేషఅవకాశమో అలాగే ఈ స్మృతినెల కూడా విశేష అవకాశం. ఈ సమయంలో 30 రోజులు కూడా సహజంగా, స్వతహాగా, శక్తిశాలి, విజయీఆత్మగా అనుభవం చేసుకుంటే ఇది కూడా సదాకాలిక స్వతహా సంస్కారంగా అయ్యే బహుమతిని పొందగలరు. ఏది వచ్చినా, ఏది జరిగినా, పరిస్థితి రూపీ పెద్ద,పెద్ద పర్వతాలు వచ్చినా, సంస్కారాల గొడవ యొక్క మేఘాలు వచ్చినా, ప్రకృతి కూడా పరిక్ష తీసుకున్నా కానీ అగందుని సమానంగా మనస్సు-బుద్ధి అనే పాదాన్ని కదపకూడదు, అచంచలంగా ఉండాలి. జరిగిపోయిన దానిలో ఒకవేళ ఏదైనా అలజడి అయినా దానిని సంకల్పంలో కూడా స్మృతిలోకి రానివ్వకూడదు, బిందువు పెట్టాలి. వర్తమానాన్ని

Created by Universal Document Converter

బాబా సమానంగా శ్రేష్ఠంగా మరియు సహజంగా చేసుకోవాలి మరియు భవిష్యత్తుని సదా సఫలత యొక్క అధికారంతో చూడాలి. ఈ విధితో సిద్ధిని పొందాలి. రేపటి నుండి కాదు, ఇప్పటి నుండే చేయాలి. స్మృతి నెల యొక్క ఈ కొద్ది సమయాన్ని చాలాకాల సంస్కారంగా చేసుకోండి. ఈ విశేష వరదానాన్ని విధిపూర్వకంగా పొందాలి. వరదానం అంటే సోమరిగా అవ్వమని అర్ధం కాదు. సోమరిగా కాకూడదు కానీ సహజపురుషార్ధిగా అవ్వాలి.

మంచిది - కుమారీల సంఘటన కూర్చుంది. ముందు కూర్చునే అవకాశం ఎందుకు లభించింది? సదా ముందు ఉండాలి అందువలనే ముందు కూర్చునే అవకాశం లభించింది. అర్ధమైందా! పరిపక్వ ఫలంగా అవ్వాలే కానీ పచ్చిగా ఉండగానే రాలిపోకూడదు. అందరు చదువు పూర్తి చేసుకుని సెంటర్‌కి వెళ్తారా లేదా ఇంటికి వెళ్తారా? అమ్మ-నాన్న రమ్మంటే ఏం చేస్తారు? ధైర్యం ఉంటే ఎవరూ ఎవరినీ ఆపలేరు. కొద్దికొద్దిగా ఆకర్షణ ఉంటే ఆగిపోయేవారు ఆగిపోతారు.

మంచిది - క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు అందరు పరుగు పెట్టుకుంటూ వచ్చారు. క్రొత్త సంవత్సరం జరుపుకోవటం అంటే ప్రతి సమయం క్రొత్తదిగా చేసుకోవటం. ప్రతి సమయం మీలో ఆత్మిక నవీనతను తీసుకురావాలి.

మంచిది- నలువైపుల ఉన్న స్నేహి, సహయోగి పిల్లలు కూడా ఈనాటి గొప్పతనాన్ని తెలుసుకుని విశేషంగా మనస్సుతో లేదా ఉత్తరాల ద్వారా, కార్డుల ద్వారా విశేషంగా స్మృతి చేస్తున్నారు మరియు అవి పోస్ట్ చేసేముందే బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటాయి. వ్రాసేముందే చేరుకుంటాయి. సంకల్పం చేస్తే చాలు చేరిపోతుంది. అందువలన కొంతమంది సహయోగి పిల్లల కార్డులు తర్వాత అందాయి కానీ బాప్‌దాదా ముందుగానే అందరికీ క్రొత్తయుగంలో క్రొత్తరోజు జరుపుకునే శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఏదైనా విశేష ప్రోగ్రామ్ ఉంటే ప్రజలు ఏం చేస్తారు? టి.వి పెట్టుకుని కూర్చుంటారు. అదేవిధంగా ఆత్మిక పిల్లలందరు బుద్ధి అనే దూరదర్శిని యొక్క స్విచ్ ఆన్ చేసుకుని కూర్చోండి. బాప్‌దాదా నలువైపుల ఉన్న శుభాకాంక్షలకు పాత్రులైన పిల్లలకు ప్రతి సెకను శుభాకాంక్షల యొక్క ఆశీర్వాదాలు బదులుగా ఇస్తున్నారు. ప్రతి సమయం స్మృతి మరియు ప్రేమ ఈ ఆశీర్వాదాలే పిల్లల యొక్క ఉత్సాహ, ఉల్లాసాలను పెంచుతూ ఉంటాయి. సదా స్వయాన్ని సహజపురుషార్ధిగా మరియు సదా పురుషార్ధిగా, సదా విధి ద్వారా వృద్ధి పొందే యోగ్యాత్మలుగా తయారుచేసుకుని ఎగురుతూ ఉండండి.

**ఇలా సదా వర్తమానాన్ని బాబా సమానంగా చేసుకునే వారికి మరియు భవిష్యత్తుని సఫలతా స్వరూపంగా చేసుకునే వారికి, శుభాకాంక్షలకు పాత్రులైన శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter